సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
ఆదివారం, 01 జూన్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 154
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM



## శశిథరూర్ దౌత్య విజయం

కొలంబియా సంతాప ప్రకటన వెనక్కు

న్యూఢిల్లీ,మే31(సాక్ష్యం): ఉగ్రవాదంపై పాక్ వైఖరిని ఎండగడుతూ కొలంబియాలో పర్యటిస్తున్న భారత పార్లమెంటరీ అఖిలపక్ష ప్రతినిధి బృందం దౌత్యం ఫలించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడిలో మరణించిన వారికి సంతాపం తెలిపిన కొలంబియా ప్రభుత్వం తాజాగా యూటర్న్ తీసుకుంది. పాక్‌కు

మిగతా 2 లో..



## రాజ్యాంగం వల్లే దేశంలో అభివృద్ధి

- సంపద కొంతమంది చేతుల్లో ఉంది
- ఒకే నాణేనికి రెండు వైపులా బార్, బెంచ్
- రథానికి రెండు చక్రాలు లాంటివి
- కలిసి పనిచేయకపోతే న్యాయం జరగదు
- సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,మే 31(సాక్ష్యం): సంక్షోభాల సమయంలో దేశాన్ని ఐక్యంగా ఉంచిన ఘనత రాజ్యాంగానిదే అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్

మిగతా 2 లో..



ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే మిస్ వరల్డ్ అందాల పోటీల్లో ఈ ఏడాది థాయ్‌లాండ్‌కు చెందిన ఓపల్ సుచాత చువాంగ్ విజేతగా నిలిచారు. తన పేరును ప్రకటించగానే ఓపల్ సుచాత భావోద్వేగానికి లోనయ్యారు. 2025 సంవత్సరానికి గాను ప్రపంచ సుందరి కిరీటాన్ని ఆమె కైవసం చేసుకున్నారు. మిస్ వరల్డ్ పోటీల్లో 108 దేశాలకు చెందిన కంటెస్టెంట్‌లు పాల్గొన్నారు. గత సంవత్సరం (2024) మిస్ వరల్డ్‌గా నిలిచిన క్రిస్టినా పిజ్కోవా, 72వ ప్రపంచ సుందరి ఓపల్ సుచాత చువాంగ్‌కు సంప్రదాయబద్ధంగా కిరీటాన్ని అలంకరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక పోటీలో పోలెండ్ దేశానికి చెందిన యువతులు రెండు ప్రధాన స్థానాల్లో నిలవడం గమనార్హం. ఫస్ట్ రన్నర్ అప్‌గా మిస్ పోలెండ్ నిలవగా, సెకండ్ రన్నర్ అప్‌గా మిస్ పోలాండ్ నిలిచారు. మూడో రన్నర్ అప్‌గా మిస్ మార్టినిక్ నిలిచారు.

# ప్రపంచ సుందరి మిస్ థాయిలాండ్

- ఒపల్ సుచత చువంగ్ టైటిల్ కైవసం
- ఫస్ట్ రన్నరప్‌గా మిస్ పోలెండ్
- సెకండ్ రన్నరప్‌గా మిస్ పోలాండ్
- మూడో రన్నరప్‌గా నిలిచిన మిస్ మార్టినిక్
- హైదరాబాద్‌లో అట్టహాసంగా మిస్ వరల్డ్ 2025 పోటీలు
- పోటీలో పాల్గొన్న 110 దేశాలకు చెందిన భామలు

హైదరాబాద్,మే31(సాక్ష్యం): హైదరాబాద్ లో అట్టహాసంగా జరిగిన మిస్ వరల్డ్ 2025 పోటీల్లో మిస్ థాయిలాండ్ ఒపల్ సుచత చువంగ్ ప్రపంచ సుందరి టైటిల్ ను కైవసం చేసుకుంది! మొత్తం 110 దేశాలకు చెందిన భామలు పోటీలో పాల్గొన్నారు. అందులో ఫైనల్స్ కు 40 మంది చేరుకున్నారు. శనివారం హైటెక్స్ లో అత్యంత వైభవోపేతంగా జరిగిన తుది పోటీల్లో 72వ మిస్ వరల్డ్ టైటిల్ ను మిస్ థాయిలాండ్ సొంతం చేసుకుంది. పెద్ద పెద్ద దేశాలు తోక ముడిచాయి! చిన్న దేశాలు ఫ్యాషన్ అందాల ప్రపంచంలో ముందడుగు వేశాయి! ఫస్ట్ రన్నరప్ గా మిస్ ఇథియోపియా, సెకండ్ రన్నరప్ గా మిస్ పోలెండ్ విజేతలుగా నిలిచారు. ఈసారి థర్డ్ రన్నరప్ స్థానాన్ని కూడా ప్రకటించారు. ఈ స్థానాన్ని మిస్ మార్టినికా సుందరి గెలుచుకుంది. మన భారత దేశం నుంచి పోటీపడిన నందిని గుప్తా టాప్ 8వ స్థానం కైవసం చేసుకుంది. సాంస్కృతిక ప్రదర్శనలో సంప్రదాయ పేరిణి నాట్యం ప్రపంచ దేశాల ఫ్యాషన్ ప్రియులకు కనువిందు చేసింది. కాగా రాజస్థాన్‌లోని కోట ప్రాంతానికి చెందిన నందిని గుప్తా మిస్ వరల్డ్ 2025లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. కానీ మిస్ వరల్డ్ కావాలనే ఆమె కల చెదిరిపోయింది. ఆమె టాప్ 20 పోటీదారుల వరకు పోటీలో భాగంగా ఉంది. వాస్తవానికి, ప్రతి ఖండం నుండి ఐదుగురు పోటీదారులను ఎంపిక చేసి టాప్ 20 పోటీదారుల జాబితాను

మిగతా 2 లో..

50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా

# గోశాలలు

- రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీ
- పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేయండి
- కళాశాలలు, దేవాలయ భూముల్లో పరిశీలించండి
- తగిన విధంగా బడ్జెట్ రూప కల్పన చేయండి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్,మే 31(సాక్ష్యం): రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉ ఒడేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. గడువులోగా కమిటీ–

మిగతా 3 లో..

## పోరాటంలో నష్టం జరగడం సాధారణమే

- జెట్స్ కూలిపోవడం ముఖ్యమైన విషయం కాదు
- వెంటనే వ్యూహాన్ని మార్చి పైచేయి సాధించాం
- ఎయిర్ నష్టాలపై చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్
- పాక్ 600 డ్రోన్ల ప్రయోగం.. అన్నింటినీ కూల్చేశాం
- బీఎస్ఎఫ్ గుజరాత్ ఐజీ అభిషేక్ పాఠక్




న్యూఢిల్లీ,మే31(సాక్ష్యం): ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారత్ కొన్ని ఎయిర్ నష్టాలను చవిచూసినట్లు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్ శనివారం అంగీకరించారు. అయితే, భారత్‌కి చెందిన 6 ఫైటర్ జెట్స్‌ని కూల్చేశామనే పాకిస్తాన్ వాదనల్ని మాత్రం ఆయన తిరస్కరించారు. అవి పూర్తిగా తప్పు అని చెప్పారు. తొలిసారిగా, సైన్యం భారత్ కొన్ని విమానాలు కోల్పోయినట్లు ధ్రువీకరించింది. పాకిస్తాన్‌తో జరిగిన ఘర్షణల్లో మొదటి రోజు ఎయిర్ నష్టాలను చవిచూసిన తర్వాత భారత్ తన వ్యూహాలను మార్చుకుందని, మూడు రోజుల తర్వాత పొరుగువారు కాల్పుల విరమణ ప్రకటించే ముందు నిర్ణయాత్మక ఆధిక్యాన్ని

మిగతా 2 లో..

## భారత్ బంద్‌కు పిలుపు

- మావోయిస్టులపై వేట..
- నంబాల ఎన్‌కౌంటర్..
- నిరసనగా జూన్ 10న భారత్ బంద్‌కు పిలుపు
- మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ పేరుతో లేఖ విడుదల

రాయ్‌పూర్,మే31(సాక్ష్యం): వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యమని కేంద్రం పనిచేస్తున్న విషయం తెలిసిందే. ఇందుకోసం ఆపరేషన్ కగార్‌ను ప్రారంభించింది. ఇది గతేడాది నుంచి ఆపరేషన్ ఊపందుకుంది. మావోయిస్టు కీలక నేతలను భద్రతా దళాలు మట్టుబెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మావోయిస్టుల నుంచి ఓ లేఖ బయటకు వచ్చింది. ఆ లేఖలో మావోయిస్టు కేంద్ర కమిటీ జూన్ 10న భారత్ బంద్‌కు పిలుపునిచ్చినట్లు– పేర్కొన్నారు. నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌కు నిరసనగా భారత్ బంద్‌కు పిలుపునిచ్చినట్లు రాసుకొచ్చారు.. మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ పేరుతో లేఖ విడుదల

మిగతా 2 లో..

# దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డల సేవలు

- తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే మా అభిమతం
- ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే మావిధానం
- ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీ కార్యక్రమంలో కేటీఆర్



హైదరాబాద్,మే31(సాక్ష్యం): దిగ్గజ కార్పోరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం తమ సర్వశక్తులు ఉ పయోగిస్తామన్నారు. ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పిడిఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్‌ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ

మిగతా 2 లో..

## కేసీఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదు

- కేసీఆర్‌కు జాగృతి, బీఆర్ఎస్ రెండు కళ్లు
- బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడీ
- ఎపికి అనుకూలంగా రేవంత్ మౌనం
- నోటీసులపై 4న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా
- తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ
- నూతన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత




హైదరాబాద్,మే31(సాక్ష్యం): కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదని భారాస ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరించారు. తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసిందని కవిత అన్నారు. కెసిఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లని అన్నారు. కాళేశ్వరం కమిషన్ నోటీసులపై జూన్ 4న పెద్ద ఎత్తున ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తామని ప్రకటించారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ జాగృతి' నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి సంస్థ ఏర్పడిందన్నారు. తెలంగాణ తెచ్చినందుకా లేక తెలంగాణ కోసం పనిచేసినందుకా కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. అది కాళేశ్వరం కమిషన్ కాదని, కాంగ్రెస్ కమిషన్ అంటూ..

మిగతా 3 లో..

# పహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిచ్చాం




- నారీశక్తి ఏమిటో పాక్‌కు చాటిచెప్పాం
- ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ధిచెప్పాం
- భోపాల్ పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మోడీ


భోపాల్,మే31(సాక్ష్యం): పహల్గాంలో దాడికి పాల్పడి.. భారత నారీశక్తికి సవాల్ విసిరి.. ఉగ్రవాదులు వారి వినాశనాన్ని వారే కొనితెచ్చుకున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రవాదులే కాదు.. వారిని పోషించేవారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని ప్రధాని పేర్కొన్నారు. మహిళల సిందూర్ తుడిచేస్తే ఏం జరుగుతుందో చేసి చూపామని అన్నారు. ఉ గ్రదాడికి ప్రతీకారంగా..'ఆపరేషన్ సిందూర్' లో పలువురు మహిళా అధికారిణులు పాల్గొని ఉ గ్రవాదుల ఆచూకీ గల్లంతు చేశారని కీర్తించారు. రాణి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ..

మిగతా 2 లో..

## కాళేశ్వరంపై 2న పవర్ పాయింట్ ప్రజెంటేషన్

వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని బీఆర్ఎస్ నిర్ణయం

హైదరాబాద్,మే31(సాక్ష్యం): కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో జూన్ 2న హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరం కమిషన్ కెసిఆర్‌కు నోటీసులు ఇవ్వడంతో ఈ అంశంపై ప్రజలకు వివరణ ఇవ్వాలని నిర్ణయించింది.




## కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

- వారితో ప్రజలకు ఏం ఉపయోగం?
- కాంగ్రెస్ డైరెక్షన్‌లో నడుస్తున్న కల్వకుంట్ల వ్యవహారం
- సైన్యం ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తున్న సీఎం రేవంత్
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

కరీంనగర్,మే 31(సాక్ష్యం): భారాస ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా ఫ్యామిలీ డ్రామా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ (అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ జరుగుతోందని ఎద్దేవా చేశారు. భారాసలో చార్‌పత్తా ఆట నడుస్తోంది. కల్వకుంట్ల సినిమాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్. భాజపా–భారాస ఎప్పుడూ కలవవు. కవిత అరెస్టు జరగకుండా ఉండేందుకు మా పార్టీతో కలిసేందుకు ప్రయత్నించారు. అవినీతి భారాసతో భాజపా కలవదు. కాంగ్రెస్–భారాస మాత్రమే కలిసి పనిచేశాయన్నారు. ఈ వ్యవహారంతో ప్రజలకు కూడా

మిగతా 3 లో..

# సంపాదకీయం

## తెలంగాణ అభివృద్ధి ఎజెండా కావాలి !

తెలంగాణ ఏర్పడి 11 ఏళ్లు పూర్తయ్యాయి. ఇంకా అనేకానేక సమస్యలు ఉన్నాయి. ఉమ్మడి ఎపితో పోలిస్తే సమస్యలు కూడా బాగా పెరిగాయి. అప్పుల భారం ప్రభుత్వాన్ని కదలనీయడం లేదు. ఉన్నంతలో మెరుగైన పాలన ఇవ్వాల్సిన అవసరం సిఎం రేవంత్ రెడ్డిపై ఉంది. ఎప్ఉడూ రాని అవకాశం రేవంత్ రెడ్డికి వచ్చింది. దీనిని అవకాశంగా తీసుకుని తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా పనిచేయాలి. అయితే కాంగ్రెస్‌లో పేరుకే మంత్రులు అయినా..అంతా ముఖ్యమంత్రి లాగే వ్యవహరిస్తారు. సిఎంకు ఇవ్వాల్సిన గౌరవం అంతంత మాత్రమే. ఈ క్రమంలో పార్టీపైనా, ప్రభుత్వంపైనా రేవంత్ రెడ్డి ఇంకా పట్టు సాధించలేదు. దుబారా ఖర్చులపై కెసిఆర్‌ను నిందించిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడుచేస్తున్నది కూడా అదే. దుబారా ఖర్చులను తగ్గించకుంటే అప్పుల ఊబిలోంచి బయటపడలేం. ఓటు బ్యాంక్ రాజకీయాలు పక్కన పెట్టి నేలపై నడిచేలా చేసుకోవాలి. జూన్ 2న అవతరణ దశాబ్ది దినోత్సవాలు జరుపుకుంటున్న వేళ కఠిన నిర్ణయాలతో తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ముందుకు సాగాలి. వివిధ రంగాల్లో గట్టి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా తెలంగాణ పురోగమనంలో కీలక అడుగులు వేయాలి. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుంటూనే తెలంగాణ ముఖచిత్రం మార్చేలా నిర్ణయాలకు శ్రీకారం చుట్టాలి. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించిన, అనుసరించిన, అవలంబించిన అన్ని విధానాలను సమీక్షించుకుని ముందుకు సాగడం అలవర్చుకోవాలి. సిఎం రేవంత్‌పై ప్రజలు విశ్వాసాన్ని ఉంచినందున.. అందుకు తగ్గట్లుగా హామీలను నెరవేర్చే బాధ్యతలను చిత్తశుద్ధితో అమలు చేయాలి. తెలంగాణ కోటి రతనాల వీణగా భాసిల్లా లంటే అందుకు కావలసిన సంకల్పబలాన్న చాటాలి. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి.ఉచిత విద్యుత్ పథకం మంచిదే అయినా సమీక్షించుకుని పక్కాగా అమలు చేయాల్సి ఉంది. ఉచిత విద్యుత్‌కు విఘాతం కలిగించకుండా మీటర్లు పెట్టి విద్యుత్ వాడకాన్ని లెక్కించుకోవడం అన్నది అకౌంటబులిటీని తెలియ చేస్తుంది. ఇదే తరహాలో తెలంగాణలో మీటర్లు పెట్టి ఏ రైతులకు ఎంత పొలం ఉంది.. వారు ఏ పంటలు వేస్తున్నారో లెక్కలు తీయాలి. ఏ పంటకు ఎంత విద్యుత్ అసవరమో అన్నది గుణించాలి. అన్నింటికి మించి పాతబస్తీలో అక్రంగా వాడుతున్న కరెంట్‌పై కన్నేయాలి. ఇలా దౌర్జన్యం చేస్తున్న వారిని పట్టుకుని కేసులు పెట్టాలి. దొంగ కరెంట్ వాడకం అన్నది నేరంగా గుర్తించి, దీనిని అరికట్టగలగాలి. లేకుంటే బిల్లులు కట్టే వారిపైనే అధిక భారం పడుతూ పోతోంది. ఇదే సందర్భంలో ఖజనాకు భారంగాను, ప్రజలకు భారంగానూ మారుతున్న పథకాలను సమీక్షించుకోవడంలో తప్పులేదు. విద్యుత్ వాడకంపై నియంత్రణ లేకుంటే ఉచిత పథకాలు మెడకు చుట్టుకుంటాయి. ఇదే సందర్భంలో దుబారాను అరికట్టకపోతే మరింత భారం తప్పదు. ఇది ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్తిస్తుంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాదిన్నర పనితీరును పరిశీలిస్తే.. ప్రజా స్వామ్యయుతంగా ముందుకు సాగుతున్నదనే చెప్పాలి. కలిసి చర్చించిడం, ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామం. అలాగే పైనుంచి కాంగ్రెస్ అధిష్టానం కర్ర పెత్తనం కారణంగా స్వతంత్రించి నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోంది. తెలంగాణ ఏర్పడ్డ తొమ్మిదన్నరేళ్ల కెసిఆర్ పాలనలో అఖిలపక్షాలు లేవు. సంప్రదింపులు లేవు. చర్చలు లేవు. ఏదైనా ఏకపక్ష నిర్ణయాలు... ఫామ్‌హౌజ్ చర్చలు అన్నచందంగా పాలనసాగింది. ప్రజాస్వామ్యాన్ని పాతరేసిన కల్వకుంట్ల వారు ఇప్పుడు ప్రజల గురించి మాట్లాడడం ప్రజలు కూడా జీర్ణించుకోలేక పోతున్నారు. ఇకపోతే ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్ని చర్చించాలి. ప్రజలకు తెలియచేయాలి. ఏకపక్ష నిర్ణయాలు సరికాదని గుర్తించాలి. సిఎం రేవంత్ రెడ్డి కూడా మున్ముందు మరింత పారదర్శకంగా, ప్రజాస్వామ్యయుతంగా నిర్ణయాలు తీసుకుని ఆదర్శ పాలనకు శ్రీకారం చుట్టాలి. పథకాలతో పాటు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని సిఎం రేవంత్ పలుసందర్భాల్లో ప్రస్తావిస్తూనే ఉన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకునే పథకాలు సాగాలి. దుబారా ఖర్చులు తగ్గించాలి. ఇక పాలనా పరంగా ఉన్న అనేకానేక సమస్యలను కూడా ప్రజా ప్రతినిధులు, క్షేత్రస్థాయి నాయకులతో చర్చించి నిర్ణయాలు తీసుకుని ప్రజలకు మేలు జరిగేలా చేయాలి. ఏయే అంశాలపై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారో వాటిని ముందుకు చర్చించాలి. తెలంగాణ ఏర్పడ్డ తరవాత గత దశాబ్ద కాలం పరిశీలిస్తే సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజలకు సంబంధం లేకుండా పాలన చేశారు. దీంతో అప్పులు చేసి తెలంగాణను అథఃపాతాళానికి నెట్టారు. కాళేశ్వరం లాంటి నిర్మాణాలు గుదిబండగా మారాయి. దీనిపై మాట్లాడితే.. తెలంగాణ పరువు తీస్తున్నారని కెటిఆర్, హరీష్ రావులు అంటున్నారు. అప్పులు చేసినట్లు చెబితే తప్పెలా అవుతుందో చెప్పాలి. ప్రధానంగా సాగునీటి రంగంలోనూ, విద్యుత్ రంగంలోనూ కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పి, ఆయా రంగాల్లో పెద్ద ఎత్తున అప్పులను చేశారు. ఆర్థిక పరమైన నిర్ణయాల్లో విచ్చలవిడి కారణంగా రాష్ట్రంలో మరిన్ని సమస్యలకు దారితీసింది. ఇప్పుడు అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుదిబండగా మారింది. ఈ సమస్యలపై రేవంత్ ప్రత్యేక దృష్టి సారించాల్సి అవసరం ఉంది. ఇక రైతు రుణమాఫీ అన్నది కూడా నిరంతరాయంగా కొనసాగించడం సరికాదు. రైతులకు కావాల్సింది మాఫీలు కాదు.. పంటలు పండగానే కొనుగోలుచేసి వారు రోడ్డెక్కకుండా చేయగలగాలి. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా సాగడం లేదన్న విమర్శలు ఉన్నాయి. రైతులు రోడ్డెక్కి ఆందోళనలుచేస్తుంటే అక్కడికి వెళ్లి రైతులను పరామర్శించి సమస్య తెలుసుకోవడంలో అధికారులు విఫలం అవుతున్నారు. ఇకపోతే వర్షాల సీజన్ త్వరగా ప్రారంభం అయినందున విత్తనాలు, ఎరువుల అందుబాటులో ఉంచాలి. ఏ పొలంలో ఏ పంట వేయాలన్నది క్షేత్రస్థాయిలో వ్యవసాయాధికారుల ద్వారా చెప్పించాలి.అదేపనిగా వరి వేయడం కాకుండా డిమాండ్ ఉన్న పంటలను పండించేలా..వాటిని కొనుగోలు చేస్తామన్న భరోసాను రైతులకు కలిగించాలి. మార్కెట్ యార్డులు, రైతు సంఘాలను బలోపేతం చేయాలి. కెసిఆర్ హయాంలో రైతుబంధు సమితి నేతలు ఏనాడూ క్షేత్రస్థాయిలోకి వెళ్లి రైతుల సమస్యలపై ఆరా తీయలేదు. అలాకాకుండా రైతులు ఏం కోరుకుంటున్నారో చేయగలగాలి. క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని పనిచేయని ఉత్సవ విగ్రహం లాంటి నేతలను పక్కన పెట్టాలి. అలాగే ఉచిత విద్యుత్‌పైనా నియంత్రణ ఉండాలి. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగాన్ని అంచనా వేయాలి. అలాగే వ్యవసాయానికి నిజంగానే ఎంత కరెంట్ అవసరమో అంతే ఉచితంగా ఇవ్వాలి. దుబారాకు కళ్లెం వేయకపోతే దాని ప్రభావం కూడా ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా ఉంటుంది. ఉచిత బస్సులను కూడా తాహతును బట్టి,పేద,బడుగు మహిళలకే పరిమితం చేయాలి. అప్పుడే దానికి అర్థం పరమార్థం ఉంటుంది.

# ప్రపంచ సుందరి మిస్ థాయిలాండ్



మొదటిపేజీ తరువాయి..

తయారు చేశారు. ఈ విధంగా, ఆమె ఆసియా ఖండంలోని టాప్ 5 పోటీదారులలో ఒకరుగా నిలిచారు. రాజస్థాన్‌లోని కోట ప్రాంతానికి చెందిన నందిని గుప్తా మిస్ వరల్డ్ 2025లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. కానీ మిస్ వరల్డ్ కావాలనే ఆమె కల చెదిరిపోయింది. ఆమె టాప్ 20 పోటీదారుల వరకు పోటీలో భాగంగా ఉంది. వాస్తవానికి, ప్రతి ఖండం నుండి ఐదుగురు పోటీదారులను ఎంపిక చేసి టాప్ 20 పోటీదారుల జాబితాను తయారు చేశారు. ఈ విధంగా, ఆమె ఆసియా ఖండంలోని టాప్ 5 పోటీదారులలో ఒకరుగా నిలిచారు. కానీ ఆ తర్వాత, ఆమె పోటీ నుండి ఎలిమినేట్ అయ్యారు. నందిని గుప్తా ఆసియా ఖండంలోని టాప్ 2 పోటీదారులలోకి రాలేకపోయింది. పోటీ నుండి నిష్క్రమించాల్సి వచ్చింది.నందిని గుప్తా 2023 సంవత్సరంలో ఫెమినా మిస్ ఇండియా టైటిల్ గెలుచుకుంది. ఆ తర్వాత, ఆమె మిస్ వరల్డ్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడానికి వెళ్ళింది. కానీ టాప్ 20కి చేరిన తర్వాత ఆమె ప్రయాణం ముగిసింది. ఆమె గురించి ప్రతిచోటా చర్చించుకుంటున్నారు. భారతీయులందరూ నందినిపై కోటి ఆశలు పెట్టుకున్నారు. ఈ కిరీటాన్ని తన తలపై అలంకరించుకోవాలనేది ప్రతి భారతీయుడి కోరిక, కానీ నందిని కలతో పాటు దేశవాసులందరి కల కూడా భగ్నమైంది. భారతదేశం ఇప్పటివరకు 6 సార్లు మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలుచుకుంది. 1966లో తొలిసారిగా రీటా ఫారియా ఈ టైటిల్‌ను గెలుచుకుంది. 28 సంవత్సరాల తర్వాత, 1994లో, ఐశ్వర్య రాయ్ విజేతగా నిలిచింది. ఆ తర్వాత డయానా హేడెన్ (1997), యుక్తా ముఖి (1999), ప్రియాంక చోప్రా (2000), మానుషి చిల్లర్ (2017) విజేతలుగా నిలిచారు. నందిని గుప్తా వయసు కేవలం 21 సంవత్సరాలు. అమె సీనియర్ సెకండరీ స్కూల్ నుండి తన పాఠశాల విద్యను పూర్తి చేశారు. ఆ తర్వాత రాజస్థాన్‌లోని లాలా లజ్‌పత్ స్టేట్ కాలేజీ నుండి బిజినెస్ మేనేజ్‌మెంట్ చదివారు. ఆమె తండ్రి పేరు సుమిత్ గుప్తా, అతను ఒక వ్యాపారవేత్త. నందిని మిస్ రాజస్థాన్ టైటిల్‌ను కూడా గెలుచుకుంది. ఆ తర్వాత 2023లో మిస్ ఇండియా అయ్యింది. మిస్ ఇండియా అయినప్పటి నుండి, ఆమె ప్రతిరోజూ ముఖ్యాంశాలలో నిలుస్తోంది. మిస్ వరల్డ్ పోటీలో దాదాపు 110 దేశాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు. ఇంత మంది పోటీదారులలో టాప్ 20 లో ఉండటం చాలా పెద్ద విషయం. నందిని ఇక్కడికి చేరుకోవడం ద్వారా భారతదేశం గర్వపడేలా చేసింది.

# పహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిచ్చాం



మొదటిపేజీ తరువాయి..

ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో భారత కుమార్తెల బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాక్ దాడులు చేసినప్పుడు అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలోని మహిళా బీఎస్ఎఫ్ (ఇ÷ూఎ) బృందం మూడు రోజుల పాటు- అఖ్నూర్‌లోని తమ ఫార్వర్డ్ పోస్టులపై పోరాడారని కీర్తించారు. మన సంప్రదాయంలో 'సిందూర్'.. 'నారీశక్తి'కి చిహ్నం. పహల్గాంలో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే కళ్ల చూడలేదు. మన సంస్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు. ఉగ్రవాదులు భారత నారీశక్తికి విసిరిన సవాలే వారి పాలిట, వారిని పోషిస్తున్న వారి పాలిట శాపంగా మారింది. పాకిస్థాన్ సైన్యం కూడా ఊహించని ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలపై మన సాయుధ దళాలు దాడులు చేశాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చేపట్టిన ఈ ఆపరేషన్ భారత చరిత్రలోనే అతిపెద్ద విజయమని ప్రధాని వ్యాఖ్యానించారు.భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మోదీ ఇండౌర్ మెట్రో, దాటియా, సత్నా విమానాశ్రయాల సూపర్ ప్రియారిటీ- కారిడార్లను వర్చువల్‌గా ప్రారంభించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.483 కోట్లతో నిర్మించిన కొత్త అటల్ గ్రామ సేవా సదన్ (పంచాయత్ భవన్)లకు ఇవ్వాల్సిన మొదటివిడత మొత్తాన్ని మోదీ బదిలీ చేశారు. 18వ శతాబ్దానికి చెందిన మాల్వాలోని హోల్కర్ రాజవంశానికి చెందిన రాణి అహల్యాబాయి అసాధారణ పాలన, సామాజిక సంక్షేమంపై నిబద్ధతను కొనియాడారు. రాణి అహల్యాబాయికి అంకితం చేసిన పోస్టల్ స్టాంప్, రూ.300 స్మారక నాణాన్ని ప్రధాని విడుదల చేశారు. మధ్యప్రదేశ్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. కొన్నింటికి శంకుస్థాపన చేశారు.మధ్యప్రదేశ్‌లో తొలి మెట్రో రైలు సర్వీస్ ఇండోర్ మెట్రోను కూడా ఆయన ప్రారంభించారు. ఇందులో 28 స్టేషన్లు ఉన్నాయి. రూ.7,500 కోట్లతో ఈ ప్రాజెక్టుకు ఖర్చవుతుందని అంచనా. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఈ ప్రాజెక్టులన్నీ మధ్యప్రదేశ్‌లో సౌకర్యాలను మెరుగుపరుస్తాయి. అభివృద్ధిని వేగవంతం చేస్తాయి. కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని అన్నారు.

# దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డల సేవలు

మొదటిపేజీ తరువాయి..

విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన



అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో పిడిఎస్ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉ÷ూర తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీ-ఆర్, ఇంగ్లాండ్‌లో యూనివర్సిటీ-, ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పీడీఎస్ఎల్ సంస్థ, వార్విక్ యూనివర్సిటీ-లో తన నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించుకోవడం తెలంగాణ టాలెంట్‌కు నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే ఆటోమోటివ్ హబ్‌గా పూణే, చెన్నైల సరసన హైదరాబాద్ నిలిచిందన్నారు. తమ ప్రభుత్వ కాలంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్‌తో పాటు- ఆటోమోటివ్ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో కేవలం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కే పరిమితం కాకుండా తయారీ రంగంలో కూడా తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపేందుకు తమ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలు ఉపయోగపడతాయన్నారు. భారతదేశంలో ఫార్ములా ఈ రేసింగ్ ఛాంపియన్‌షిప్ ను నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్న కేటీఆర్, పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు- రాష్ట్రంలో మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు. తమ ప్రభుత్వ నిరంతర కృషితో అంతర్జాతీయ కంపెనీలకు కొత్త చిరునామాగా తెలంగాణ మారిందన్నారు. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి కార్పొరేట్ దిగ్గజాలు తమ అతిపెద్ద కార్యాలయాలను హైదరాబాద్‌లో ప్రారంభించాయని గుర్తుచేశారు. తమ తొమ్మిదేండ్ల కాలంలో ఐటీ- ఉద్యోగాలు, ఎగుమతులతో పాటు- ఇతర రంగాల్లోనూ తెలంగాణ అద్భుతంగా పురోగతి సాధించిందన్నారు. ఐటీ-, దాని అనుబంధ రంగాలతో పాటు- ఆటోమొబైల్ వంటి ఇతర రంగాల్లోనూ మనదేశ యువత తమ ప్రతిభ, నిబద్ధతతో అద్భుతంగా రాణిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువత, విద్యార్థులతో పాటు- కంపెనీలు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. పిడిఎస్ఎల్ డైరెక్టర్ క్రాంతి పుప్పాల మాట్లాడుతూ.. కేటీ-ఆర్ ఆలోచనలు, పనితీరు కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితం కాలేదన్నారు. ఆయన చేసిన పనులు, తీసుకొచ్చిన విధానాలు ముఖ్యంగా ఇన్నోవేషన్ రంగానికి చేసిన కృషితో ఐటీ- ఒక్కటే కాదు అనేక రంగాల్లోనూ తెలంగాణ అగ్రగామిగా నిలబడిందన్నారు. అనేక దిగ్గజ కంపెనీలను హైదరాబాద్‌కు రప్పించి తన పనితీరు ఆలోచనా ధృక్పథంతో గ్లోబల్ లీడర్‌గా ఎదిగిన కేటీ-ఆర్ చేతుల మీదుగా తమ నాలెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించుకోవడం తమ కంపెనీకి అత్యంత గౌరవం అన్నారు. లెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం అక్కడ జరిగే కార్యకలాపాలను కేటీ-ఆర్ పరిశీలించారు. తమ సంస్థ గురించి పిడిఎస్ఎల్ ప్రతినిధులు ఆయనకు వివరించారు. ఆ తరువాత కంపెనీ సిబ్బంది,ఉద్యోగులతో కేటీఆర్ ఇంటరాక్ట్ అయ్యారు.

# శశిథరూర్ దౌత్య విజయం

మొదటిపేజీ తరువాయి..

తెలియజేసిన సంతాప ప్రకటనను వెనక్కి తీసుకుంది. దీనిపై కొలంబియా టీమ్‌కు సారథ్యం వహిస్తున్న కాంగ్రెస్ నేత శశిథరూర్ సంతోషం వ్యక్తం చేసింది. అప్పట్లో పాక్‌కు సంతాపం తెలుపుతూ కొలంబియా చేసిన ప్రకటనపై శశిథరూర్ అసహనం వ్యక్తం చేశారు. శశిథరూర్ బృందం తమ పర్యటనలో భాగంగా కొలంబియా విదేశాంగ ఉప మంత్రి రోసా యెలాండ్ విల్లావెసెన్సియోతో భేటీ- అయింది. పహల్గాం ఉగ్రదాడి, భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ వివరాలను సమగ్రంగా తెలియజేసింది. దీంతో పరిస్థితులపై తమకు పూర్తి అవగాహన వచ్చినట్టు- యెలాండ్ ప్రకటించారు. పాక్‌పై చేసిన ప్రకటనను వెనక్కి తీసుకుంటున్నట్టు- తెలిపారు. కొలంబియా నిర్ణయంపై గన్ క్లబ్‌లో జరిగిన ది కొలంబియా కౌన్సిల్ ఆన్ ఇంటర్నేషనల్ రిలేషన్స్, సెలెక్ట్ పొలిటికల్ అనాలసిస్ట్ అండ్ డిఎ÷-లొమేట్స్ సమావేశంలో శశిథరూర్ కృతజ్ఞతలు తెలిపారు.

# రాజ్యాంగం వల్లే దేశంలో అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

బీఆర్ గవాయ్ అభిప్రాయపడ్డారు. దేశం సంక్షోభాన్ని ఎదుర్కొన్నప్పుడల్లా భారత రాజ్యాంగం దృఢంగా ఉందన్నారు. దేశాన్ని ఐక్యంగా ఉండేలా రాజ్యాంగం చూస్తుందని తెలిపారు. అలహాబాద్ హైకోర్టులో అడ్వకేట్ ఛాంబర్లు, బహుళ స్థాయి పార్కింగ్ ప్రారంభోత్సవం సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్ నాథ్ పాల్గొన్నారు.రాజ్యాంగాన్ని రూపొందించినప్పుడు, దాని తుది ముసాయిదాను సభముందు సమర్పించినప్పుడు రాజ్యాంగం సమాఖ్య అని కొందరు అన్నారు. ఇంకొందరు ఏకీకృతమని చెప్పేవారు. కానీ బాబా సాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ రాజ్యాంగం పూర్తిగా సమాఖ్య లేదా ఏకీకృతం కాదని సమాధానం ఇచ్చారు. కానీ నేను మీకు ఒక విషయం చెప్పగలను. రాజ్యాంగం యుద్ధ సమయాల్లో భారతదేశాన్ని ఐక్యంగా, బలంగా ఉంచింది. మన దేశంపై దాడి జరిగినప్పుడల్లా రాజ్యాంగం విజయం సాధించిందని అన్నారు. రాజ్యాంగం కారణంగా స్వాతంత్ర్యం తర్వాత భారత్ అభివృద్ధి మార్గంలో పయనిస్తోందని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ తెలిపారు. భారత్ పొరుగు దేశాల పరిస్థితి ఎలా ఉందో నేడు మనం చూస్తున్నామన్నారు. స్వాతంత్ర్యం తర్వాత భారత్



అభివృద్ధి వైపు ప్రయాణిస్తోందని చెప్పారు. దేశంలోని చివరి పౌరుడికి న్యాయం అందడం ప్రాథమిక విధిగా అభివర్ణించారు. శాసనసభ అయినా, కార్యనిర్వాహక వ్యవస్థ అయినా, న్యాయవ్యవస్థ అయినా ప్రతి పౌరుడిని చేరుకోవాలని అభిప్రాయపడ్డారు."డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సభలో ఒక వ్యక్తి, ఒక ఓటు, ఒక విలువపై దృష్టి పెడుతున్నామన్నారు. దానితో మనం రాజకీయ సమానత్వాన్ని సాధించవచ్చని అన్నారు. సంపద కొంతమంది చేతుల్లో కేంద్రీకృతమై ఉంటుంది. దీనిని మనం అడ్డుకోకపోతే ప్రజాస్వామ్యాన్ని సాధించలేం. బార్, బెంచ్ ఒకే నాణేనికి రెండు వైపులా ఉన్నాయి. రథానికి రెండు చక్రాలు లాంటివి. అవి కలిసి పనిచేయకపోతే న్యాయం జరగదు " అని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ వ్యాఖ్యానించారు.

# పోరాటంలో నష్టం జరగడం సాధారణమే

మొదటిపేజీ తరువాయి..

స్థాపించిందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ చెప్పారు. బ్లూమ్‌బెర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చౌహాన్ మాట్లాడుతూ.. జెట్స్ కూలిపోవడం ముఖ్యమైన విషయం కాదని, అవి ఎలా, ఎందుకు కూలిపోయాయన్నదే ముఖ్యమని చెప్పారు. తద్వారా సైన్యం తన వ్యూహాలను మెరుగు పరుచుకుని మళ్లీ దాడి చేయగలదని చెప్పారు. మే మొదటి వారంలో ఆపరేషన్ సిందూర్ లో భాగంగా భారత్ యుద్ధవిమానాలను కోల్పోయిందా అనే ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. మంచి విషయం ఏంటంటే, మేము చేసిన వ్యూహాత్మక తప్పులను అర్థం చేసుకున్నాము, సరిదిద్దుకున్నాము, రెండో రోజుల్లో తర్వాత దాడిని మళ్లీ అమలు చేశాము. మేము మా అన్ని యుద్ధవిమానాలను సుదూర లక్ష్యాల వైపు నడిపామని అన్నారు. మే 7, 8, 10 తేదీల్లో పాకిస్తాన్ లోకి వెళ్లి వారి వైమానిక స్థావరాలపై ఖచ్చితమైన దాడులు నిర్వహించామని, మే 10న అన్ని రకాల ఆయుధాలతో అన్ని రకాల విమానాలను దాడులు చేశాయని చెప్పారు. అయితే, ఘర్షణ సమయంలో పాకిస్తాన్‌కి చైనా నుంచి వాస్తవ సహాయం లభించలేదని వెల్లడించారు. పాక్‌తో ఘర్షణ ఆగిపోయినప్పటికీ, మళ్లీ ఉగ్రదాడి జరిగితే భారత్ ఖచ్చితంగా నిర్ణయాత్మకంగా స్పందిస్తుందని ఆయన చెప్పారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ ప్రస్తుతం ఆసియా-పసిఫిక్ భద్రతా శిఖరాగ్ర సమావేశమైన షాంగ్రిలా డైలాగ్‌కు హాజరవుతూ సింగపూర్‌లో ఉన్నారు. దీనికి ముందు, మే 11న జరిగిన మీడియా సమావేశంలో భారత వైమానిక దళం డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎయిర్ ఆపరేషన్స్, ఎయిర్ మార్షల్ ఎకె భారతి, ఆపరేషన్ సిందూర్ సమయంలో విమాన నష్టాల గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, 'పోరాటంలో నష్టాలు ఒక భాగం' అని పేర్కొన్నారు, అయితే అన్ని ఐఎఎఫ్ పైలట్లు సురక్షితంగా ఇంటికి తిరిగి వచ్చారని ధృవీకరించారు. ఇదే



విషయంపై భారత వాయుసేనలో డైరెక్టర్ జనరల్ ఎయిర్ మార్షల్ ఏకే భారతీ గతంలోనే స్పందించారు. నష్టం జరగడమనేది పోరాటంలో భాగమేనన్నారు. అయితే, వాయుసేన పైలట్లందరూ సురక్షితంగా తిరిగి వచ్చారని చెప్పారు. తాత్కాలిక కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన తర్వాత ఆపరేషన్ సిందూర్‌పై సాయుధ దళాలు ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఎయిర్ మార్షల్ ఈ విధంగా స్పందించిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ (సమయంలో పాకిస్థాన్ 600కు పైగా డ్రోన్లు ప్రయోగించినట్టు- బీఎస్ఎఫ్ గుజరాత్ ఐజీ అభిషేక్ పాఠక్ సంచలన విషయం వెల్లడించారు. అయితే వాటన్నింటినీ భారత ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లు విజయవంతంగా కూల్చేసినట్టు చెప్పారు. పౌరులకు కానీ, సెక్యూరిటీ సిబ్బందికి కానీ ఎలాంటి హాని కలుగకుండా డిఫెన్స్ మెకానిజం అద్భుత పనితీరు ప్రదర్శించిందని గాంధీనగర్‌లో మీడియాతో శనివారంనాడు మాట్లాడుతూ చెప్పారు.

# వేములవాడ గోశాలను సందర్శించిన కలెక్టర్

## అనారోగ్యంతోనే 8 కోడెలు మృత్యువాత

## కలెక్టర్‌కు అధికారుల వివరణ

## తగు రక్షణచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశం

హైదరాబాద్,మే 31(సాక్ష్యం): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలలోని కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోవులకు అందిస్తున్న మేత, ఇతర పదార్థాల నాణ్యత , పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడాతు అకాల వర్షాలు, అనారోగ్య కారణాలతో 8 కోడెలు మృతి చెందాయని తెలిపారు. మిగతా ఏ కోడెలు మృతి చెందలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో అనవసరపు అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు. పశు వైద్యాధికారులు అంజిరెడ్డి, రాహుల్, అభిలాష్, సాహితి, దీప్తి ఆద్వర్యంలో కోడెలకు నిరంతరం వైద్యం అందిస్తున్నామని తెలిపారు. అయితే కోడెల సంరక్షణను మరింత బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. నిత్యం వాటికి అందించే దాణా, మేత విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. నిత్యం పచ్చి గడ్డి పెట్టాలని, గోశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. త్వరలో కోడెల పంపిణీకి తగు ఏర్పాట్లు- చేయాలని అధికారులకు సూచించారు. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు- తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు- చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు- తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# భారత్ బంద్‌కు పిలుపు

మొదటిపేజీ తరువాయి..

చేశారు. ఛత్తీస్‌ఘడ్‌లోని అబూజ్‌మడ్ అడవులు ఇన్నాళ్లు మావోయిస్టులకు కీలక స్థావరాలుగా ఉన్నాయి. కానీ అక్కడికి కూడా భద్రతా బలగాలు చొచ్చుకెళ్తున్నాయి. దట్టమైన అడవుల్లో అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ.. భద్రతా బలగాలు ముందుకెళ్తున్నాయి. ఫలితంగా తరచూ ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. పదుల సంఖ్యలో మావోయిస్టులు చనిపోతున్నారు. జవాన్లు వీరమరణం పొందుతున్నారు. కాగా.. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మే 21న మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు- పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ.1.5కోట్లు- రివార్డు ఉందని తెలిపారు.

## కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

మొదటిపేజీ తరువాయి..

ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. ఈ అంశంపైచర్చించడం కూడా సరికాదన్నారు. కవిత లెటర్ పై చర్చ కాంగ్రెస్ డ్రామా.. బీఅర్ఎస్, బిజేపి పార్టీలో కలవదు.. కవిత అరెస్టుని అపడానికి బిజేపి తో కలవాలని చూసినప్పుడే దగ్గరికి రానివ్వలేదు.. కాంగ్రెస్ డైరెక్షన్ లో జరిగినదే కవిత లేఖ.. బీఅర్ఎస్ అవినీతి పార్టీ.. కుటుంబ పార్టీ మేము దగ్గరికి రానివ్వము.. కాంగ్రెస్, బిఅర్ఎస్ అడ్డుకున్నా బిజేపి ప్రస్థానం అగదు.. అందరికి అధికారం ఇచ్చాం.. బిజేపికి అవకాశం ఇద్దాం, అధికారం ఇద్దామన్న



ఆలోచనలో తెలంగాణ సమాజం ఉంది.. కల్వకుంట్ల అర్ట్ ప్రోడక్షన్ లో తెలంగాణ చార్ పత్తా సినిమా నడుస్తుంది.. కవిత, కేటిఆర్, సంతోష్ , హరిష్ రావులు చార్ పత్తా అయితే కెసిఅర్ జోకర్ అని ఎద్దేవా చేశారు. మన సైన్యం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయి. పాక్‌పై యుద్ధం ఇంకా కొనసాగుతుందని ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించే వరకు యుద్ధం కొనసాగుతుందని బండి సంజయ్ అన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు భారత సైనికులని కించపరిచే విధంగా ఉంది.. అర్మీ ఛీఫ్ మీద మీకు విశ్వాసం లేదా అని ప్రశ్నించారు.. పహల్గాం సంఘటన జరిగిన పదిహేను రోజులలోనే ఉగ్రవాదులని చంపాం.. ఉగ్రవాదం అంతమయ్యే వరకు యుద్ధం కొనసాగుతుంది.. అపరేషన్ సింధూర్ కొనసాగుతుంది.. పీవోకే ని కాంగ్రెస్ ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండిసంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ధాన్యం కొనుగోళ్ళ కోసం కేంద్రం నిధులు ఇచ్చింది.. అభివృద్ధి పనుల కోసం తెలంగాణ రాష్ట్రానికి రెండు లక్షల కోట్లు ఇచ్చింది.. వరి, ఇతర పంటలకి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని తెలిపారు.. కాంగ్రెస్ వంద రోజులలో అరు గ్యారంటీ-లని అటకెక్కించింది.. అరు గ్యారంటీలు అడిగినప్పుడల్లా టాపిక్ డైవర్ట్ చేస్తుందని మండిపడ్డారు.. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.. వరిధాన్యంకి బోనస్ ఇస్తానని సన్నధాన్యంకే బోనస్ ఇస్తుంది.. పద్దెనిమిది నెలల నుంచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు, కాళేశ్వరం, ఫార్ములా కేసు, డ్రగ్స్ ల కేసులు పత్తా లేకుండా పొయాయి.. మూటలు తీసుకెళ్ళి ఢిల్లీకి కప్పం కడుతున్నారని తెలిపారు.. రాజన్న కోడెల మరణాల విషయంపై మాట్లాడుతూ.. కోడెలని రక్షించాల్సిన బాధ్యత రాజన్న దేవస్థానందే.. కోడెలని రక్షించడానికి సరైనా ప్రణాళికలు రూపోందించాలి.. కోడెలు ఉంచే గదుల సంఖ్యలని పెంచాలని సూచించారు..వేములవాడ రాజన్న గోశాలలో కోడెలు చనిపోవడం బాధాకరం. ఈ ఘటనపై ఈవోతో మాట్లాడతాను. కోడెల సంఖ్యకు అనుగుణంగా గోశాలను విస్తరించాలి. రాజన్న ఆలయం నిధులను మాజీ సీఎం వేరే చోట ఖర్చు చేశారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో స్కామ్

### అధ:పాతాళానికి వెళ్తున్న గురుకులాలు

### ఎస్సీ వర్గాల పట్ల ఐఏఎస్ అలుగు వర్షిని వివక్ష

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,మే 31(సాక్ష్యం): ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్కామ్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ ప్రభుత్వ పాలనలో గురుకులాలు అధ:పాతాళానికి వెళు_తున్నాయని ఆక్షేపించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం తన అనుచరులకు ఇచ్చే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చాలామంది పేద



పిల్లలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గాల పట్ల ఐఏఎస్ అలుగు వర్షిని వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. అందరికంటే పెద్ద మాదిగ,పెద్ద మాల తానే అని రేవంత్ రెడ్డి అంటారని.. కానీ పేద పిల్లలు టాయిలెట్స్ వాళ్లే కడుక్కోవాలని ఐఏఎస్ అధికారితో ఎలా చెప్పిస్తారని ప్రశ్నించారు. ఎస్సీలు ఇంజనీర్లు, డాక్టర్లు కావాలని మాజీ సీఎం కేసీఆర్ గురుకులాలు ఏర్పాటు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తుచేశారు. రేవంత్ ప్రభుత్వం ఎస్సీ గురుకులాల పట్ల వివక్షతో వ్యవహరిస్తోందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తల్లిదండ్రులను కూర్చోబెట్టి మాట్లాడలేని అధికారులను సాంఘిక సంక్షేమ శాఖలో ఎందుకు నియమించారని ప్రశ్నించారు. గురుకుల విద్యార్థిని ఆగసార నందినికి గోల్డ్ మెడల్ వస్తే సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు నగదు ప్రోత్సాహం ఇవ్వరని నిలదీశారు. గౌలిదొడ్డిలోని గురుకుల పాఠశాల సిబ్బందిని తొలగిస్తున్నారని చెప్పుకొచ్చారు. గౌలిదొడ్డిలో ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులను బయటకు పంపాలని ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నేతలం గురుకుల బాట చేపడితే తమను లోపలికి రానివ్వలేదని మండిపడ్డారు. ఇదేనా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగం చేతిలో పట్టు-కుని చెబుతున్న రాజ్యాంగ నీతి అని ప్రశ్నించారు. సంపన్న వర్గాల పిల్లలకు ఒక రూల్ పేద పిల్లలకు ఒక రూలా అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఎస్సీలకు బాయ్స్, గర్ల్స్‌కు ఒకే చోట తరగతులు ఉండకూడదని ప్రభుత్వం అంటోందని.. అమ్మాయిలకు భువనగిరిలో సైనిక స్కూల్ ఏర్పాటు- చేస్తే దాన్ని ఎందుకు మూసివేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 30 గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలను కేసీఆర్ ఏర్పాటు- చేశారని గుర్తుచేశారు. ఈ రోజు డిగ్రీ కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కూడా కాలేదని అన్నారు. గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలు మూతపడే విధంగా రేవంత్ రెడ్డి, అలుగు వర్షిని కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. గురుకుల భవనాలు కట్టడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం స్థలం ఇచ్చిందని గుర్తుచేశారు. గురుకుల ఇంటర్ కాలేజీల్లో విద్యార్థులు ఫెయిల్ అయితే ప్రభుత్వం ఎందుకు సప్లమెంటరీ ఫీజు కట్టలేదని ప్రశ్నించారు. గురుకులాల విద్యార్థులు రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ దగ్గరకు వెళ్తే ఆయన ఏం చేయలేకపోయారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. గురుకులాల అసిస్టెంట్ కేర్ టేకర్స్‌ను అలుగు వర్షిని తొలగించారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో గురుకులాల్లో సమ్మర్ క్యాంపులు పెట్టారని.. రేవంత్‌రెడ్డి పాలనలో సమ్మర్ క్యాంపులను రద్దు చేశారని ధ్వజమెత్తారు. అందాల పోటీ-లకు వచ్చిన వారికి 30 తులాల బంగారం ఇవ్వడానికి రేవంత్ ప్రభుత్వానికి బడ్జెట్ వస్తుంది.. కానీ పేద పిల్లల చదువుకు మాత్రం బడ్జెట్ లేదా అని నిలదీశారు. గురుకులాల్లో ఔట్ సోర్సింగ్, పార్ట్ -టైమ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. మంత్రులు భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ, ఎస్సీ ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డిని ఎందుకు నిలదీయడం లేదని అడిగారు. కాంగ్రెస్‌లోని దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు బానిస బతుకులు ఎందుకు బతుకుతున్నారని ప్రశ్నించారు. పేద ప్రజలపై బాధ్యత లేని అధికారులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. గురుకులాలు రాష్ట్రంలో ప్రమాదంలో ఉన్నాయని హెచ్చరించారు. గురుకులాలను కాపాడుకోవాల్సిన అవసరం రాష్ట్రంలో ఉందని చెప్పారు. టాయిలెట్లను విద్యార్థులు కడగాలని ఆదేశాలు ఇచ్చిన అలుగు వర్షినిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలుగు వర్షినిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

## కేసీఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదు

మొదటిపేజీ తరువాయి..

విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా కెసిఆర్‌పై ఈగవాలినా సహించబోమని హెచ్చరించారు. జాగృతి సంస్థను ప్రారంభించి 18ఏళ్లు అయిందని, ఇప్పటి వరకు అశోక్‌నగర్‌లో జాగృతి కార్యాలయం ఉండేది.. ఇప్పుడు బంజారాహిల్స్‌కు మార్చామని, ఇకపై ఇక్కడి నుంచే సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తామని అన్నారు. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎందరో ఆశీస్సులు అందించారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయి. గత పదేళ్ల కేసీఆర్ పాలనకు.. ఇప్పటి కాంగ్రెస్ పాలనకు ఎంతో తేడా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి. అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా రేవంత్‌రెడ్డి.. 'జై తెలంగాణ' అనాలని డిమాండ్ చేశారు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు. రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి కానీ, రాజీవ్ యువ వికాసం అని ఉండకూడదన్నారు. కేసీఆర్‌కు రెండు కళ్లలా పనిచేస్తాం.. ఒక కన్ను భారాస అయితే, రెండోది జాగృతి సంస్థ. కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. యావత్ తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్టే. ఈ రాష్ట్రానికి ఆయన ఏం చేశారో ప్రజలందరికీ తెలుసు తెలంగాణ తెచ్చిన వ్యక్తికి నోటీసులు ఇస్తారా? అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అంటూ నిప్పులు చెరిగారు. కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. మహాధర్నాలో నోటీసుల కుట్ర మొత్తం వివరిస్తాం. గోదావరి-కావేరీ లింకేజీతో నదీ జలాలు తెలంగాణకు శాశ్వతంగా దూరమవుతాయి. బనకచర్ల ద్వారా ఏపీ ప్రభుత్వం నీళ్లు తీసుకుపోతుంటే రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారు? నదుల అనుసంధానాన్ని కేసీఆర్ వ్యతిరేకించారు. తుపాకుల గూడెం వద్ద రివర్ లింకేజీ ఉండాలని ఆయన సూచించారు. ఇచ్చంపల్లి వద్ద రివర్ లింకేజీ పెడతామని కేంద్రం చెప్పింది. జూన్ 2న నదీ జలాలపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి. అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టాలని డిమాండ్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. బంజారాహిల్స్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్, కేసీఆర్ ఫొటోలతో తెలంగాణ జాగృతి బ్యానర్ పెట్టారు. కొత్త కార్యాలయంలో బీఆర్ అంబేద్కర్, ఆచార్య జయశంకర్, తెలంగాణ తల్లి, జ్యోతిబా పులే, సావిత్రిబాయి పులే విగ్రహాలతో పాటు- అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు- చేశారు. తెలంగాణ అవతరణ దినోత్సవం నాడు అమరవీరులకు రేవంత్ నివాళులర్పించాలి. నివాళులర్పించని వారికి కుర్చీలో కూర్చునే అర్హత లేదు. ఉద్యమకారులపైకి గన్ తీసుకెళ్లిన వాళ్లు.. ప్రస్తుతం రాష్ట్రానికి సీఎం అయ్యారు. తెలంగాణ పథకాలకు తెలంగాణ వారి పేర్లే పెట్టాలి. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి.. రాజీవ్ యువవికాసం అని కాదు. వేరే రాష్ట్రం తెలంగాణ నీళ్లు తీసుకెళ్తుంటే మాట్లాడలేని పరిస్థితి రేవంత్‌ది. బనకచర్ల ప్రాజెక్ట్‌పై రేవంత్ ఎందుకు మాట్లాడటం లేదు. గోదావరి నీళ్లు శాశ్వతంగా దూరం కాబోతున్నాయి. ఏపీ ప్రయోజనాల కోసమే రేవంత్ పనిచేస్తున్నారని విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పిడికిలి బిగిస్తేనే తెలంగాణ వచ్చింది. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ.. జూన్ 4న ఇందిరాపార్క్ దగ్గర మహాధర్నా చేపడుతున్నాం. గోదావరి జలాల్లో వాటా కాపాడకపోతే.. తెలంగాణ జాగృతి ఉద్యమిస్తుందని అన్నారు. కేంద్రం బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ప్రకటించాలని,లేకుంటే రైలురోకోలాంటికార్యక్రమాకలు వెనకాడమని అన్నారు.




జై శ్రీరామ్ నటరాజ నృత్య నికేతన్ ఆధ్వర్యంలో సందిరెడ్డి.మాధవరావు నాట్య గురువులు గారు ఆధ్వర్యంలో 49 వసంతోత్సవం ముగించుకొని 50వ వసంతోత్సవంలో అడుగుపెడుతున్న సందర్భంగా కొంతమంది నృత్య కళాకారులను వరల్డ్ బుక్ అఫ్ సెలెక్ట్ చేసుకోవడం జరిగింది . దానిలో భాగంగా నిన్న వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో నృత్య ప్రదర్శన నిర్వహించడం జరిగింది . దీనికి ముఖ్య అతిధులు వాసవి దేవస్థాన అధ్యక్షులు మేళ్లచెరువు వెంకటేశ్వర్ రావు గారు మరియు 15 డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి రావురి కరుణ గారు మరియు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రగర్ల హనుమంత రావు గారు ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమానికి విచ్చేయడం జరిగింది .వీరి సమక్షంలో సెలెక్ట్ అయినటు వంటి వారిలో నైనకంటి.జై శ్రీ N.హర్షిత K. కీర్తన Ch.షణ్ముఖి K.చిన్మయి సెలెక్ట్ అవ్వడం జరిగింది ఈ ఐదుగురు నటరాజ నృత్య నికేతన్ ఆధ్వర్యంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ దాంట్లో ఈ ఐదుగురిని సెలెక్ట్ చేసుకోవటం జరిగింది.



## అసోంలో భారీవర్షాలకు విరిగిపడ్డ కొండచరియలు

గౌహతి,మే31(సాక్ష్యం): అసోంలోని పలు జిల్లాల్లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గత 24 గంటల్లో కామ్రూప్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడి పిల్లలతో సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ వెల్లడించింది. వరదలు కామ్రూప్, కామ్రూప్ (మెట్రో), కాచర్ మూడు జిల్లాలను ప్రభావితం చేశాయని, ఐదు రెవెన్యూ సర్కిళ్లపై, 10,150 మందికి పైగా ప్రజలను ప్రభావితం చేశాయని పేర్కొంది. గౌహతిలో మూడు వేర్వేరు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడినట్లు- అధికారులు తెలిపారు. భారీ వర్షపాతం కారణంగా గౌహతిలోని అనేక ప్రాంతాలు జలదిగ్బంధమయ్యాయని చెప్పారు. భారీ వర్షాలు కురుస్తుండటంతో ట్రాఫిక్ అంతరాయాలు, చెట్లు- కూలిపోవడం, స్థానికంగా కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని ఆఃూఉఃఆ హెచ్చరించింది.

## 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు

మొదటిపేజీ తరువాయి..

పూర్తిస్థాయి ప్రణాళికతో ఉండాలని సిఎం ఆదేశం ఇచ్చారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని, అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని కోరారు. కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని సిఎం అన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ప్రభుత్వం ఖరారు చేయనుంది. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్‌ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుపోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు



అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు- చేయాలని సూచించారు. ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు- చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు- చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సంద్భంగా సీఎం పాల్గొన్నారు. మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు- చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

GENNEX LABORATORIES LIMITED you can trust

## జెనెక్స్ లాబొరేటరీస్ లిమిటెడ్

CIN : L24230TG1990PLC011168

రిజిస్టర్డ్ ఆఫీస్: సర్వే నెం. 133, ఐడిఎ బొల్లారం, జిన్నారం మండలం, మెదక్, సంగారెడ్డి జిల్లా-502 325, తెలంగాణ రాష్ట్రం, ఇండియా
Tel. No: +91-40-67334400-30, Fax: +91-40-67334433, Email: infor@gennexlab.com, website:www.gennexlab.com

మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాలు (స్టాండ్ అలోన్ & కన్సాలిడేటెడ్)
[SEBI (LODR నిబంధన, 2015) యొక్క నిబంధన 47(1) (b) చూడండి]

(రూ. లక్షల్లో)

| క్ర. సం | వివరాలు | స్టాండ్ అలోన్ | | | | | కన్సాలిడేటెడ్ | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ముగిసిన త్రైమాసికం | | | ముగిసిన సంవత్సరం | | ముగిసిన త్రైమాసికం | | | ముగిసిన సంవత్సరం | |
| | | 31.03.2025 ఆడిటెడ్ | 31.12.2024 అన్‌ఆడిటెడ్ | 31.03.2024 ఆడిటెడ్ | 31.03.2025 ఆడిటెడ్ | 31.03.2024 ఆడిటెడ్ | 31.03.2025 ఆడిటెడ్ | 31.12.2024 అన్‌ఆడిటెడ్ | 31.03.2024 ఆడిటెడ్ | 31.03.2025 ఆడిటెడ్ | 31.03.2024 ఆడిటెడ్ |
| 1 | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 2614.99 | 2734.59 | 2329.77 | 10379.92 | 7110.07 | 4415.97 | 4000.64 | 3552.33 | 14833.31 | 9162.04 |
| 2 | నికర లాభం/(నష్టం) కాలానికి (పన్ను మరియు మినహాయింప దగిన మరియు /లేదా అసాధారణ ఐటంలకు ముందు#) | 232.70 | 496.00 | 460.54 | 1721.15 | 1475.47 | 410.46 | 581.52 | 530.21 | 2154.96 | 1649.18 |
| 3 | నికర లాభం/(నష్టం) కాలానికి పన్నుకు ముందు (మినహాయింప దగిన మరియు /లేదా అసాధారణ ఐటంలకు తరువాత#) | 217.67 | 496.00 | 460.54 | 1706.15 | 1475.47 | 395.46 | 581.52 | 530.21 | 2139.96 | 1649.18 |
| 4 | పన్ను తర్వాత కాలానికి నికర లాభం/ (నష్టం) (ఎక్స్‌ట్రార్డినరీ తర్వాత మరియు / లేదా ఎక్స్‌ట్రార్డినరీ ఐటమ్స్#) | 150.20 | 421.00 | 392.86 | 1403.68 | 1179.79 | 306.99 | 506.52 | 449.53 | 1812.49 | 1317.52 |
| 5 | ఈ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [ఆ కాలానికి లాభం / (నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) | 150.20 | 421.00 | 403.92 | 1403.68 | 1190.85 | 306.99 | 506.52 | 449.53 | 1812.49 | 1137.28 |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 2274.48 | 2247.48 | 2247.48 | 2247.48 | 2247.48 | 2247.48 | 2247.48 | 2247.48 | 2247.48 | 2247.48 |
| 7 | రిజర్వులు(రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా)గత సంవత్సరం ఆడిట్ చేయబడిన బ్యాలెన్స్‌షీట్‌లో చూపినవిధంగా | | | | 15633.20 | 14229.51 | | | | 15822.26 | 14191.72 |
| 8 | ఒక్కో షేరుకు సంపాదన (ఒక్కొక్కటి రూ.1/-) (కొనసాగించే మరియు నిలిపి వేయబడిన కార్యకలాపాల కోసం) బేసిక్ | 0.066 | 0.190 | 0.237 | 0.617 | 0.698 | 0.135 | 0.223 | 0.158 | 0.797 | 0.666 |
| | డైల్యూటెడ్ | 0.065 | 0.190 | 0.216 | 0.607 | 0.637 | 0.133 | 0.223 | 0.144 | 0.784 | 0.666 |

గమనిక: ఎ) పైన పేర్కొన్న ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాలను ఆడిట్ కమిటీ సమీక్షించింది మరియు మే 30, 2025 న జరిగిన డైరెక్టర్ల బోర్డు సమావేశంలో ఆమోదించింది. బి) సెబి (లిస్టింగ్ మరియు ఇతర డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు దాఖలు చేసిన త్రైమాసిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారం. త్రైమాసిక మరియు ఆర్థిక సంవత్సర ఫలితాల పూర్తి ఫార్మాట్ స్టాక్ ఎక్స్ఛేంజ్(లు) మరియు లిస్టెడ్ ఎంటిటీ వెబ్‌సైట్ (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్‌లో (www.gennexlab.com) అందుబాటులో ఉంటుంది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: మే 30, 2025

జెనెక్స్ లేబొరేటరీస్ లిమిటెడ్ కొరకు
సం/- అరిహంత్ బైద్, మేనేజింగ్ డైరెక్టర్
DIN: 01171845

## ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్

ఆప్‌కీ ఉమ్మీద్ కా ఖాతా

( షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ )

జోనల్ ఆఫీస్: రూపా సఫైర్, 17వ అంతస్తు, ప్లాట్ నెం.12, సెక్టార్ 18, ఎదురుగా. సంపద రైల్వే స్టేషన్, వాషి, నవీ ముంబై-400 705.
నమోదిత కార్యాలయం: ఉత్కర్ష్ టవర్, NH - 31 (ఎయిర్‌పోర్ట్ రోడ్), సెహ్మల్‌పూర్, కాజీ సరై, హర్హువా, వారణాసి, UP-221 105.

### స్థిరాస్తి స్వాధీన నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (సెక్యూరిటీ) ఇంటరెస్ట్ యాక్ట్, 2002, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నియమం 3 తో చదవబడిన 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, అధీకృత అధికారి ప్రతి ఖాతాపై పేర్కొన్న తేదీ నోట్‌లపై డిమాండ్ నోటీసు జారీ చేశారు, నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరడం జరిగింది. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, క్రింద వివరించిన ఆస్తులను ఈ చట్టంలోని సెక్షన్ 13(4) రూల్ 8 కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించి **సింబాలిక్ స్వాధీనం** చేసుకోవడం జరిగింది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తులతో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తులతో ఏదైనా లావాదేవి క్రింద ప్రతి ఖాతాకు సంబంధించి పేర్కొన్న మొత్తాలు మరియు వడ్డీలకు **ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క ఛార్జీకి లోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు ఇక్కడ వివరించబడిన రుణగ్రహీతల దృష్టిని ఆహ్వానించడమైనది.

| క్ర. సం. | బ్రాంచి పేరు | అకౌంట్ నం. | రుణగ్రహీత/గ్యారంటర్ (ప్రాపర్టీ యొక్క యజమాని) | డిమాండ్ నోటీసు తేదీ | స్వాధీనం నోటీసు తేదీ | డిమాండ్ నోటీసు తేదీ నాటికి బకాయి అమౌంట్ |
|---|---|---|---|---|---|---|
| 1 | హైదరాబాద్ | 15421400000 06615 | శ్రీ వేములూరి అబ్బులు S/o. వేములూరి వీర్రాజు (రుణగ్రహీత & తనఖాదారు) మరియు శ్రీ వేములూరి వీర్రాజు S/o. వేములూరి అబ్బులు (సహ రుణగ్రహీత) | 10/01/2025 | 30/05/2025 | ₹ 7,12,667.52/- |
| ఆస్తి/ఆస్తుల వివరణ (ఆస్తిలోని మొత్తం భాగం & పార్శిల్): డోర్ నెం. 2-44 ఇంటి దగ్గర, R.S. నెం. 144, దుళ్ల గ్రామం & గ్రామ పంచాయతీ, కడియం మండలం, తూర్పు గోదావరి జిల్లా (ఆంధ్రప్రదేశ్) 533234. అడ్మెజరింగ్ ఏరియా 289.33 చ. గజాల ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్ ఆస్తి సరిహద్దు - తూర్పు: 31-00 అడుగులు. పంచాయితీ రోడ్, వెస్ట్: 31- 00 అడుగులు. పంచాయతీ సైట్, ఉత్తరం: 84-00 అడుగులు. సైట్ ఇతరులకు చెందినది, దక్షిణం: 84-00 అడుగులు. పంచాయతీ సైట్. | | | | | | |
| 2 | హైదరాబాద్ | 15421400000 06852 | శ్రీమతి పత్స వెంకట సుబ్బలక్ష్మి భర్త పచ్చ నరహరి సాయి(రుణగ్రహీత) మరియు శ్రీ పచ్చ నరహరి సాయి తండ్రి వెంకటాచలం (సహ-రుణగ్రహీత & తనఖాదారు) | 10/01/2025 | 27/05/2025 | ₹ 7,55,278.19/- |
| ఆస్తి/ఆస్తుల వివరణ (ఆస్తిలోని మొత్తం భాగం & పార్శిల్): R.S నం. 571/1, డోర్ నెం. 5-179, మండపాక గ్రామం & గ్రామ పంచాయతీ, తణుకు మండలం, సజ్జపురం SRO, భీమవరం జిల్లా SRO, పశ్చిమ గోదావరి జిల్లా (ఆంధ్రప్రదేశ్) 534218. అడ్మెజరింగ్ ఏరియా 144.87 చ. గజాలు. లో ఉన్న ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్ ఆస్తి సరిహద్దులుగా - తూర్పు: పత్స గోవర్ధన్‌గిరి స్థలం 42'-0", పశ్చిమం: పాసేజ్ వే 49'-5", ఉత్తరం: పెండ్యాల తాతలు ఇల్లు 28'-0", దక్షిణం: పంచాయతీ రోడ్డు 29' 0" | | | | | | |

తేది: 02/06/2025
ప్రదేశం: హైదరాబాద్

సం/-
(అధీకృత అధికారి)
ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లి.

MANAPPURAM HOME FINANCE LTD.

## మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PICO39179

**రిజిస్టర్డ్ కార్యాలయం:** IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
**కార్పొరేట్ కార్యాలయం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర. **ఫోన్ నంబర్:** 022-66211000, **వెబ్‌సైట్:** www.manappuramhomefin.com

### స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)

క్రింద సంతకందారు **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** ("MAHOFIN") యొక్క అధీకృత అధికారి అయినందున సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ *[యాక్ట్], 2002 (54 ఆఫ్ 2002) అండ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12)తో చదవబడిన రూల్ 9 క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని మరియు దానిపై వడ్డీని నోటీసును స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించాలని **డిమాండ్ నోటీసు** జారీ చేయడం జరిగింది. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున కింద సంతకందారు అతనికి/ఆమెకు *[యాక్ట్], రూల్ 9తో చదవబడిన సెక్షన్ 13(4) క్రింద అందజేయబడిన అధికారాలను వినియోగించి ఇక్కడ వివరించిన ఆస్తిని **సింబాలిక్ స్వాధీనం** చేసుకున్నట్లు రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించకూడదని హెచ్చరించడం జరుగుతుంది మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు సంబంధిత ప్రతి ఆస్తికి క్రింద పేర్కొన్న విధంగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/ బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | డిమాండ్ నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం | స్వాధీనం తేదీ |
|---|---|---|---|---|
| 1 | కడ్డెల రాజు కండల రామవ్వ కండెల ప్రసాద్ /NLAP0111011610/ తిరుమల టాలీస్ X రోడ్ | S. No. 82/B ఇంటి నెం. 15-4-13/C ఉత్తరం వైపు, మొత్తం స్థల వైశాల్యం 120 చదరపు గజాలు లేదా 1080 చదరపు అడుగులు, హనుమాన్ నగర్, నర్సాపూర్ గ్రామం, సిద్దిపేట అర్బన్ మండలం, జిల్లా: సిద్దిపేట తెలంగాణ - 502103. తూర్పు-రోడ్డు, పశ్చిమ-ఇతరుల ఓపెన్ ప్లేస్, దక్షిణం -కండెల వీరేశం ఇం.నం.15-4-13/C దక్షిణం వైపు, ఉత్తరం-ఇతరుల ఓపెన్ ప్లాట్లు | 20-02-2025 & రూ.361348/- | 26-05-2025 |
| 2 | సుంకు శివ సుంకు రోజ మేకల సుమన్ /NLAP0111017432/ తిరుమల టాలీస్ X రోడ్ | ప్రస్తుతం ఉన్న RCC పైకప్పు గల ఇల్లు నెం. 1-1-1053 అడ్మిషన్ మొత్తం భూమి వైశాల్యం 100 చదరపు గజాలు 900 చదరపు అడుగులు & RCC పైకప్పు గల బిల్ట్ అప్ ఏరియా 235.75 మరియు ఖాతా షీటు 60.00 చదరపు అడుగులు రాకాసిపేట గ్రామం మరియు గ్రామపంచాయతీ, బోధన్ మండలం, బోధన్, PO రాకాసిపేట జిల్లా-నిజామాబాద్, తెలంగాణ, పిన్: 503185 వద్ద పేర్కొన్న ఆస్తి. తూర్పు-శోభ ప్లాట్, పశ్చిమ-బాదర్ ప్లాట్, దక్షిణం- కరీం ఇల్లు & రోడ్, ఉత్తరం- ఎంపీఎల్ రోడ్ | 20-02-2025 & రూ.280706/- | 26-05-2025 |
| 3 | ఫర్జానా బేగం, మొహమ్మద్ అబ్దుల్ ముంతకీం, ఎండి అబ్దుల్ వాహెద్ /NLAP0111008188/ తిరుమల టాలీస్ X రోడ్ | మున్సిపల్ హౌస్ నం. 5-11-51/3D5a ఓల్డ్, న్యూ-5-11-716, మొత్తం వైశాల్యం 4470.00 చదరపు అడుగులు, ప్రియదర్శినినగర్, నిర్మల్ టౌన్ కోడ్ నం. 1921019 మండలం, నిర్మల్ మునిసిపాలిటీ, పి.ఓ. నిర్మల్, జిల్లా-నిర్మల్, తెలంగాణ, పిన్: 504106. తూర్పు-రజాక్ అలీ ఇల్లు, పశ్చిమ-ఆదిల్ బిన్ యాహ్యా యొక్క బహిరంగ స్థలం, దక్షిణ-ఇతరుల ఇల్లు, ఉత్తర-40-0 వైడ్ రోడ్ | 20-02-2025 & రూ.1455756/- | 26-05-2025 |

తేది: 1 జూన్ 2025 | ప్రదేశం: తెలంగాణ

సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## సహకార సంఘాల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

### కోదాడ పిఏసిఎస్ లో ఘనంగా అంతర్జాతీయ సహకార సంవత్సరం

కోదాడ మే 31 (సాక్ష్యం)

సహకార సంఘాల బలోపేతమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు శనివారం కోదాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్





ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ సహకార సంవత్సరం సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కోదాడ సొసైటీ అభివృద్ధికి చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస రెడ్డి చేస్తున్న కృషి అభినందించారు. ఈ కార్య క్రమం లో జిల్లా ఆడిటర్ పద్మజ కోదాడ మాజీ వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు పారా సీతయ్య , చింతలపాటి శ్రీనివాస్, తోట జ్యోతి శ్రీనివాస్ ,మరియు వైస్ చైర్మన్ నరేష్ ,డైరెక్టర్లు శ్రీరామ్ శెట్టి వెంకటేశ్వర్లు, రమాదేవి ,పార్వతి ,ప్రభాకర్ రావు, వెంకటయ్య, బాబు, శ్రీనివాసరావు, వట్టి సీతారామయ్య, చంద్రమౌళి ,మరియు రైతు సోదరులు సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో ఓ - నెగిటివ్ రక్తదానం చేసిన కానిస్టేబుల్ మహేందర్ యాదవ్

వరంగల్ మే31( సాక్ష్యం న్యూస్ ) :




హనుమకొండ లో అర్ధరాత్రి 11:30 గంటలకు వర్షం పడుతున్న సమయంలో మెడికవర్ హాస్పిటల్ హనుమకొండలో సువర్ణ అని పేషెంట్ కు ఓపెన్ హార్ట్ సర్జరీ నిమిత్తం అత్యవసరంగా ఓ – నెగిటివ్ బ్లడ్ అవసరం పడింది. బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్న రాజు (స్విమ్మర్ రాజు) వరంగల్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పనిచేస్తున్న ఆపరేషన్ ఆర్.ఐ శ్రీనివాస్ కి ఫోన్ కాల్ వచ్చింది. మన సిటీ గార్డ్ లో పనిచేస్తున్న తొర్రూరు గ్రామం, పాలకుర్తి మండలం, జనగాం జిల్లాకు చెందిన చిలువేరు కృష్ణమూర్తి – మల్లమ్మ దంపతుల ద్వితీయ కుమారుడు ఏ.ఆర్ 2009 బ్యాచ్ కానిస్టేబుల్ చిలువేరు మహేందర్ యాదవ్ కి సమాచారం ఇవ్వగానే, చిలువేరు మహేందర్ యాదవ్ వెంటనే స్పందించి ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ సుబేదారి, హనుమకొండలో 17వ సారి నెగిటివ్ బ్లడ్ డొనేషన్ చేయడం జరిగింది. అత్యవసర సమయంలో ఉన్నవారికి మానవత దృక్పథంతో ఆపరేషన్ ఆర్.ఐ శ్రీనివాస్ , ఆర్ఎస్ఐ రమేష్ సార్ సిటీ గార్డ్ లో పనిచేస్తున్న రక్తదాతలను అనునిత్యం ప్రోత్సహిస్తున్నారు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా అర్ధరాత్రి సమయంలో రక్తదానం చేసిన చిలువేరు మహేందర్ యాదవ్ ను ఆపరేషన్ ఆర్.ఐ శ్రీనివాస్ సార్, ఆర్.ఎస్.ఐ రమేష్ సార్, సిటీ గార్డ్ పోలీస్ సిబ్బంది అభినందించారు.

## అభ్యాస కాలేజీని ప్రారంభించిన కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్

అల్వాల్ సర్కిల్ మే 31 (సాక్ష్యం న్యూస్)

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో అభ్యాస జూనియర్ కాలేజీ ని ఏర్పాటు చేయడం జరిగిందని అభ్యాస కాలేజీ యాజమాన్యం పేర్కొన్నారు. అల్వాల్ రాజీవ్ సర్కిల్ లోని సిండికేట్ రైతు సేవ పరపతి సంఘం భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన అభ్యాస కాలేజీని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి మన్ననలను పొందాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన పిల్లలకు మరియు సింగిల్ పేరెంట్ విద్యార్థులకు కాలేజీ ఫీజులో 40 శాతం రాయితీ ఉంటుందని, అదేవిధంగా ప్రతి విద్యార్థిని విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో శ్రీ అభ్యాస జూనియర్ కాలేజీ ని నెలకొల్పడం జరిగిందని యాజమాన్యం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ యజమాన్యం విశాల్, మహేందర్ గౌడ్, స్వామి గౌడ్, పూర్ణ గౌడ్, వినీత్, సిండికేట్ రైతు సంఘం చైర్మన్ తోట గోపాల్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు అశోక్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాజసింహారెడ్డి, నాగేశ్వరరావు, ఉదయ్ కుమార్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## తారా కళాశాల ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

సాక్ష్యం న్యూస్ సదాశివపేట: సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు ఎన్సిసి ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు







వ్యతిరేక దినోత్సవం నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేసేస్ రత్న ప్రసాద్ తెలిపినారు. పొగాకు దానికి సంబంధించిన ఉ త్పత్తులను వాడడం ఆరోగ్యానికి హానికరమని ప్రధానంగా యువత ఈ ఉత్పత్తులను ఉపయోగించడం పై జాగ్రత్తగా ఉండాలని పొగాకు ఉ త్పత్తులను వాడటం వల్ల అది ప్రమాదకరమైన క్యాన్సర్ వ్యాధికి దారితీస్తుందని కావున పొగాకు వాడకానికి యువత దూరంగా ఉ ండాలని తెలిపినారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పొగాకు వాడకంపై ప్రజలలో అవగాహన కల్పించుటకు సంగారెడ్డి పట్టణములో ర్యాలీని నిర్వహించడం జరిగింది. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇందిరా ఇందిరానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పొగాకు వినియోగంపై జిల్లాస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ నిర్వహించిన కార్యక్రమములో పాల్గొనడం జరిగిందని తెలిపినారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంగారెడ్డి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ పొగాకు ఉ త్పత్తులు ఏ రూపంలో వాడినా చట్టరీత్యా నేరమని, వాటితో పాటు పొగాకు వాడటం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు క్యాన్సర్ పారిన పడే అవకాశం ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా విచ్చేసిన సంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ గాయత్రీ దేవి, పొగాకు నియంత్రణ కార్యక్రమ అధికారి డాక్టర్ మహేందర్ రెడ్డి, డి టి టి ప్రోగ్రాం అధికారి డాక్టర్ శశాంక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శశికర్ వంటి వారు మాట్లాడుతూ పొగాకు వాడకంపై ప్రజలలో అవగాహన ఇంకా కల్పించవలసిన అవసరం ఉందని, పొగాకు వాడకానికి మరియు మత్తు మందుల వినియోగానికి యువత దూరంగా ఉండాలని తెలిపినారు. పొగాకు, మద్యపానము, డ్రగ్స్ వినియోగము వంటివి యువత జీవితాన్ని నాశనం చేస్తాయని, భవిష్యత్తు తరాలు యువతరంపైననే ఆధారపడి ఉంటుందని, కావున యువత పొగాకు మరియు వాటికి సంబంధించిన ఉత్పత్తులను వాడకుండా వాటికి దూరంగా ఉ ండాలని, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించే బాధ్యత యువతదేనని తమ ప్రసంగాలలో తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సదయ్యకుమార్, సంగారెడ్డి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, అదేవిధంగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ గాయత్రీ దేవి ,డాక్టర్ మహేందర్ రెడ్డి, డాక్టర్ శశాంక్, డాక్టర్ శశికర్, డేనియల్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగము సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలైన స్పోర్ట్ ,విహాన్, ఎస్ఎస్ఏ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి క్యాడెట్లు మొదలగు వారు పాల్గొన్నారు.

## జనపదం-జానపదం సంగీత కార్యక్రమాన్ని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించిన శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్

హైదరాబాద్ మే 31 (సాక్ష్యం న్యూస్): జీవన పరమార్థం శాంతి సామరస్యాలని, అనురాగ బంధాలని వాటిని పరిరక్షించేది సంగీత, సాహిత్యం, కళలేనని ప్రముఖ సినీ నటులు డాక్టర్ సుమన్ తల్వార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ నిర్వహణలో ప్రముఖ జానపద సంగీత గురువులు పద్మజావిస్ సమర్పించిన జనపదం – జానపదం సంగీత కార్యక్రమం రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ నటులు, యువకళా వాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటులు సుమన్ తల్వార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి సంగీత కళాకారులను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రసంగిస్తూ ప్రపంచంలోని అన్ని మతాలు ఎన్నో ఉన్న, మన మాతృభూమి హిందూ ధర్మంతో అనాదిగా ప్రజ్వరిల్లుతోందని మన కళలను, మన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవటమే మన ధర్మం అని అన్నారు. ఈ సందర్భంగా జానపద సంగీత గురువు పద్మజావిశ్వాస్ ను ఘనంగా సత్కరించి, నవకళ తరంగిణి బిరుదు ప్రదానం చేశారు. ఇంకా సభలో ప్రముఖ



సాహితీవేత్త కళారత్న డా. పార్వతీశం, జెల్లా శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా, దైవజ్ఞశర్మ, ప్రముఖ నాట్య గురువు శ్రీవాణి ,రఘు శ్రీ అతిథులుగా హాజరై పద్మజా విశ్వాస్ ప్రత్యేకతను వివరించి అభినందనలు తెలిపారు. సభ కార్యక్రమానికి ముందు జరిగిన జనపదం –జానపదం కార్యక్రమము లో పద్మజా విశ్వాస్ పలు అన్నమయ్య కీర్తనలను, అంతే నాకు చాలు తమలపాకు తొడిమే పదివేలు, బండి రా పోగ బండిరా, ఎల్లి ఏల ఎల్లి ఏల మొదలైన జానపద గేయాలను ఆలపించి తరాల అంతరాలను రాగాలతో కలిపి సంగీత వారసత్వాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో, శరణ్య,అనన్య,సోని, శివాత్మిక, వర్షిణి, రాజ్ కుమార్ ,పాల్గొన్నారు. వాసు తబలాపై, కీబోర్డ్ పై రాజేశ్ వాద్య సహకారం అందించారు. సభా కార్యక్రమానికి వ్యాఖ్యాతగా బుర్ర మోహన్ కృష్ణ వ్యవహరించగా, శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి, వేణుగీతిక, రఘు శ్రీలు సభా సమన్వయం గావించారు.

## అంజనేయస్వామి విగ్రహ పుష్పం ధ్వంసం అగంతకుడు

ఖానాపురం మే31 (సాక్ష్యం న్యూస్ ) :

ఖానాపురం మండల కేంద్రంలోని శ్రీ అభయ అంజనేయస్వామి భారీ విగ్రహంకు గల తామరపువ్వు దళాలను గుర్తు తెలియని అగంతకుడు ధ్వంసం చేశాడు. కొన్ని సంవత్సరాల క్రితం ఖానాపురం సొసైటీ వద్ద గల భారీ అభయాంజనేయస్వామి తామరపువ్వులో నిలుచున్నట్లు విగ్రహం ఏర్పాటు చేశారు.కాగా శనివారం సాయంత్రం గుర్తు



తెలియని అగంతకుడు విగ్రహం గద్దెను ఎక్కి తామరపువ్వు భాగాన్ని ధ్వంసం చేశాడు. అసమయంలో చూసిన ఇరుగుపొరుగు వారు వారించగా ఆ తో కాలినడకన నర్సంపేట వైపు వెళ్లాడు . విషయం తెలుసుకున్న కొంతమంది యువకులు నిందితుడిని పట్టుకుని దేహశుద్ది చేసి వదిలేశారు. విగ్రహ ధ్వంసానకు పాల్పడిన వ్యక్తి కొత్తగా కనిపిస్తున్నాడని పలు విధాలుగా చర్చించుకుంటున్నారు. జరిగిన సంఘటన నాదృష్టికి రాలేదని విచారణ చేపడతామని ఎస్ ఐ తెలిపారు.గ్రామంలో ప్రశాంతతను చేదగొట్టే సంఘవిద్రోహ శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ ఐ రఘుపతి తెలిపారు.

# మెరిసే ఉత్పత్తులు చీకటి ఉద్దేశాలు..

### ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి, మే31(సాక్ష్యం న్యూస్): ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ ప్రోగ్రాం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, వరల్డ్ నో టొబాకో డే ని ఏటా మే 31న జరుపుకుంటామని, ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం పొగాకు వాడకం వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించడం, పొగాకు నియంత్రణ విధానము లో మార్పుల చేయడం కోసం మరియు పొగాకు నియంత్రణను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకొని ఆరోగ్యం మరియు ఆరోగ్యకరమైన జీవనం మరియు భవిష్యత్తు తరాలను రక్షించడానికి దోహదం చేస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క సభ్య దేశాలు 1987లో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవాన్ని ఏర్పాటు చేసి, పొగాకు మహమ్మారి, దాని వలన సంభవించే నివారించదగిన మరణాలు, పొగాకు ఉత్పత్తులను వాడడం ద్వారా వచ్చే వ్యాధులపైన దృష్టిని కేంద్రీకరించింది. ఒక దేశం యొక్క పొగాకుకు సంబంధించిన ప్రస్తుత భవిష్యత్తు స్థితిని చర్చించడానికి కూడా ఈ రోజు ఒక ప్రత్యేకత గా ఉ పయోగించబడుతుంది. ఉదాహరణకు పొగాకు వినియోగంలో భారతదేశం




275 మిలియన్ల పొగాకు వినియోగదారులతో ప్రపంచంలో అత్యధిక స్థాయిలో ఉంది. దేశంలో విస్తృతంగా వ్యాపిస్తున్న వ్యసనాన్ని అరికట్టేందుకు భారత ప్రభుత్వం ధూమపాన విరమణ హెల్ప్‌లైన్‌ను కూడా ప్రారంభించింది. పొగాకు వినియోగించడం వలన మరణాలకు ప్రధాన కారణమని, దాని వినియోగదారులలో సగం మందిని అకాలంగా చంపేస్తుందని, కాని అసంక్రమిత వ్యాధులైన హృదయ సంబంధ వ్యాధులు, క్యాన్సర్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, మధుమేహం, ఇతరములు 30 ఏళ్ల అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పెద్దలలో మొత్తం ఎన్‌సిడి మరణాలలో 14% పొగాకు కారణంగా ఉంటున్నాయి. ఈ దృష్ట్యా ప్రతి సంవత్సరం మే 31వ తేదీన ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినంగా పాటిస్తున్నారు. ఈ సంవత్సరం ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం థీమ్ మెరిసే ఉత్పత్తులు చీకటి ఉద్దేశాలు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం 31-05-2025. పొగాకును ఉపయోగించడం వలన ప్రపంచవ్యాప్తంగా దాని వినియోగదారులలో సగం మందిని చంపుతుంది, దీని ఫలితంగా ప్రతి సంవత్సరం 8 మిలియన్లకు పైగా మరణాలు సంభవిస్తున్నాయి. 7 మిలియన్లకు పైగా మరణాలు నేరుగా పొగాకు వాడకం వల్ల సంభవిస్తున్నాయి. అయితే దాదాపు 1.2 మిలియన్ మరణాలు ధూమపానం చేయనివారు సెకండ్ హ్యాండ్ పొగకు గురికావడం వల్ల సంభవిస్తాయి. 80% పొగాకు వినియోగదారులు తక్కువ , మధ్య-ఆదాయ దేశాలలో నివసిస్తున్నారు, ఇక్కడ పొగాకు సంబంధిత అనారోగ్యం,మరణాల భారం ఎక్కువగా ఉంటుంది. అన్ని రకాల పొగాకులు ఆరోగ్యానికి హానికరం, సిగరెట్, ధూమపానం అనేది ప్రపంచవ్యాప్తంగా పొగాకు వాడకం యొక్క అత్యంత సాధారణ రూపం, అయితే వాటర్ పైప్ పొగాకు, పొగలేని పొగాకు వంటి ఇతర ఉ త్పత్తులు కూడా ఆరోగ్య ప్రమాదాలకు దోహదం చేస్తాయి. ఈ నేపథ్యంలో జిల్లాలో ఈ క్రింది కార్యకలాపాలు నిర్వహించడానికి ప్రణాళిక చేసి జిల్లా లోని అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులను ఆదేశించడం జరిగినది. జిల్లాలో సమన్వయ సమావేశాల నిర్వహణ, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం. పోలీసు శాఖతో సమన్వయంతో , (సిగరెట్ అండ్ అదర్ టొబాకో ప్రొడక్ట్ ఆక్ట్ ) 2003 అమలు కోసం ప్రత్యేక డ్రైవ్లు చేపట్టడం , సెక్షన్ 4 (బహిరంగ ప్రదేశాలలో ధూమపాన నిషేధం) మరియు సెక్షన్ 6 (విద్యా సంస్థ నుండి 100 గజాలలోపు అమ్మకాలను నిషేధించడం %e% పొగాకు ఉ త్పత్తులను అమ్మడం నిషేధం) 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు మరియు చట్టం యొక్క సెక్షన్ 7 (చట్టబద్ధమైన చిత్ర హెచ్చరికలు లేకుండా పొగాకు ఉ త్పత్తుల అమ్మకాలపై నిషేధం) చేయడం. పొగాకు ఉత్పత్తులపై హెచ్చరికలు పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాల గురించిన అవగాహనను గణనీయంగా పెంచుతాయి. పొగాకు మహమ్మారిని సమర్థవంతంగా పర్యవేక్షించడానికి పాలసీ అమలును తెలియజేయడానికి నిఘా చాలా కీలకం. పొగాకు పైన పన్నులు వేయడం అనేది అధికారదయమైనది ,అయితే వాటి అమలు ప్రపంచవ్యాప్తంగా మారుతూ ఉ ంటుంది. ఆరోగ్య విద్యా కార్యక్రమాలు, ప్రచారాలు,కమ్యూనిటీ ప్రోగ్రాం ద్వారా పొగాకు వాడకం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలను గురించి సమాచారాన్ని ప్రజలలోకి విరివిగా తీసుకెళ్లవలసిన ఆవశ్యకత చాలావుంది అని పేర్కొన్నారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ:- పొగాకు ఉత్పత్తులను మానివేయాలనుకునే పొగాకు వినియోగదారులకు కౌన్సెలింగ్, హెల్ప్ లైన్లు మరియు అవగాహన కార్యక్రమములు నిర్వహించాలని, అవగాహన పెంచడానికి, పొగాకు రహిత జీవనశైలిని ప్రోత్సహించడానికి పాఠశాలలు, కార్యాలయాలు, కమ్యూనిటీ సంస్థలతో కలిసి పని చేయాలని, పొగాకు రహిత భవిష్యత్తును సృష్టించడంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యులను చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రాంఆఫీసర్స్, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సారంగం, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆరోగ్య విద్య బోధకులు కెవి రాజు,పురుషోత్తం, శారద, ఆశ నోడల్ ఆఫీసర్ సక్కుబాయి,సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డిపిఎం నీలోహన, డిడిఎం సోమిత్,రాజ్ కుమార్, ఎల్డీ కంప్యూటర్ అరుణ్,మనోహర్, టీబీ కోఆర్డినేటర్ నీలిమ శ్వేత, అశోక్, అరుణ్, ప్రశాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

సాక్ష్యం
రాష్ట్రీయం STATE
హైదరాబాద్
ఆదివారం, 01 జూన్ 2025


## ఆర్మూర్ లో విత్తన దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్:
ఖరీఫ్ సీజన్ సమీపిస్తుండడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం ఆర్మూర్ పట్టణంలోని పలు విత్తన పురుగుమందుల దుకాణాలను అధికారులు తనిఖీ చేశారు.నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఆదేశాల మేరకు ఆర్మూర్ ఏసీబీ



ఆధ్వర్యంలో ఆర్మూర్ వ్యవసాయ అధికారి, ఎస్ హెచ్ ఓ లు కలిసి సంయుక్తంగా ఆర్మూర్ లో శ్రీ నారాయణ అండ్ బ్రదర్స్, ఆదిత్య సీడ్స్, బాలాజీ సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్, శ్రీనిధి ఏజెన్సీ సీడ్స్, శ్రీ వెంకటేశ్వర సీడ్స్, భాస్కరా ఏజెన్సీ,సుధా ఆగ్రో ఏజెన్సీ షాపులలో స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్, ఫర్టిలైజర్, పురుగుమందులనుపరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. గ్రామాలలో విడి గా విత్తనాలు, విక్రయించరాదని ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు, నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని వారు సూచించారు.

## పాలకుర్తి మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ కిరాణం, జనరల్ స్టోర్స్ ప్రారంభం

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్, మే 31:
జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ కిరాణం మరియు జనరల్



స్టోర్స్ శనివారం రోజున ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరై, షాప్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ.ఇలాంటి చిన్న, మధ్య తరహా వ్యాపారాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయి. స్థానికులకు నిత్యావసర వస్తువులు ఒకేచోట అందుబాటులో ఉండటం ఎంతో సౌలభ్యం కలిగిస్తుంది. మహిళలు సైతం ఇలా వ్యాపార రంగంలో ముందుకు రావడం శ్లాఘనీయం," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగన్నా, భార్గవ్, రమేష్, భాస్కర్, సీనియర్ నాయకులు, అంజన్న, ప్రాంత ప్రజలు, వ్యాపార యజమానులు, పలువురు ప్రముఖులు ఈ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. షాప్ యజమానులు ఝాన్సి రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుతూ, వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు సరసమైన ధరల్లో అందిస్తామని హామీ ఇచ్చారు.

## ఫెర్టిలైజర్ షాపులపై దాడులు

**పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారుల సంయుక్త దాడులు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 31 (సాక్ష్యం న్యూస్)
మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని పలు విత్తన దుకాణాలపై పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. శనివారం వారు మండల కేంద్రంలోని సూర్య తేజ



ఫెర్టిలైజర్ దుకాణంపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి బి వీరసింగ్, ఎస్సై సంతోష్ కుమార్లు మాట్లాడారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందియాలని కోరారు. రైతులకు పలు సూచనలు చేశారు.లైసెన్స్ ఉన్న దుకాణాలలోనే విత్తనాలు కొనుగోలు చేయాలని విత్తనాలు అవునో కాదు నిర్ధారించాలి. లూజ్ విత్తనాలు ఎవరు కూడా తీసుకోవద్దని హెచ్చరించారు. ప్రతి విత్తనానికి డీలర్ల వద్ద బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. విత్తన ప్యాకెట్లు కూడా పంట చివరి వరకు దాచుకోవాలని తెలిపారు. ఈ దారులలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి వీరా సింగ్,ఎస్సై సంతోష్ పాల్గొన్నారు.

# ఇప్పటివరకు మండలానికి ఎన్నో సేవలు అందించినా!

### ఇకముందు నియోజకవర్గానికి సేవలు అందిస్తా.!!

### మెదక్ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ.!!!

సాక్ష్యం న్యూస్, శివంపేట.
ఇప్పటివరకు శివంపేట మండలానికి ఎన్నో సేవలు అందించిన ఇక ముందు నియోజకవర్గానికి సేవలు అందిస్తా అని మెదక్ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు కల్లూరు హరికృష్ణ అన్నారు.శివ్వంపేట ఎంపీపీగా రెండుసార్లు ఉత్తమ సర్పంచ్ పని చేశారు. 2006 సంవత్సరంలో హరికృష్ణ తెలుగుదేశం పార్టీ నుంచి ఎదుల్లాపూర్ సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందారు. సర్పంచ్ గా ఎన్నికైన హరికృష్ణ తన రాజకీయ ఎదుగుదలకు ఇదే సరైన సమయం గా భావించి రాజకీయ వ్యూహంతో ముందుకు



గా రాష్ట్రపతితో నిర్మల్ పురస్కార్ అవార్డు వ్వంపేట తెలంగాణ రాష్ట్రంలోనే చతురత కలిగిన రాజకీయ నాయకుడిగా పేరు కల్లూరి హరికృష్ణ పేరు గడించారు. శివ్వంపేట మండల పరిధిలోని ఎదుల్లాపూర్ గ్రామానికి చెందిన కల్లూరి ముత్యాలు రాణెమ్మ దంపతులకు ద్వితీయ సంతానంగా కల్లూరి హరికృష్ణ 1979 జూన్ 1న నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానలో జన్మించారు. ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం శ్రీ బాలాజీ కాన్వెంట్ స్కూల్ శివ్వంపేట మండల కేంద్రంలో 1982 నుంచి 85 వరకు ఒకటవ తరగతి నుంచి మూడవ తరగతి వరకు చదువుకున్నారు. 1986 నుంచి 1993 వరకు తూప్రాన్ చిల్డ్రన్ స్కూల్ 4వ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకున్నారు. 1994 నుంచి 1996 వరకు హైదరాబాద్ నగరం ఎస్సార్ నగర్ లోని త్రివేణి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. 1997 నుంచి 1999 వరకు ఎస్సార్ నగర్ లోని విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ లో డిగ్రీ పూర్తి చేశారు. ఇదే సమయంలో తన రాజకీయ గురువు మదన్ రెడ్డి కి ప్రియా శిష్యుడుగా 1999 అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా నర్సాపూర్ నుంచి పోటీ చేసిన మదన్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. అదే ఎన్నికల్లో హరికృష్ణ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి అయిన మదన్ రెడ్డికి మద్దతుగా గ్రామాలలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అప్పటినుంచి 2003 సంవత్సరం వరకు మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా హరికృష్ణ సాగారు. అందులో భాగంగానే మండలంలో ఉన్న సర్పంచ్ లందరి చేత మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా హరికృష్ణను ఎన్నుకున్నారు. ఇదే సమయంలో జిల్లాలో కూడా తనదైన ముద్ర వేయడానికి హరికృష్ణ తనకు తానుగా గుర్తింపు తెచ్చుకోవడానికి జిల్లా సర్పంచుల ఫోరం కోశాధికారిగా ఎన్నికై పనిచేశారు. ఇదే సమయంలో తెలుగుదేశం పార్టీలో మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా రెండు పర్యాయాలు, జిల్లా కార్యదర్శిగా ఒక పర్యాయం కొనసాగారు. అయితే రాజకీయంగా రాణించాలంటే, చిత్తశుద్ధితో ప్రజాసేవ చేయాలంటే, రాజకీయంగా కేవలం సర్పంచ్ పదవీ సరిపోదని గ్రహించి, ఒకపక్క రాష్ట్రంలో కే. చంద్రశేఖర రావు నేతృత్వంలో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ మలీ దశ ఉద్యమం ఎగసిపడుతూ ఉధ్రుతలు ఊగుతుంది. ఇదే సమయంలో హరికృష్ణ తెలంగాణ ఉద్యమం పైపు ఆకర్షితులై 2010 హత్నూర మండలం దౌల్తాబాద్ లో చౌరస్తాలో ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ వచ్చిన కేసీఆర్ సమక్షంలో, హరికృష్ణ తన వెంట వచ్చిన 12 మంది తెలుగుదేశం సర్పంచులు, ఇద్దరు ఎంపిటిసిలతో టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇదే 2010 సంవత్సరంలో హరికృష్ణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆయన టిఆర్ఎస్ లో చేరిన తర్వాత శివంపేట మండలంలో క్షేత్రస్థాయి నుంచి తన అనుచర గణాలతో కలిసి గ్రామాలలో మహిళలను, రైతులను, యువజన సంఘాలను తెలంగాణ ఉద్యమ వైపు ఆకర్షితులను చేసి మండలంలో తెలంగాణ రాష్ట్ర సమితి బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దడంలో తనదైన పాత్ర పోషించారు. ఒకపక్క సర్పంచ్ గా పని చేస్తూనే, సొంత గ్రామం పై ఉన్న మక్కువతో ఎదుల్లాపూర్ గ్రామాన్ని కేవలం రెండు నెలల సమయంలో ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు, ప్రధాన కోడళ్ళల్లో చెత్త రింగులను ఏర్పాటు చేయించారు. ఎక్కడ కూడా మురికి కుపాలు, చెత్తాచెదారాలు, పెంట కుప్పలు లేకుండా ఎదుల్లాపూర్ ను ఒక అధునాతన గ్రామంగా, 100 శాతం సంపూర్ణ పారిశుధ్యంగా తన గ్రామాన్ని సుందరీకరించారు. హరికృష్ణ సేవలను గుర్తించిన కేంద్ర బృందం గ్రామంలో పర్యటించి ఉత్తమ గ్రామంగా ఎదుల్లాపూర్ ను ఎంపిక చేసి, 2008 సంవత్సరంలో అప్పటి భారత రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ చేతుల మీదుగా హరికృష్ణ నిర్మల్ గ్రామ పురస్కారం అవార్డు అందుకున్నారు. అదేవిధంగా 2009లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా శుభమా అవార్డు అందుకున్నారు. ఇదే సంవత్సరంలో అప్పటి మెదక్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సర్పంచ్ అవార్డును సైతం హరికృష్ణ సొంతం చేసుకున్నారు. 2011 నుంచి ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 2014 వరకు పనిచేశారు. ఇదే సంవత్సరంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో హరికృష్ణ మండల పరిధిలోని చిన్నగొట్టిముక్కల గ్రామం నుంచి టిఆర్ఎస్ ఎంపిటిసి అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. అయితే ఎన్నికల్లో హరికృష్ణ వ్యతిరేకంగా రాజకీయ శక్తుల ఏకీకరణ జరిగి ఆయనను రాజకీయంగా ఎదగకుండా చేసేందుకు కుయుక్తులు పన్ని, ఎన్నికల ఓడించేందుకు తన ఇంట్లో జరిగిన ఒక ఘటనను ప్రాదేశిక నియోజకవర్గం లోని ఓటర్లకు గుర్తు చేస్తూ ప్రత్యర్థులందరూ ఎదుల్లాపూర్, తిమ్మాపూర్, చిన్నగొట్టిముక్కల గ్రామాలలో విషప్రచారం గావించిన మూడు గ్రామాల ప్రజలందరూ హరికృష్ణ వైపు నిలబడి హరికృష్ణ బంపర్ మెజార్టీతో ఎంపీటీసీగా గెలిపించారు. ఈ దెబ్బతో హరికృష్ణ ద్విముఖ వ్యూహం ముందు ప్రత్యర్థులందరూ చిత్తు అయిపోయారు. ఇదే సమయంలో హరికృష్ణ అంకుటీత దీక్ష, రాజకీయ సంకల్పంతో ఎంపీపీ కావాలనే దృఢ నిర్ణయానికి వచ్చి టిఆర్ఎస్ తరఫున గెలుపొందిన ఎంపిటిసి లందరూ, ఒక్కరు మినహా మిగతా ఎంపీటీసీ లు అందరూ హరికృష్ణ వైపు అనుకూలంగా నిలబడి టిఆర్ఎస్ పార్టీలోనే గట్టి పోటీ ఎదురైనప్పటికీ, టీఆర్ఎస్ హైకమాండ్ పార్సిల్ ఉత్తర్వులను కూడా హరికృష్ణ దిక్కరించి, 8 మంది ఎంపిటిసిల మద్దతుతో తొలిసారిగా ఎంపీపీగా ఎన్నికయ్యారు. అయితే హరికృష్ణ ఎంపీపీగా ఎన్నికైనప్పటి నుంచి నిర్విరామంగా, జిల్లాస్థాయి అధికారులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, మరొపక్కా రాజకీయ ప్రత్యర్థులతో నెగ్గుకు వస్తూ, మండలంలో అనేక రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ, శివంపేట మండలాన్ని జిల్లాలోనే ఉత్తమ మండలంగా తీర్చిదిద్దారు. ఇదే పరిషత్ లో సైతం పని చేశారు. 2021 సంవత్సరంలో ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అయితే టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి సోదరుడైన హవేలీ ఘన్ పూర్ ఎంపీపీ నారాయణరెడ్డి పేరును సూచిస్తూ, సీల్డ్ కవర్ లో ఉత్తర్వులు పంపింది. ఇక్కడ కూడా హరికృష్ణ తన రాజకీయ చతురత ప్రదర్శించారు జిల్లాలో ఉన్న ఎంపీపీలందరూ హరికృష్ణనే, మా నాయకుడని, జిల్లా లోని ఎంపీపీ



సమయంలో మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు, అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో, తాసిల్దార్, ఇలా అందరినీ ఇప్పటికప్పుడు సమన్వయం చేస్తూ, మండలంలో ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు నిర్మింపజేశారు. గ్రామాలలో ఉన్న ఇనుప స్తంభాలను తొలగించి, సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయించారు. పాంబండలో దారికి అడ్డంగా ఉన్న బండను బ్లాస్ట్ చేయించి గ్రామానికి దారిని నిర్మించారు.
కొన్ని గ్రామాలకు అంతర్గత సీసీ, బీటీ రోడ్లు, అలాగే లింకు మెటల్ రోడ్లు సైతం అభివృద్ధి చేశారు. మరోపక్క రాజకీయంగా అప్పటి మంత్రి హరీష్ రావు ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటూ, హుజురాబాద్, కొడంగల్, నారాయణఖేడ్, మునుగోడు, స్టేషన్ ఘన్ పూర్ అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో, అలాగే జిహెచ్ఎంసి, సిద్ధిపేట మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జిగా పనిచేస్తూ, త్రిముఖ రాజకీయ వ్యూహంతో టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం రేయింబవండ్లు కష్టపడి చేస్తూ, వారిని గెలిపించడంలో కీలకంగా పనిచేశారు. 2019 మార్చిలో జరిగిన ఎన్నికల్లో మండల కేంద్రమైన శివంపేట నుంచి ఎంపీటీసీగా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొంది రెండవ పర్యాయం ఎంపీపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సమయంలో మండలాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా తీర్చిదిది, రాష్ట్రంలోనే ఉత్తమ ఎంపీపీగా, మంత్రి హరీష్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సభ్యుడిగా జిల్లా లందరూ ముక్తకంఠంతో ఎంపీపీల ఫోరం మెదక్ జిల్లా అధ్యక్షునిగా హరికృష్ణను ఎన్నుకున్నారు. 2023 సంవత్సరం ఫిబ్రవరి మాసంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షణలో జరిగిన జాతీయ సదస్సుకు తెలంగాణ రాష్ట్రం నుంచి హాజరై ఇక్కడి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను జాతీయ సదస్సులో సవివరంగా, వివరణలు ఇస్తూ, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మన్ననలు పొందారు. 2023 డిసెంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా హరికృష్ణ పోటీ చేసేందుకు, టికెట్ కోసం విశ్వ ప్రయత్నం చేశారు. కొన్ని కారణాలవల్ల హరికృష్ణకు పార్టీ టికెట్ రాకున్నా, ఆ ఎన్నికల్లో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం హరికృష్ణ చిత్తశుద్ధితో పనిచేసి తన ప్రతిభను కనబరిచారు. అయితే భవిష్యత్తులో తాను ఎమ్మెల్యేను అవుతానని అందుకు ప్రాణాళీక రచించుకొని హరికృష్ణ ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గ పునర్విభజనలో తూప్రాన్ గనుక నియోజవర్గ కేంద్రంగా ఏర్పడితే తూప్రాన్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు హరికృష్ణ ఇప్పటికే పావులు కదుపుతున్నారు. అందులో భాగంగానే ఆయన శివంపేట, వెల్దుర్తి, మాసాయిపేట, చేగుంట, తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో ఇప్పటినుంచే విస్తృతంగా పర్యటిస్తూ, అక్కడ ఏ కార్యక్రమం జరిగిన అందులో భాగస్వామి అవుతున్నారు. ఆయా మండలాల రాజకీయ నాయకులు, కార్యకర్తలతో మమేకం అవుతూ అందర్నీ కలుపుకొని ముందుకు సాగిపోతున్నారు.

## భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం, గ్రామసభల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు**

**వనమహోత్సవం నిర్వహణకు సిద్ధంగా ఉండాలి, జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే31 సాక్ష్యం న్యూస్:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం పై గ్రామ రెవెన్యూ సభలు, దరఖాస్తుల స్వీకరణ, నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, వనమహోత్సవం నిర్వహణకు సిద్ధంగా ఉండాలనీ, ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలకు ఏర్పాట్లు చేయాలని, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,అన్నారు శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో డిఎఫ్ఓ విశాల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్ కృష్ణవేణి,లతో కలిసి జిల్లాలోని తహసిల్దారులతో రెవెన్యూ గ్రామసభల నిర్వహణ, రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు, వన మహోత్సవం లక్ష్యాలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా రైతులకు, ప్రజలకు న్యాయమైన, వేగమైన, సేవలు అందించాలని, ఉద్దేశంతో ప్రభుత్వం జూన్ 3 తేదీ నుండి 20వ తేదీ వరకు రెవిన్యూ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, భూ సమస్యలు పరిష్కారానికి రైతులు తమ దరఖాస్తులను ఇవ్వాలని కోరారు, అందుకు రెవెన్యూ యంత్రాంగం



పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని , ప్రత్యేక హెల్ప్ డెస్క్, ఉద్యోగులను నియమించి దరఖాస్తు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు, దరఖాస్తు ఫారాలను ముందుగానే కేంద్రాలలో సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లో నిర్వహించే వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ హాజరు కానున్నట్లు తెలిపారు, ప్రోటోకాల్ ప్రకారం పక్కాగా అమలు చేయాలని, వేడుకలకు వచ్చే అతిథులు, ప్రజల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక ప్రసంగం సిద్ధం చేయాలని సూచించారు, ప్రాంగణంలో శానిటేషన్, సౌండ్ సిస్టం, సాంస్కృతిక కార్యక్రమాలు షామియానాలు, చైర్స్, త్రాగునీరు, స్నాక్స్, డెకరేషన్స్, తదితర అంశాలు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి వేడుకలు విజయవంతం చేయాలని తెలిపారు, జిల్లాలో వన మహోత్సవం నిర్వహణకు అన్ని విభాగాలు సిద్ధంగా ఉండాలని, జిల్లాకు కేటాయించిన లక్ష్యం 50. లక్షల 13 వేల, 500 కాగా అన్ని విభాగాల వారు ఈ లక్ష్యాలను వారికి కేటాయించిన ప్రకారం పక్కాగా పూర్తి చేయాలని తద్వారా జిల్లాను హరితవనంగా మార్చుటకు అందరూ కృషి చేయాలని సూచించారు, ఈ సమావేశాలలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు,డిపిఓ హరిప్రసాద్, డిఏఓ విజయనిర్మల, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిఈఓ రవీందర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి రాథోడ్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని విభాగాల జిల్లా అధికారులు, తహసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి దయచేసి దాతలు ఎవరైనా ఉంటే సహకరించండి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 31 (సాక్ష్యం న్యూస్)
ముదిరాజుల ఆత్మగౌరవం వారి కళ్ళలో ఆనందం నిండిన రోజు నేడు మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో గ్రామస్తులందరూ మరియు ముఖ్యంగా పెద్దమ్మ తల్లినీ కుల దైవంగా భావించే ముదిరాజ్ బిడ్డలందరూ కలసి పెద్దమ్మ తల్లి గుడి భూమి పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ముదిరాజ్ పెద్దలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలు గా గుండెపుడి గ్రామంలో గుడి కట్టాలి అని ఎంతో ఆశతో కోరికతో సంకల్పంతో ఉన్నారు ఒక మంచి పని చేద్దాం అంటే అన్ని ఊర్ల లాగానే గుండెపుడి గ్రామంలో కూడా కొంతమంది కట్టుదాం అంటే మరి కొంతమంది వద్దు అనేవారు ఎట్టకేలకు ఇప్పుడు అందరంగా ఏకతాటిపైకి వచ్చి ముదిరాజుల కులదైవం అయినటువంటి పెద్దమ్మ తల్లి గుడి కట్టడానికి అన్ని విధాల సహాయ



సహకారాలు అందిస్తాం ఎట్టి పరిస్థితిలోనూ కట్టాలి అని అండగా ఉంటామని ముందుకు రావడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ జనాభా కలిగిన ముదిరాజులు అదేవిధంగా గుండెపుడి గ్రామంలో కూడా అధిక సంఖ్యలో ఉన్నారు ఇంత జనం కలిగి కూడా గ్రామంలో మనకంటూ ప్రత్యేక గుర్తింపు లేదు అని ఇన్ని రోజులు బాధపడ్డారు నేడు ఆ బాధను తుడిచేసే రోజు వచ్చింది గుడికి సంబంధించి కట్టడానికి దాదాపుగా 15 లక్షల దాకా ఖర్చవుతుంది కాబట్టి దాతలు కూడా ఎవరైనా ముందుకు వచ్చి ఈ గుడికి సహాయ సహకారాలు అందించాలని ముదిరాజ్ పెద్దలు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో గుండెపుడి గ్రామ అన్ని పార్టీల నాయకులు ముదిరాజ్ కుల పెద్దలు సభ్యులు పాల్గొన్నారు

## 15 రోజుల పాటు రెండు పూటలా రేషన్ పంపిణీ

### పకడ్బందీగా రేషన్ దుకాణాల నిర్వహణ
### డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడి

అమరావతి,మే31(సాక్ష్యం): చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీని ప్రతిష్టాత్మకంగా చేస్తున్నామని... ఇకపై నెలలో 15 రోజులపాటు రెండు పూటల అందజేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా డిప్యూటీ- సీఎంవో కార్యాలయం ట్వీట్ చేసింది. జగన్ ప్రభుత్వంలో పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకుల చౌక ధరల దుకాణాలను మూసేసి, ఇంటింటికీ అందిస్తాం అంటూ గొప్పలు చెప్పారు కానీ



ఆచరించలేదని మండిపడ్డారు. రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేసి, ఇంటింటికీ ఇవ్వడం మానేసి నెలలో ఒకటి నుంచి రెండు రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇచ్చారని పేర్కొన్నారు. ఎంతోమంది పేదలకు ఆ సరుకులు అందక ఇబ్బందులుపడ్డారని పవన్ కల్యాణ్ తెలిపారు. ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకొని, చిరుద్యోగాలకి సెలవు పెట్టుకోవాల్సి వచ్చేదని వెల్లడించారు. మిగిలిన రేషన్ బియ్యం, సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపిందని వివరించారు. వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని తమ ప్రభుత్వం కాకినాడ, విశాఖపట్నం పోర్టుల్లో పట్టుకుందని గుర్తుచేశారు పవన్ కల్యాణ్. రేషన్ సరఫరాలో అక్రమాలను అరికట్టేందుకు, ప్రతీ పేద కుటుంబానికి రేషన్ సరుకులు అందించేందుకు ఇకపై ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు.. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు.. అలాగే సాయంత్రం 4గంటల నుంచి 8 గంటల వరకు రేషన్ డీలర్ల దుకాణాల వద్ద అందజేస్తామని తెలిపారు. దీని ద్వారా రద్దీని తగ్గించడమే కాకుండా, ప్రతీ ఒక్క కుటు-ంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని వెల్లడించారు. ఈ సదుపాయాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జనరంజకంగా అమలవుతుందని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు.

## తిరుమలలో మళ్లీ వైకాపా కుట్రలు: లోకేశ్

అమరావతి,మే31(సాక్ష్యం): కలియుగ ప్రత్యక్షదైవం వెంకటేశ్వరస్వామి సన్నిధిలో మళ్లీ వైకాపా కుట్రలు మొదలయ్యాయని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. నిన్న తిరుమల దర్శన కంపార్ట్‌మెంట్‌లో నిరసన వ్యక్తం చేసింది కాకినాడ రూరల్ తిమ్మాపురానికి చెందిన వైకాపా నేత బద్దిలి అచ్చారావు అని తెలిపారు. పథకం ప్రకారం అతడితో వైకాపా పేటీ-ఎం బ్యాచ్ డ్రామా ఆడించి.. వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు నేతృత్వంలోని పాలకమండలి తిరుమలలో భక్తుల సౌకర్యాలకు పెద్దపీట వేస్తూ నిరంతరం సేవలు అందిస్తోందని వెల్లడించారు. పవిత్ర తిరుమలపై తప్పుడు ప్రచారం చేసేవారు ఎంతటి వారైనా కఠిన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఫేక్.. రియల్ అంటూ ఘటనపై లోకేశ్ వీడియో విడుదల చేశారు.

## లైంగిక వేధింపులతో బాలిక ఆత్మహత్యాయత్నం

### పరామర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ శైలజ

మచిలీపట్నం,మే31(సాక్ష్యం): 70 ఏళ్ల వృద్ధ ఉపాధ్యాయుడు ఓ మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. శారీరకంగా తనకు సహకరించాలంటూ ఆ ఉపాధ్యాయుడు బాలికపై ఒత్తిడి తెచ్చాడు. ఆయన వేధింపులు తాళలేక బాలిక ఆత్మహత్యాయత్నం చేసింది. తల్లిదండ్రులు సరైన సమయంలో గుర్తించటంతో.. ప్రాణాలతో బయటపడింది. ఇక, ఈ ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ శైలజ రాయపాటి స్పందించారు. లైంగిక వేధింపులకు గురైన బాలిక కుటుంబానికి ఫోన్ చేసి పరామర్శించారు. బాధిత బాలికతో వీడియో కాల్లో మాట్లాడి ధైర్యం నింపారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నిందితులు ఎంతటి వారైనా సరే తప్పని సరిగా శిక్షపడేలా చేస్తానని శైలజ రాయపాటి బాలిక కుటు-ంబానికి హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఇటువంటి దురాగతాలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ఐపిఎస్ అధికారి పిఎస్సార్‌కు అస్వస్థత

విజయవాడ,మే31(సాక్ష్యం): ఏపీపీఎస్సీలో అవకతవకల కేసులో అరెస్టు అయిన సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులు అస్వస్థతతకు గురైనట్లు తెలిసింది. జిల్లా జైలులో రిమాండ్ ఖైదీ గా ఉన్న సీఎస్సార్‌కు ఉదయం బిపీ హెచ్చు తగ్గులు రావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎకో తీయించడంతో గుండె సంబంధిత ఇబ్బంది ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. గుండె జబ్బులకు సంబంధించి స్పెషల్ వార్డులో పీఎస్సార్ ఆంజనేయులును ఉంచారు. ప్రస్తుతం వైద్య సేవలు కొనసాగిస్తున్నారు.కాగా.. గ్రూప్-1 మెయిన్స్ జవాబపత్రాల మూల్యాంకన కుంభకోణం కేసు విచారణలో ఆశ్చర్యకరమైన వాస్తవాలు బయటపడిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో విజయవాడలోని సూర్యారావుపేట పోలీసు స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఆర్ఐలో సీనియర్ ఐపీఎస్ పీఎస్సార్ ఆంజనేయులును ఏ1గా, క్యామ్‌సైన్ సంస్థ డైరెక్టర్ మధుసూదన్ ఎ2గా చేర్చారు. ఇటీవలకస్టడీకి తీసుకుని విచారించారు. నిబంధనలకు పూర్తి విరుద్ధంగా కొటేషన్ విధానంలో మూల్యాంకన బాధ్యతలను పొందిన క్యామ్‌సైన్ సంస్థ అవకతవకలకు పాల్పడినట్లు- పోలీసుల విచారణలో ప్రాథమికంగా రుజువైంది. గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనం విషయంలో పీఎస్సార్ ఆంజనేయులు చెప్పినట్లే నడుచుకున్నానని, నిబంధనలకు విరుద్ధంగా చేయకూడదని చెప్పినా ఆయన వినలేదని ఏపీపీఎస్సీ కాన్ఫిడెన్షియల్ విభాగం సహాయ కార్యదర్శి వెంకట సుబ్బయ్య ఇప్పటికే విచారణలో వెల్లడించారు.

## టిడిపి కార్యాలయంపై దాడి కేసు

### సిఐడి విచారణకు హాజరైన ఆర్కె

గుంటూరు,మే31(సాక్ష్యం): వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సీఐడీ విచారణ ముగిసింది.. రెండు గంటలపాటు- సీఐడీ అధికారులు ఆర్కేను విచారించారు.వైసీపీ నేత ఆళ్ల రామకృష్ణారెడ్డి గుంటూరు సీఐడీ కార్యాలయానికి వెళ్లారు. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి అంశంలో సీఐడీ విచారణకి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. టీ-డీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులో తనకు నోటీ-సు ఇచ్చారని తెలిపారు. నోటీసు ఇవ్వడంతో తాను విచారణకు హాజరయ్యానని చెప్పారు. తాను ఆ రోజు లేనని... దాడి జరిగిన అంశం నాకు తెలియదని అని విచారణలో చెప్పానన్నారు. నాకు నోటీ-స్ ఇవ్వడమే దారుణం. 2021లో జరిగిన అంశంపై పోలీసులు విచారణ చేశారు. అదే దర్యాప్తులో కొత్తగా నోటీ-సులు ఇవ్వడం దారుణం. నారా లోకేష్ పై నేను గెలిచాను కాబట్టే తప్పుడు కేసులు పెడుతున్నట్లు- అనిపిస్తుంది. రాజకీయ కక్షయతోనే నన్ను ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. అనేక కేసుల్లో నన్ను ఇరికించాలని చూశారు ఎక్కడ ఏది కనిపించలేదు. నేను కేసులో ఉన్నట్లు- ఎలాంటి ఆధారాలు లేవు. ఎవరు నా పేరుని చెప్పి కూడా ఉండరు. సీసీటీ-వీ ఫుటేజ్ లో ఎక్కడ నేను లేను. ఛార్జ్ షీట్ వేసే ముందు కావాలని నా పేరుని ఈ కేసులో చేర్చారని ఆళ్ల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.

# పేదల సంక్షేమమే కూటమి లక్ష్యం

- సకాలంలో పెన్షన్లు ఇచ్చి ఆదుకుంటున్నాం
- దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపిలోనే పెన్షన్లు
- జూన్ 1 నుంచి రేషన్ షాపుల్లో సరుకులు
- గత ప్రభుత్వంలో అనేక అవతకతవకలు
- కోనసీమ పర్యటనలో సిఎం చంద్రబాబు

కోనసీమ,మే 31(సాక్ష్యం): కూటమి ప్రభుత్వం పేదల పక్షమని, తమ లక్ష్యం వారిని ఆదుకోవడమేనని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పేదలను ఆదుకునేందుకు వీలుగు పెన్షన్ మొత్తాన్నిపెంచడమే గాకుండా సకాలంలో అందిస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడా ఇలాంటి సౌకర్యం లేదన్నారు. కోనసీమజిల్లాలోని చెయ్యేరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం పర్యటించారు. కాట్రేనికోన మండంలం చెయ్యేరులో లబ్దిదారులకు సీఎం పెన్షన్లను పంపిణీ చేశారు. అనంతరం ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఒక రోజు ముందుగానే రాష్ట్రంలో పెన్షన్లు పంపిణీ చేశామని.. ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లోనే పెన్షన్లు ఇస్తున్నామని అన్నారు. ఇదీ.. పేదల కోసం ప్రభుత్వం పనిచేసే తీరు అని చెప్పుకొచ్చారు. హామీ ఇచ్చిన ప్రకారం అధికారంలోకి రాగానే పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామని అన్నారు. 64 లక్షల మందికి ప్రతినెల 1వ తేదీనే పెన్షన్లు అందిస్తున్నామన్నారు.రాష్ట్రంలో ఇప్పటికే



90 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి అయినట్లు వెల్లడించారు. త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. రేషన్ వాహనాల పేరుతో అరాచకం చేశారని మండిపడ్డ సీఎం.. జూన్ 1నుంచి రేషన్ షాపుల్లో బియ్యం సరఫరా చేయనున్నట్లు- తెలిపారు. పేరుకు మాత్రమే డోర్ డెలివరీ అని.. ఆ బియ్యాన్ని అక్కడే తీసుకుని కాకినాడ పోర్టుకి ఎగుమతి చేశారని ఆరోపించారు.గత ప్రభుత్వంలో మాఫియా చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రానికి నేర చరితులు వచ్చారని.. దానికి రాజకీయ ముసుగు తొడిగారని వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక ఉగ్రవాదులు సమాజాన్ని అతలాకుతలం చేయాలని అనుకుంటున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం పేదలకు కనీవినీ ఎరుగని రీతిలో సహాయం చేసిందన్నారు. రూ.34 వేల కోట్లు- పింఛన్ల కోసం ఇచ్చామని తెలిపారు. దేశంలో ఎక్కడా తమ ప్రభుత్వం ఇచ్చినట్లు- పెన్షన్లు ఇవ్వడం లేదని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పేదల కోసం ఆలోచించాలన్నారు. భగవంతుడు కనికరిస్తే భవిష్యత్తులో పింఛన్లు పెంచుతామని ప్రకటించారు. గత వైసీపీ ప్రభుత్వం వితంతు పింఛన్లు ఇవ్వలేదని.. తాము వచ్చాక 71,380 మందికి పెన్షన్ ఇచ్చామన్నారు. ధనిక రాష్ట్రం మహారాష్ట్రలో పెన్షన్ రూ. 1000, తెలంగాణలో రూ.2500 మాత్రమే పింఛన్లు ఇస్తున్నారన్నారు. అధిక పెన్షన్ ఇచ్చే ఏ-కై-క రాష్ట్రం ఏపీ అని తెలిపారు. 3 నెలల పెన్షన్ ఒకేసారి తీసుకునే అవకాశం ఇచ్చామన్నారు. మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 5 లక్షల మంది వర్క్ ఫ్రమ్ హోమ్ కింద ఉద్యోగం చేస్తున్నారని తెలిపారు. ఉచిత సిలెండర్ల కోసం నాలుగు నెలలకోసారి అకౌంట్‌లో డబ్బులు జమ అవుతున్నాయన్నారు. రూ.1200 కోట్లతో రాష్ట్రంలో రోడ్లు రిపేర్ చేశామన్నారు. 203 అన్నా క్యాంటీ-న్లో భోజనం అందిస్తున్నామన్నారు. రూ.1674 కోట్లు- పాత ధాన్యం బకాయిలు చెల్లించామని తెలిపారు.

నియోజకవర్గంలో 10 వేల సోలార్ కనెక్షన్లు ఏర్పాటు- చేయకపోతే ఎమ్మెల్యే పవర్ కట్ చేస్తామని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ చాలా ప్రమాదకరమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో విచ్చల విడిగా లభ్యమయ్యాయని మండిపడ్డారు. శాటిలైట్ డ్రోన్స్ ద్వారా గంజాయి నిర్మూలన చేస్తున్నామన్నారు. స్కూళ్లు తెరిచేలోగా ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని మరోసారి స్పష్టం చేశారు. దేశంలో దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గిపోయిందని.. రాష్ట్రంలో జనాభా పెరగాలన్నారు.

జూన్ నుంచి అన్నదాత సుఖీభవ అమలు చేయనున్నట్లు- తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలులోకి తీసుకురానున్నట్లు- చెప్పారు. కడప మహానాడులో తన జీవితంలో చూడని స్పందన చూశానని అన్నారు. ఎప్పటికీ ఈ ప్రభుత్వాన్ని నిలబెట్టు-కునే బాధ్యత ప్రజలదే అని చెప్పారు. మరో రెండు నెలల్లో అన్ని ప్రభుత్వ సేవలు వాట్సాప్ గవర్నెన్స్‌లో అందుబాటులోకి వస్తాయన్నారు.

కోనసీమలో 1996 తుఫాన్ బీభత్స రోజులను గుర్తు చేసుకున్న సీఎం.. నాడు తాను స్వయంగా చేపట్టిన సహాయక చర్యల గురించి వివరించారు. అందరికీ సామాజిక న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ చేస్తామని.. భవిష్యత్తులో జిల్లాల స్థాయిలోనూ రిజర్వేషన్లు ఉంటాయన్నారు. రాజకీయాలు చేస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోనని హెచ్చరించారు. బాబాయి హత్యలోనూ రాజకీయం చేశారని... ఇప్పుడు కూడా అలాగే చేయాలని అనుకుంటు-న్నారని మండిపడ్డారు.

టీ-టీ-డీలో అరాచకాలు చేస్తూ ప్రభుత్వం ఫెయిల్ అయిందని చెప్పాలని చూశారని.. -టె-క్నాలజీ వాడి తప్పులు బయటకు తీస్తామని వార్నింగ్ ఇచ్చారు. రాయలసీమలో ఎన్నికలు వస్తే బాంబులు అడిగేవారని.. ఇప్పుడు ముఠాలు లేవన్నారు. కోనసీమలో అంబేద్కర్ విగ్రహాలను దెబ్బ తీస్తూ.. విగ్రహాల రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కోనసీమ అనంతపురం కంటే వెనుకబడిపోయిందని అన్నారు.

## టెన్త్ పరీక్షల నిర్వహణలో చంద్రబాబు,లోకేష్ పెయిల్

- పేపర్లను కూడా సక్రమంగా దిద్దించలేని అసమర్థులు
- మీ వల్ల ఎందరో విద్యార్థులు, తల్లిదండ్రులకు క్షోభ
- ఎక్స్ వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించిన జగన్

అమరావతి,మే31(సాక్ష్యం): టెన్త్ పరీక్షల నిర్వహణలో సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ పూర్తిగా ఫెయిల్ అయ్యారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆరోపించారు. మీ పాలనలో విద్యారంగం భ్రష్టు పట్టిపోయిందని పేర్కొన్నారు. మీ అవివేక, అనాలోచిత, పరిణితిలేని నిర్ణయాలతో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కష్టాలే ఎదురవుతున్నాయని అన్నారు. 10వ తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకనాన్ని కూడా సరిగ్గా నిర్వహించలేని దుస్థితిలో ఉన్నారని తీవ్రంగా విమర్శించారు.. మీరు మిగతా వ్యవస్థలను ఇంకా ఎంత ఘోరంగా నడుపుతున్నారో అర్థం అవుతోందని స్పష్టం చేశారు. 6.14 లక్షల మంది రాత్రీపగలూ కష్టపడి చదివి పరీక్షలు రాస్తే, జవాబు పత్రాలను సరిగ్గా దిద్ది, పారదర్శకంగా ఫలితాలు వెల్లడించలేక పోయారని దుయ్యబట్టారు.. మీరు ఘోరంగా విఫలమై విద్యార్థులను, వారి తల్లిదండ్రులను క్షోభకు గురిచేశారని మండిపడ్డారు. ప్రతి స్టూడెంట్ కూడా తన మార్కుల జాబితాపై అనుమానాలు వ్యక్తం చేసే పరిస్థితిని తీసుకు వచ్చారని.. మీరు చేసిన తప్పులు కారణంగా ట్రిపుల్ ఐటీ, గురుకుల జూనియర్ కాలేజీలు సహా ఇతరత్రా అడ్మిషన్లలో విద్యార్థులు అన్యాయమైపోయిన ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ లో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పోస్ట్ చేశారు.. క్లాసులు, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు, 3వ తరగతి నుంచే సబ్జెక్టుల వారీగా బోధన ఇలా ప్రతి మంచి కార్యక్రమాన్ని కక్షగట్టి నీరుగార్చారు. తల్లులను ప్రోత్సహిస్తూ ఇచ్చే అమ్మ ఒడిని రద్దుచేశారు. పరీక్షలు నిర్వహణ,



'చంద్రబాబు గారూ దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? అసలు పరీక్షల నిర్వహణ సమయంలోనే మీ బేలతనం బయటపడింది. ప్రశ్నపత్రాలు లీకేజీ అయ్యాయి. అయినాసరే తప్పులను సరిదిద్దుకోకపోవడం మీ అసమర్థతకు నిదర్శనం కాదా? రాష్ట్రంలో చదివే ప్రతి విద్యార్థి ప్రపంచస్థాయిలో పోటీ-ని ఎదుర్కొనేలా తీసుకొచ్చిన అనేక సంస్కరణలను వచ్చీరాగానే దెబ్బతీశారు. స్కూళ్లలో నాడు-నేడు, గోరుముద్ద, ఇంగ్లీషు మీడియం, సీబీఎస్ఈ నుంచి ఐబీ వరకూ ప్రయాణం, 3వ తరగతి నుంచే టోఫెల్ ఫలితాల వెల్లడిలోనూ విఫలమవుతున్నారు. మీరు చేసిన తప్పుల వల్ల విద్యార్థులు బలైపోవడానికి వీల్లేదు. ఎలాంటి ఫీజు లేకుండా కోరిన ప్రతి విద్యార్థి జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయండి. తుది ఫలితాలు వచ్చేంతవరకూ -టె-న్త్ మార్క్స్ ప్రాతిపదికగా చేస్తున్న అడ్మిషన్లను కొన్నిరోజులపాటు- నిలిపివేయండి. తప్పులకు బాధ్యులైన విద్యాశాఖ మంత్రి లోకేష్‌తో మొదలు అందరిపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నానని జగన్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## వైఎస్ విగ్రహాలకు టిడిపి జెండాలు

### మహానాడులో జగన్ నామ స్మరణ తప్ప మరోటి ఉందా
### అధికార అహంతో విర్రవీగితే అనుభవించక తప్పదు
### వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సతీష్ కుమార్ రెడ్డి

కడప,మే31(సాక్ష్యం): దివంగత నేత వైయస్సార్ కడప జిల్లాకు సేవచేసి అభివృద్ధి పథంలో నడిపించారని వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. అటువంటి మహనీయుడు విగ్రహాలకు టీడీపీ జెండాలు కట్టడం సమంజసమా? అని ప్రశ్నించారు. సున్నితంగా ఇది తప్పు అని పోలీసులకు అవినాష్ రెడ్డి ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని ఆరోపించారు. దీంతో అక్కడి ప్రజలు ఆ జెండాలను పక్కన పెట్టారని తెలిపారు. ఆ తర్వాత పోలీసులు వ్యవహరించిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. అసలు ఏమాత్రం సంబంధం లేని వ్యక్తులపై కేసులు పెట్టి ఇష్టారీతిన కొట్టారని ఆరోపించారు. ఆ పోలీసులకు టీ-డీపీ నాయకులు జీతాలు ఇస్తున్నారా? అని ప్రశ్నించారు. తాము అతన్ని పోలీసుగా కాకుండా రౌడీగా పరిగణిస్తామన్నారు. మీ పరిధి దాటి మీరు రౌడీగా ప్రవర్తిస్తే మేము సహించాలా..? అని ప్రశ్నించారు. తాజాగా కడపలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తప్పు చేసిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. మొన్న యువకులను నడిరోడ్డుపై ఇష్టారీతిన కొట్టారు. కొందరు అధికారులు ఇలాంటి కార్యక్రమాలు చేస్తే సహించేది లేదు. రేపు వైఎస్సార్సీపీ గెలిచాక ఏదైనా జరిగితే బాధ్యత ఎవరిది..? మహానాడులో వైఎస్సార్సీపీ వాళ్లకు తడిసిపోతుంది అంటు-న్నారు. మాకు కాదు తడిసిపోయేది..మీ కార్యకర్తలకు తడిసిపోతుంది. రేపు ప్రభుత్వం మారి పోతే నువ్వు సింగపూర్ పారిపోతారు. మీరు మగాళ్ళైతే రేపు మీరు అధికారం కోల్పోయిన తర్వాత రాష్ట్రంలో ఉండండి. రేపు మీ టీడీపీ వారి ప్రాణాలకు మీరు రక్షణగా ఉంటారా..? ఇది తప్పు అని చెప్పాల్సిన చంద్రబాబు కూడా వైఎస్సార్సీపీ వారికి ఏ పథకం ఇవ్వొద్దు అంటున్నారు. మీరు తెస్తున్న ఈ సంస్కృతి రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందని ప్రశ్నించారు. నువ్వు అధికారంలో ఉన్నావు కాబట్టి వస్తారు.. అది బలుపు కాదు వాపు. నువ్వు కడపలో పెట్టీ- మాట్లాడాలంటే నువ్వు రద్దు చేసిన మెడికల్ సీట్ల గురించి చెప్పాలి. మెడికల్ కాలేజ్ లను ప్రైవేట్ పరం చేసి ప్రజల నెత్తిన భారం వేస్తున్నావని ఆయన వ్యాఖ్యానించారు. ఏంటి తడిసిపోయేది లోకేష్... ఏమి చేయగలవ్.. అరెస్ట్ చేయించి కొట్టిస్తావు అంతేగా.. ఆ తర్వాత నీ పరిస్థితి ఎంతో ఆలోచించుకో..నీ కార్యకర్తల పరిస్థితి ఏంటో గుర్తు చేసుకో.. మీరు, ఎమ్మెల్యేలు చేస్తున్న దోపిడీ నుంచి మీరు తప్పించుకునే అవకాశమే లేదు. మీరు భయపడితే ఇక్కడ ఎవరు భయపడరు.. ఈ ఏడాది కాలంలో నువ్వు చేసింది పింఛన్ పెంపు మాత్రమే. అదీ ఇప్పటి వరకు ఒక్క కొత్త పింఛను ఇవ్వలేదు. గ్యాస్ లబ్ది ఏ ఊరికి వెళ్ళినా అడుగుదాం.. సగానికి పైగా అందలేదు. నువ్వు ఎంతమందిని జైల్లో వేయగలవు లోకేష్..?ఎన్టీఆర్ కంటే మహానాడులో జగన్ నామ స్మరణ మాత్రమే చేశారని సతీష్ ఘాటు-వ్యాఖ్యలు చేశారు.

## ఉద్దేశ్యపూర్వకంగానే వంశీని జైలులో పెట్టారు

### ఆరోగ్యం క్షీణించేలా చేస్తున్న తీరు దారుణం
### ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది: పేర్ని

మచిలీపట్నం,మే31(సాక్ష్యం): గడిచిన 115 రోజులుగా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని ఉద్దేశ్యపూర్వకంగా జైలులో ఉంచారని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. ఎలాగైనా ఆయన్ని ఇబ్బందులు పెట్టాలని కక్షయ సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.. కృష్ణా జిల్లా వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించిన పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. ఒక కేసులో బెయిలు వస్తుందంటే మరో కొత్త కేసు నమోదు చేస్తున్నారన్నారు.. కేసు మీద కేసు అంటూ తప్పుడు కేసులు పెడుతున్నారని.. వంశీ విషయంలో దేవుడు ఉన్నాడు.. న్యాయస్థానాల్లో అంతిమంగా న్యాయం గెలుస్తుందనే నమ్మకంతో ఉన్నామన్నారు. చివరికి కూటమి ప్రభుత్వం దిగజారి మానవత్వం కూడా మరచి ఆరోగ్యాన్ని క్షీణింప జేయాలని దుర్బుద్ధితో ఇంత తతంగం నడుపుతున్నారని విమర్శించారు.. గతంలో చంద్రబాబు జైలుకు వెళ్లగానే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి.. అచ్చెన్నాయుడు పైల్స్ వస్తాయి.. వంశీ విషయంలో మాత్రం కోర్టుల నుంచి అనుమతులు తెచ్చుకోవాల్సి వచ్చిందని తీవ్రంగా విమర్శలు గుప్పించారు.. ఏదో రకంగా బలి చేయాలని కష్టడీల మీద కష్టడీలకు తీసుకుంటు-న్నారన్నారు.. ఆయన పరిస్థితి విషమించి కింద పడిపోయినా ఆరోగ్యం బాగానే ఉందని అని సర్టిఫికెట్ తీసుకుంటు-న్నారని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు.. 'అచ్చెన్నాయుడు మాత్రం పైల్స్ కోసం రమేష్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటారు.. చంద్రబాబు బాగాలేదని బెయిల్ తెచ్చుకుని బయటకు వచ్చి ఒక్కరోజు కూడా ఆస్పత్రికి వెళ్లి చికిత్స తీసుకోలేదు.. బయటకు వచ్చాక రాజకీయాలు మానలేదు.. చంద్రబాబు నాయుడు, లోకేష్ నాయుడు యముడి పాత్రలో ఉంటే సతీ సావిత్రి పాత్రలో వంశీ భార్య పోరాటం చేస్తుంది.. ఈ తప్పుడు



కేసుల్లో మహా అయితే ఇంకొక పది రోజులు జైలులో పెట్టగలరు.. వంశీ బయటకు వస్తాడు.. గన్నవరం నుంచే తన పోరాటాన్ని చేస్తాడు.. గన్నవరం వచ్చి కార్యకర్తలకు ధైర్యం చెప్పాలని వచ్చాం.. ఇక్కడి కార్యకర్తలు మాత్రం వంశీ అండగా ఉండే పరిస్థితి ఇక్కడ కనిపిస్తుంది.. అరచేతిలో వైకుంఠం చూపించిన చంద్రబాబు ప్రజలను దగా చేశారు.. నాడు ఎన్టీఆర్ కు ఎలా వెన్నుపోటు- పొడిచారో మోసపు హామీలతో ఏపీ ప్రజలను మోసం చేస్తున్నారు.. ప్రజలకు ఒక్క హామీ కూడా నెరవేర్చిండా రాజకీయాలు చేస్తున్నారు.. ఇలాంటి పాలకులను ఎన్నుకోవటం రాష్ట్ర ప్రజల దురదృష్టం.. గన్నవరం లోనే మిన్నగా వెన్నుపోటు- కార్యక్రమం చేస్తాం.. ప్రభుత్వ ఆస్పత్రిలో ఇచ్చినవి మొత్తం తప్పుడు రిపోర్టులు అని అర్థమైంది..' అని మాజీ మంత్రి వ్యాఖ్యానించారు.ధర్మంగా వైద్యం చేయాల్సిన వైద్యులు తప్పుడు రిపోర్టులు ఇచ్చారని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు.. హైకోర్టు న్యాయస్థానం వల్లే ఆయన ప్రాణాలతో బయటకు రాగలిగే పరిస్థితి.. 5న ఆయుష్ ఆస్పత్రి న్యాయస్థానానికి హెల్త్ బులెటిన్ ఇస్తుందన్నారు.. వంశీని కుట్రలు, కుతంత్రాలతో తుదముట్టించేందుకు చంద్రబాబు, లోకేష్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.. వంశీనే గన్నవరం ఇంచార్జ్ గా ఉంటారని.. లోకేష్ మీ రెడ్ బుక్ మడిచి ఎక్కడైనా పెట్టు-కోవాలన్నారు.. మీకు చేతనైన పని చేసుకో.. ఇంతకన్నా మమ్మల్ని ఏం చేస్తామని చెప్పారు.. వైసీపీ నేతల్ని జైలులో పెట్టించి మీరు సాధించేది ఏదీ లేదని.. కనీసం వైసీపీ కార్యకర్తల కళ్ళల్లో భయం చూడగలిగారా? అని ప్రశ్నించారు.. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక తిరుమల వెంకన్న సహా అందరికీ కష్టాలు మొదలయ్యాయని.. ఏపీలో దేవుడి ఆస్తులు వల్ల పార్టీ నేతలకు పప్పుబెల్లాల్లా పంచుతున్నారన్నారు.. 10 తరగతి మూల్యాంకనం ఆ శాఖ మంత్రి పనితీరుకు నిదర్శనమని.. ఆయన చేతకాని తనం వల్ల ముక్కు పచ్చలారని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

## నటుడు శ్రీకాంత్‌కు ప్రైవేటుగా పూజలు చేసిన ఫలితం

### శ్రీకాళహస్తి ఆలయ వేద పండితుడి సస్పెన్షన్

తిరుపతి,మే 31(సాక్ష్యం): ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి ఆలయ వేద పండితుడిపై సస్పెన్షన్ వేటు పడింది. సినీ నటుడు శ్రీకాంత్ కుటుంబానికి ప్రైవేటుగా నవగ్రహ శాంతి పూజలు నిర్వహించిన వ్యవహారంపై శ్రీకాళహస్తి ఆలయ అర్చకుడిపై ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణం సన్నిధి వీధిలోని రాఘవేంద్ర స్వామి మఠంలో ఈనెల 29న గురువారం హీరో శ్రీకాంత్ కుటుంబం నవగ్రహ శాంతి పూజలు చేయించుకున్నారు. ముక్కంటి ఆలయంలో పనిచేసే కొందరు అర్చకులు, వేద పండితులు శ్రీకాంత్‌కు ప్రైవేటుగా పూజలు నిర్వహించారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అయితే శ్రీకాళహస్తి ఆలయంలో పనిచేసే ఓ అర్చకుడు పూజలు నిర్వహించడంతో అనేక విమర్శలు వెల్లువెత్తాయి. శ్రీకాళహస్తి ఆలయ అర్చకులు బయట ఎక్కడా కూడా ఇలాంటి పూజలు చేయకూడదు అనే నిబంధనలు ఉన్నాయి. ఏ ఆలయంలో అయినా కూడా ఆ ఆలయానికే పనిచేయాలని.. అలా కాకుండా ప్రైవేటుగా ఇలాంటి పూజలు చేసినప్పుడు సదరు అర్చకులపై దేవాదాయ శాఖ చట్టం ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో శ్రీకాంత్ ఫ్యామిలీకి శ్రీకాళహస్తి అర్చకుడు ప్రత్యేకంగా పూజలు చేసిన అంశంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తడం దేవస్థానం ఈవో బాపిరెడ్డి వెంటనే స్పందించారు.ప్రత్యేక పూజలు చేసిన అర్చకుడికి మెమో ఇచ్చారు. శ్రీకాళహస్తి దేవస్థానం ప్రతిష్ట దెబ్బతినే విధంగా ప్రవర్తించినందుకు ఆలయంలో విధులు నిర్వహించిన వేద పండితులను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఈవో ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనలు అతిక్రమించినందుకు అర్చకుడిని ఈవో బాపిరెడ్డి విధుల నుంచి తొలగించారు. అలాగే గతంలో కూడా చాలా మంది ఇలా ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న సంఘటనలు ఉన్నాయి. ఈ క్రమంలో ఇలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం వల్ల అలాంటి వ్యవహారంలో మిగిలిన వారు భయంతో ఉండే అవకాశం ఉంటుందని ఈవో బాపిరెడ్డి ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు- తెలుస్తోంది.

## పొగాకు నిర్మలనకు అందరు కృషి చేయాలి

గౌరవ జూనియర్ సివిల్ జడ్జి శ్రీధర్ మందని



**నారాయణఖేడ్ మే 31( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ గౌరవ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఆవరణలో గౌరవ జడ్జి శ్రీ లిశ్రీధర్మందనిలిఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు నిర్మూలన దినోత్సవని నిర్వహించి పొగాకు వలన అదేవిధంగా దుమపానం వలన జరిగే అనర్దలను కక్ష దారులకు వివరించారు ప్రతి ఒక్కరు పొగాకు నిర్మూలనకు కృషి చేయాలి అని సూచించారు ఈ కార్యక్రమం బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బోజి రెడ్డి సీనియర్ న్యాయవాదులు మారుతీరెడ్డి సాయిలు సుధాకర్ శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ జర్నలిస్ట్ వీరస్వామి పార్థివదేహానికి నివాళులు అర్పించిన రాణా



**నర్సంపేట మే31 ( సాక్ష్యం న్యూస్ ) :** దుగ్గొండి మండల సీనియర్ జర్నలిస్ట్ బైగాని వీరస్వామి పార్థివదేహానికి పూలమాల వేసి బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు.బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తడుక అశోక్ ,దుగ్గొండి మండల అధ్యక్షులు నెదురు రాజేందర్ ,సీనియర్ నాయకులు నూతనకంటి శ్రీనివాస్ ,మోకిడే ప్రభాకర్ ,ప్రధాన కార్యదర్శి కతారాబాజీ చిరంజీవి ,ఉపాధ్యక్షులు యాదగిరి ,నవీన్ ,బానోత్ రమేష్ ,మాదం కల్పన భాస్కర్ ,పొగాకు విఘ్నేష్ ,కార్యదర్శి కొత్తూరు ప్రభాకర్ ,జిల్లా బీజెవైఎం ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను , బిజెవైఎం నాయకులు బత్తుల నాగరాజు ,కార్తీక్ ,బుట్టి ,రాజు తదితరులు పాల్గోన్నారు.

## మాజీ మంత్రిని పరామర్శించిన మరిపెడ జర్నలిస్టులు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధిమే 31(సాక్ష్యం న్యూస్)** మోకాలి నొప్పితో కొద్ది రోజులుగా బాధపడుతు ఆపరేషన్ చేపించుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ను హైదరాబాద్ సోమాజిగూడలో వారి స్వగృహంలో డోర్నకల్ నియోజకవర్గ,మరిపెడ మండల విలేకరులు కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలో అడుగు పెట్టాలని కోరారు..ఈ పరామర్శ కార్యక్రమంలో విలేకరులు గండి విష్ణు, అనంత రాములు,మూడవత్ రవి, కారంపూరి వెంకటేశ్వర్లు,సతీష్, కపిల్, దేవరశెట్టిశ్రీశైలం,ఉప్పలయ,రవి నాయక్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఆశ వర్కర్ మృతి

నివాళులర్పించిన డాక్టర్ రవికుమార్





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 31 (సాక్ష్యం న్యూస్)** అనారోగ్యంతో ఆశ వర్కర్ మృతి చెందిన సంఘటన మండలంలోని బురహాన్ పురం కు చెందిన చింతా లింగమ్మ శనివారం చోటుచేసుకుంది. ఆశ వర్కర్ మృతి చెందిన తో ప్రాథమిక వైద్యాధికారి గుగులోతు రవి, హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, సూపర్వైజర్ లు లక్ష్మీ కుమారి, లలిత, హరీష, వినోద్, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు శైలజ వెంకట రమణలు మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

## పీఏసీఎస్ అటెండర్ కాంపాటి నాగరత్నం పుల్లయ్య పదవీ విరమణ సన్మాన సభ

– చైర్మన్ ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి





**కోదాడ మే 31 (సాక్ష్యం)** కోదాడ సహకార సంఘం నందు చైర్మన్ ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సహకార సంఘం నందు పనిచేయుచున్న అటెండర్ కాంపాటి నాగరత్నం పుల్లయ్య పదవి విరమణ సభ ఏర్పాటు చేయబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, అతిథులుగా పారా సీతయ్య, చింతలపాటి శ్రీనివాస్, తోట జ్యోతి శ్రీనివాస్, సహకార సంఘ వైస్ చైర్మన్ నరేష్ కుమార్ డైరెక్టర్లు పార్వతి, రమాదేవి, ప్రభాకర్ రావు, సిరం శెట్టి వెంకటేశ్వర్లు ,కమతం వెంకటయ్య, జాబిచెట్టి చంద్రమౌళి, వట్టే సీతారామయ్య, సెట్టి శ్రీనివాసరావు, సీఈఓ మంద వెంకటేశ్వర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## అల్వాల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**అల్వాల్ సర్కిల్ మే 31 (సాక్ష్యం న్యూస్)** మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని వెంకటాపురం డివిజన్ లోని పోచమ్మ తల్లి దేవాలయం ఆవరణలో అల్వాల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆధ్వర్యంలో ఓజోన్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఉచిత ఆరోగ్య పరీక్ష శిబిరం నిర్వహించారు. వెంకటాపురం వాసులు అధిక సంఖ్యలో పాల్గొని కంటి, బిపి, షుగర్, పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమం పోచమ్మ తల్లి దేవాలయం కమిటీ వారి సహకారంతో, సీనియర్ సిటిజన్ సభ్యులు వెంకటాపురం నివాసి బోలగోని బిక్షపతి, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు సౌందర్య శ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మెంబర్స్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఛాంపియన్ ట్రోఫీ విన్నర్‌గా బాలాజీ టీం



**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్:** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని చిన్నారులకు నిర్వహించిన ఛాంపియన్ ట్రోఫీలో బాలాజీ టీం చక్కటి ప్రతిభ కనబరిచి విజేతలుగా గెలుపొందారు. శనివారం ఆర్మూర్ పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన క్రీడల్లో నాలుగు టీములు పాల్గొనగా ఈ కార్యక్రమానికి ఎండి సలీం (సల్లు) ఆర్గనైజింగ్ చేయడం జరిగింది. అండర్ 16 సం, లోపు నాలుగు టీములు పాల్గొనడం జరిగింది.ఆ టీముల పేర్లు, కెప్టెన్ పేర్లు బాలాజీ పంజాబ్, వరుణ్ ఆర్ సి బి అలీమ్ ముంబై ఇండియన్స్, అర్హాన్ గుజరాత్ టైటాన్స్అని పేర్లు పెట్టుకున్నారు. ఇందులో బాలాజీ మొట్టమొదటిసారి పాల్గొని కెప్టెన్ గా వ్యవహరించి బాలాజీ టీం విన్నర్ గా నిలిచారు. అలీం టీం రన్నర్ గా, వీళ్లకు మెడల్స్, కప్పులు నిర్వాహకులు అందజేశారు ఈ కార్యక్రమంలోముఖ్య అతిథులుగా ఎండి సలీం, సుమన్,కిషోర్,హరీష్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే చెంది లోచండికామాత తృతీయ వార్షికోత్సవ వేడుకలు





**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని చెంది గ్రామంలో చండికామాత అమ్మవారి తృతీయ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని చండికామాత ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి అమ్మవారికి విశేష అభిషేకం మరియు రుద్ర హెూమం నిర్వహించడం జరుగుతుందని. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల భక్తులు విచ్చేసి అమ్మవారి తృతీయ వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయవలసిందిగా ఉత్సవ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే చితకబాదిన సిబ్బంది

– లాలాగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితుడు






**సికింద్రాబాద్, సాక్ష్యం మే 31..** లాలాపేట్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో చికిత్స కోసం వెళ్లిన ఓ బిజెపి నాయకుడిని అందులో పనిచేసే మంచినీటి డబ్బాలను సరఫరా చేసే లిటిల్ విజయ్ కుమారుడు నరసింహ దాడి చేసిన సంఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాలాపేట్ లో చోటుచేసుకుంది. బాధితుడి కథనం ప్రకారం మానికేశ్వరి నగర్ బస్తీకి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు చరణ్ రాజ్ శనివారం మధ్యాహ్నం చికిత్స కోసం లాలాపేట్ హెల్త్ సెంటర్కు మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో వెళ్ళాడు. దీంతో అక్కడ విధులు నిర్వహించే ఔట్సోర్సింగ్ ఉద్యోగి నరసింహ చరణ్ తో మాట్లాడుతూ ఆసుపత్రి సమయము అయిపోయింది వెళ్ళమని చెప్పాడు. దీంతో చరణ్ తనకు అనారోగ్యంగా ఉందని డాక్టర్ను తాను కలుస్తానని విజ్ఞప్తి చేశాడు. అక్కడే ఉన్న నరసింహ ఆయన మాటలను పట్టించుకోకుండా బయటకు వెళ్ళమని మందలించాడు. అనారోగ్యంతో బాధపడుతున్న చరణ్ బాధతో ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ దగ్గరికి వెళ్ళాడు. దీంతో డాక్టర్ అతనికి చికిత్స చేశారు. తిరిగి చరణ్ బయటికి వెళు తుండగా ఓపి చిట్టీలు రాసే నరసింహ మరోసారి చరణ్ తో వాగ్వాదానికి దిగాడు. డాక్టర్ వైద్యం చేయగా నీకు ఏమి ఇబ్బంది కలుగుతుందని అతనితో వాదించాడు. దీనితో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఆ వెంబడే నరసింహ అతని తండ్రి లిటిల్ విజయ్ కి ఫోన్ చేసి పిలిపించుకున్నాడు. ఇద్దరు కలిసి చరన్ ను మొహంపై పిడుగులు బుద్ధి తీవ్రంగా గాయపరిచారు. అప్పటికే ఆసుపత్రికి చేరుకున్న బీజేపీ నాయకులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు గాయాలకు గురైన చరణ్ను గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు లాలాగూడ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ముత్యాలమ్మ దేవాలయానికి శంకుస్థాపన





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 31 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండెపూడి గ్రామంలో ముత్యాలమ్మ దేవాలయం వాళ్ల నాన్న తాత గడ్డం ఆబి రెడ్డి నిర్మించిన ముత్యాలమ్మ గుడి ఇప్పుడు శిథిలావస్థకు చేరుకోగా వారి వారసులు ముత్యాలమ్మ గుడి కి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గడ్డం వెంకటరెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, దామోదర్ రెడ్డిలు మాట్లాడుతూ వారి తాతగారు కట్టిన గుడి శిథిలావస్థలో ఉన్న ముత్యాలమ్మ ఆలయం చూసి జిర్ణించుకోలేకపోయారు. గత సంవత్సరం లో మూడాలు ఉన్నందువలన ముత్యాలమ్మ దేవాలయానికి శంకుస్థాపన చేయలేదు. దీంతో శనివారం మూల సామ్రాట్ విగ్రహాన్ని ప్రతిష్టింప చేశారు. అనంతరం త్వరలోనే ముత్యాలమ్మ దేవాలయం పూర్తి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో గ్రామ ప్రజలందరికీ ముత్యాలమ్మ పండగను ఘనంగా నిర్వహించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బోడపట్ల సుధాకర్, గాయం జగదీశ్వర్, సూరబోయిన ఉప్పలయ్య, కోట వెంకటరెడ్డి, గంట్ల పాపిరెడ్డి, రేఖ శ్రీనివాస్, గడ్డం వెంకన్న ,పసునుంటి మల్లారెడ్డి, సోమలింగం, పెద్దపులి శ్రీను , తదితరులు పాల్గొన్నారు

## మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు శ్రీ గురు పీఠం ఆహ్వాన పత్రిక అందజేత!

– శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు!



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న జగద్గురు శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయ నిర్మాణం మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ ప్రాణ ప్రతిష్ట నిర్మాణానికి ముఖ్య అతిథులుగా రావలసిందిగా మాధవనేని రఘునందన్ రావు మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ శ్రీ జన్నారం శివకుమార్ గౌడ్, గౌరవ సభ్యులు జిన్నారం శ్రీనివాస్ గౌడ్, సీనియర్ న్యాయవాది, రాజ్యం బిక్షపతి, వాల్దాస్ మల్లేశం బిజెపి జిల్లా అధ్యక్షులు, అశోక్ సాదుల బల్కంపేట భాస్కర్, శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ నిర్మించిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి దేవాలయం మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ దివ్యమూర్తుల ప్రాణ ప్రతిష్ట పూజా కార్యక్రమానికి జూన్ 5వ తారీఖున కుటుంబ సమేతంగ రావాల్సిందిగా ఆహ్వానించి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందిస్తూ తప్పకుండా వస్తాం అని హామీ ఇచ్చారు అని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

## ఓయూ డివిజన్ ఏసీపీ జగన్, ఇన్స్పెక్టర్ అప్పలనాయుడును కలిసిన ర్యాల రాజేందర్ యాదవ్




**సికింద్రాబాద్, సాక్ష్యం మే 31...** ఉస్మానియా యూనివర్సిటీ డివిజన్ ఏసీపీ గ్యార జగన్, ఓయూ నూతన ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ను ప్రముఖ సామాజిక వేత్త, సీనియర్ నాయకులు ర్యాల రాజేందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏసీబీ జగన్ ను ఆయన శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు.

## మూడు నెలల రేషన్ ఒక నెలలోనే

– రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: మే 31** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు పంపిణీ చేసే సన్న బియ్యం రేషన్ కార్డుల లబ్ధిదారులకు మూడు నెలల గ్రాసాన్ని జూన్ మాసం లోనేఅందించనున్నట్లు జిల్లా పౌరసరఫరాల అధికారిని సరస్వతి తెలిపారు. జిల్లాలోని జూన్, జూలై మాసంల తో పాటు ఆగస్టు మాసం సన్న బియ్యం రేషన్ అందిస్తున్నందున రేషన్ కార్డు లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంబంధిత లబ్ధిదారులు జూన్ నెల 1 టవ తేదీ నుండి 30వ తేదీ లోపు సంబంధిత రెషన్ షాపుల ద్వారా పొందాల్సిందిగా జిల్లా సివిల్ సప్లై అధికారిణి తెలియజేశారు.

## మిర్యాలగూడ టు అరుణాచలం ప్రత్యేక బస్సులు ఏర్పాటు

**మిర్యాలగూడ డివిజన్ మే 31 (సాక్ష్యం న్యూస్)** పౌర్ణమి సందర్భంగా తమిళనాడు లోని అరుణాచల గిరి ప్రదర్శన కోసం జూన్ 9 తేది సాయంత్రం 5 గంటలకు మిర్యాలగూడ డిపో నుండి ప్రత్యేక బసు లు నడుపుతున్నట్లు మిర్యాలగూడ డిపో మేనేజర్ రామ్మోహనరెడ్డి తెలిపారు. ప్రతి పౌర్ణమికి రద్దీని బట్టి ప్రత్యేక సర్వీసులు నడిపిస్తామని, అరుణాచలం వెళ్ళే భక్తులకు ఆంధ్రప్రదేశ్ లోని కాణిపాకం, తమిళనాడు లోని వేలూరు గోల్డెన్ టెంపుల్, కంచి దర్శనం కూడా ఉంటుందని తెలిపారు. వివరాలకు 9502502357, బస్ స్టేషన్ లో సంప్రదించాలని కోరారు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



# ఉద్యమాలతో కార్మికుల హక్కులు సాధించుకుందాం

– మాజీఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్




**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్) :** కార్మికుల సంక్షేమాన్ని కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ మండి పడ్డారు. దేశంలోనూ రాష్ట్రంలోనూ కార్మికుల హక్కుల సాధన కోసం ప్రభుత్వాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్మించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కార్మిక మాసోత్సవాల్లో భాగంగా బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్మృతివనం ఏకశిలా పార్కు వద్ద వివిధ కార్మిక సంఘాలతో కలిసి దాస్యం వినయ్ భాస్కర్ నేతృత్వంలో శనివారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. కార్మికులు ఎదుర్కొంటోన్న వివిధ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలన్న ఉద్దేశంతోనే ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వేలాది మంది చిరు వ్యాపారుల కుటుంబాలను మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు వేధించడాన్ని ఆపేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చిరు వ్యాపారుల రక్షణ కోసం నాడు చట్టం తెచ్చేలా బీఆర్ఎస్ ఎంపీలు ఒత్తిడి తెచ్చారని గుర్తు చేశారు.ముఖ్యమంత్రిగా కేసీఆర్ పాలనలో మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ వీధి వ్యాపారులకు అనేక రుణాలను, వెండింగ్ జోన్లను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. నాడు తెచ్చిన 2014 చిరు వ్యాపారుల రక్షణ చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, వరంగల్ మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక మంత్రిని కూడా నియమించకుండా ఏడాదిన్నర పాలన సాగించేసిందంటేనే కార్మికులపై వారికున్న చిత్తశుద్ధి అర్థం అవుతోందన్నారు. కార్మికులకు ఏమీ చేయని కాంగ్రెస్%ొ% భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను మాత్రం మళ్లించేసి కార్మికులను ముంచిందని మండిపడ్డారు. అసంఘటిత, సంఘటిత రంగంలోని కార్మికులకు సామాజిక,ఆర్థిక భద్రతలు కల్పించడంతో పాటు వారికి ఇఎస్ఐ సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు.గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక భవన్ కోసం కేటాయించిన 2600 గజాల స్థలంలో కార్మిక భవనం నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని సూచించారు. బీడీకార్మికుల పింఛను విధానంలో 2014 అనే కటాఫ్‌ను ఎత్తివేయాలన్నారు. స్కీమ్ వర్కర్లకు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 26 వేల పింఛను అందించాలన్నారు. జూన్ 9న దేశ వ్యాప్తంగా జరుగుతోన్న సార్వత్రిక సమ్మెలో ప్రతీ ఒక్క కార్మిక సంఘం.. ప్రతీ కార్మికుడూ పాల్గొని దాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. పోరాటాలతోనే మన హక్కులు సాధించుకోగలం.. ఉద్యమాలతోనే నిరంకుశ ప్రభుత్వాల మెడలు వంచగలం అని వినయ్ భాస్కర్ ఉద్వేగ పూరితంగా పిలుపు నిచ్చారు. రానున్న రోజుల్లో కార్మికుల సమస్యలపై రక రకాల ఉద్యమాలతో దూసుకుపోదామని ఆయన అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల పొట్ట కొట్టిందని అన్నారు. ఆటో కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు సంవత్సరానికి రూ.12,000 నగదును భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, కార్యక్రమ కన్వీనర్ నాయిని రవి ఎంజాల మల్లేశం, ఈసంపల్లి సంజీవ,రవీందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,జయరాం, తేలు సారంగపాణి, రఘుపతి రెడ్డి, శివకుమార్, కాటపురపు రాజు, రాజారపు రాజు, బిక్షపతి, రఘు, కృష్ణ, రాజు, ఎండి ఇస్మాయిల్, గుంజ స్వామి, కొండయ్య రవి, మా తెలంగాణ ఆటో యూనియన్ నాయకులు ప్రతాపరుద్ర ఆటో యూనియన్ నాయకులు భవన నిర్మాణ రంగ 14 రంగాల నాయకులు చిరు వ్యాపారులు, పెద్ద ఎత్తున కార్మిక నాయకులు కార్మికులు హాజరయ్యారు.

# వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలి

– ఎఐయుకెఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్రన్న

**నర్సంపేట మే31(సాక్ష్యం న్యూస్ ) :** భారత వ్యవసాయ రంగ లో ఎం.ఎస్. స్వామినాథన్ సూచించిన సిఫారసులను అమలు చేసి, రైతంగ మరియు వ్యవసాయ రంగ పురోభివృద్ధికి కృషి చేయటంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కె.ఎస్) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్రన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కె.ఎస్) నర్సంపేట డివిజన్ ప్రథమ మహాసభ కత్తుల కొమురయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలను అఖిలభారత ఐక్య రైతు సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి ప్రారంభించగా, టి.యు.సి.ఐ. వరంగల్ జిల్లా కార్యదర్శి అడ్డూరి రాజు, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహా రావు,వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆలువాల నరేష్ లు సందేశం ఇచ్చారు. ఈ మహాసభను ఉద్దేశించి చంద్రన్న మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని ఆదాని, అంబానీ లాంటి బడా కార్పొరేట్, పెట్టుబడిదారులకు కట్టబెడుతూ, దేశ వ్యవసాయంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. దేశంలోని రైతులు 100 రకాల పంటలు పండిస్తుంటే కేంద్ర ప్రభుత్వం 2025-2026 సంవత్సరానికి కేవలం 14 రకాల పంటలకే అరకొర మద్దతు ధరలు ప్రకటించి చేతులు దులుపుకోవడం వ్యవసాయ రంగం పట్ల మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. దేశంలో అత్యధిక మంది రైతులు పండించే వరి ధాన్యానికి గత రేటు కంటే కేవలం 69 రూపాయలే పెంచి మద్దతు ధరలు పెంచామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పంట పండించిన వరి ధాన్యాన్ని సకాలంలో ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షాలకు వరి ధాన్యం తడిసి, మొలకలొచ్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన వరి ధాన్యాన్ని ఎలాంటి కటింగులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, నకిలీ ఎరువులు, పురుగుమందులు తయారు చేస్తున్న కంపెనీలను , అవి అమ్ముతున్న షాపులను సీజ్ చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలకు స్వస్తి పలికి వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రత్యేక యంత్రంగాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత రబీ సీజన్ ప్రారంభంలో రైతాంగానికి ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు ఉచితంగా పంపిణీ చేయాలని, సకాలంలో బ్యాంకులు రైతులకు వడ్డీ లేని రుణాలను అందించాలని కోరారు.రైతు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని తీసుకురావాలని, భారత వ్యవసాయ రంగంలో ఎమ్.ఎస్. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాసభ ప్రారంభానికి ముందు ఎ.ఐ.యు.కె.ఎస్. జెండాను చంద్రన్న ఆవిష్కరించారు. రైతాంగ ఉద్యమంలో అమరులైన రైతు వీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది. అనంతరం 9 మందితో డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు కత్తుల కొమురయ్య, ఉపాధ్యక్షులు ధార లింగన్న , ప్రధానకార్యదర్శిగా గట్టి కొప్పు రవి, సహాయ కార్యదర్శిగా మల్లేష్, కోశాధికారిగా బాబురావు, సభ్యులుగా చొప్పరి పైడి, గణపాక సుదాకర్, సింగన బోయిన కట్టయ్య, కోళ్ల రాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో గోపాల్, ఆలోచన, సమ్మన్న,రాధ, కోమల, మంజుల, స్వప్న, రాధిక ,సంజీవ, తిరుపతి, నర్సయ్య, వెంకన్న, రాజు, మల్లయ్య, కొమురయ్య, ఓం ప్రకాష్, శివలింగం, జంపయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండడాలి

– పొగాకు వ్యతిరేక అవగాహన ర్యాలీ – జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి



**నాగర్ కర్నూల్, మే 31 (సాక్ష్యం న్యూస్)** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారము జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ (పాత కలెక్టరేట్) ప్రాంగణం ఆవరణలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యఆరోగ్య సిబ్బందిచే పొగాకు ఉత్పత్తులు వినియోగించనని,మరియు స్నేహితులు, కుటుంబ సభ్యులు,పరిచయస్తులందరికీ పొగాకు ఉత్పత్తులు వినియోగించకుండా అవగాహన కలిగిస్తానని,పొగాకు ఉత్పత్తుల వాడకం నుండి పర్యావరణ పరిరక్షణకు సహకరిస్తానని ప్రతిజ్ఞ చేయించారు.పొగ తాగడం,పొగాకు ఉత్పత్తులైన గుట్కా, ఖైని, తంబాకు,జర్దా, సిగరెట్ తదితర ఉత్పత్తులను వినియోగించడం వలన శరీరంలో రక్తనాళాలు, ఊపిరి తిత్తులు, మెదడు, గుండె, జీర్ణ వ్యవస్థ తదితర అవయవాలపై దుష్ప్రభావం కలుగుతుందని, ముఖ్యంగా కౌమారదశలో స్నేహితులు, సహచరులు, పరిసరాల ప్రభావం వల్ల సరదాగా ప్రారంభమై,వ్యసనంగా మారుతుందని, విద్యార్థి దశలోనే పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభాలపై అవగాహన క్షేత్రస్థాయిలో కలిగించాలని,ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో కళాశాలలో,వైద్య,ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలునిర్వహించాలని,కోట్పా యాక్ట్ 2003 ప్రకారం బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయరాదని 18 సంవత్సరాలవారు పొగాకు ఉత్పత్తులు అమ్మకూడదు,పాఠశాలల పరిధిలో 100 మీటర్ల లోపు పొగాకు ఉత్పత్తిలో అమ్మడం నిషేధమని,పొగాకు వినియోగించడం మానాలనుకునేవారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో సైకియాట్రిస్ట్ వైద్యుల సేవలను వినియోగించు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్,జిల్లాటీకాల అధికారి డాక్టర్ కే.రవి కుమార్ నాయక్,వైద్యాధికారి డాక్టర్ వాణి,ఎన్సిడి సిబ్బంది కటకం విజయ్ కుమార్, మల్లేష్,డాక్టర్ చింతపట్ల నీరజ్కుమార్,పర్యవేక్షణ సిబ్బంది ఆర్ శ్రీనివాసులు,రాజేష్,వై.శ్రీనివాసులు, ఫసియుద్దీన్,జ్యోతి,సురేష కుమార్ ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాచారంలో ఘనంగా అహల్యాబాయి జయంతి వేడుకలు నిర్వహించిన బిజెపి శ్రేణులు



**సికింద్రాబాద్, సాక్ష్యం మే 31...** పుణ్యస్లోక్ అహల్య బాయ్ 300 సంవత్సరాల జయంతి వేడుకల సందర్భంగా నాచారం డివిజన్ లో అహల్యాబాయ్ కి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ వి.మంజుల వాణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రాజమాత అహల్యాబాయ్ 1725 మే 31 తేదీన జన్మించడం జరిగింది ఆమె చేసిన ధర్మరక్షణ ,మహిళలకు ఇచ్చిన ప్రోత్సాహం, సేవా కార్యక్రమాలు గురించి అందరికీ తెలుసుకోవలసిన అవసరం ఎంతో ఉన్నది. ఈ కార్యక్రమానికి జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,డివిజన్ అధ్యక్షుడు కొమ్మగళ్ళ నవీన్, మల్క ప్రకాష్,శ్రీధర్ రెడ్డి, గోపి,మోహన్ రెడ్డి, రవి కాంత్ ,నవీన్ గౌడ్,చిల్లా అశోక్,శేఖర్ , , బాలు, నవీన్ గారు, ఉదయ్,ప్రతాప్ రెడ్డి,వెంకటేశ్వర్లు , వెంకటేష్ గౌడ్, దయా గౌడ్ , లావణ్య, అరుణ, రజియా, జ్యోతి , పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ సన్మాన మహోత్సవము



**కామారెడ్డి జిల్లా బాన్స్వాడ నియోజకవర్గం మే 31( సాక్ష్యం న్యూస్ )** బాన్స్వాడ నియోజకవర్గంలోని అర్ టీ సి డిపోలో పనిచేసే డ్రైవర్ అబ్దుల్ ఖాయుమ్ గత 32 సంవత్సరాలుగా బాన్స్వాడ డిపో లో విధులు నిర్వహించి ఎందరో అధికారుల మన్ననలు పోంది నేడు పదవి విరమణ పొందారు. ఇందులో భాగంగా బాన్సువాడ డిపో మేనేజర్ సరితా దేవి గారు మాట్లాడుతూ 32 సంవత్సరాలు ఒకే డిపోలో పనిచేసి మంచి పేరును సంపాదించారు ఇప్పటివరకు డిపోలో ఎలాంటి రీమార్క్ లేకుండా పని చేశారని డిపో మేనేజర్ తన చేతిలో మీదుగా బెస్ట్ డ్రైవర్ అవార్డ్ మరియు బహుమతిని అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో డిపో మేనేజర్ సరితా దేవి మరియు రిపోర్ట్ ఎవరు స్టాప్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిలకలగూడ ఏసీపీ శశాంక్ రెడ్డిని కలిసిన బిజెపి శ్రేణులు



**సికింద్రాబాద్, సాక్ష్యం మే 31....** చిలుకలగూడ ఏసిపి శశాంక్ రెడ్డి ఇటీవల నూతనంగా బాధ్యతలు తీసుకున్న తర్వాత వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ అసెంబ్లీ కన్వీనర్ కందర్ నాగేశ్వర్ రెడ్డి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా కార్యదర్శి మణికంత వీరన్న అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సేతి మహేష్ బౌద్ధ నగర్ డివిజన్ అధ్యక్షులు సాయి ప్రసాద్ గౌడ్ తార్నాక అధ్యక్షులు ఉపేందర్ యాదవ్ మెట్టుగూడ అధ్యక్షులు ఆదర్శ కుమార్ ముదిరాజ్ సీనియర్ నాయకులు బిక్షపతి యాదవ్ సుబ్బారావు సీతాఫల్మన్ డివిజన్ ఉపాధ్యక్షులు నరహరి కార్యదర్శి మహేష్ యాదవ్ యువ నాయకుడు నరసింహా ముదిరాజ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ వినయ్ గుప్తా నాగరాజు రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 31 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో, మరిపెడ మాజీ జడ్పీటీసీ తేజావత్ శారద బి రవీందర్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపిన. మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు. ఈ కార్యక్రమంలో రామగుడు అచ్యుత్ రావు , కుడితి మహేందర్ రెడ్డి , మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న , రామసహాయ సత్య నారాయణ రెడ్డి , బిఆర్ఎస్ నాయకులు గుగులోత్ రాంబాబు , డాక్టర్ రవి , గంధసిరి కృష్ణ , తదితరులు పాల్గొన్నారు..





# ముంబయి విజయంలో బుమ్రా కీలక పాత్ర

2025 ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ క్వాలిఫయర్- 2కు అర్హత సాధించింది. ముల్లాన్‌పూర్ వేదికగా శుక్రవారం గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబయి 20 పరుగుల తేడాతో నెగ్గింది. నాకౌట్ మ్యాచ్‌లో ముంబయి విజయంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా కీలక పాత్ర పోషించాడు. కీలక సమయంలో యంగ్ బ్యాటర్ వాషింగ్టన్ సుందర్‌ను పెవిలియన్ పంపి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. దీనిపై సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ స్పందిస్తూ, బుమ్రాపై ప్రశంసలు కురిపించాడు.'ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ బుమ్రాకు కరెక్ట్ టైమ్‌కు బంతినిచ్చాడు. తన బౌలింగ్‌లో సాయి సుదర్శన్ బాగా ఆడడం వల్ల, బుమ్రాను కాస్త ఆలస్యంగా దింపాడు. అయితే 14వ ఓవర్ వేయడానికి బుమ్రా రాగానే, అతడి బౌలింగ్ కోటా పూర్తయ్యే వరకు మ్యాచ్ ముగియనట్లే అని నేను నా కుమారుడితో చెప్పాను. తను ఎందుకు అత్యుత్తమ బౌలరో ఈ మ్యాచ్‌తో మరోసారి నిరూపించుకున్నాడు. ఇక సూపర్ ఫామ్‌లో ఉన్న సాయి సుదర్శన్ కొద్ది సేపటికే ఔటవ్వడం మ్యాచ్‌లో మరో టర్నింగ్ పాయింట్. నిజానికి ఈ మ్యాచ్‌లో గుజరాత్‌కు ఏదీ కలిసిరాలేదు' అని డివిలియర్స్ ఓ లైవ్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌తో పేర్కొన్నాడు.కాగా, ఈ మ్యాచ్‌లో 14వ ఓవర్ వేయడానికి బుమ్రాకు పాండ్య బంతినిచ్చాడు. ఆ ఓవర్‌లోనే మ్యాచ్ మలుపు తిరిగింది. నాలుగో బంతికి సూపర్ యార్కర్‌తో వాషింగ్టన్ సుందర్‌ను క్లీన్ బౌల్డ్ చేసి, ముంబయి శిబిరంలో జోష్ నింపాడు. అంతేకాకుండా ఆ ఓవర్‌లో కేవలం నాలుగు పరుగులే ఇచ్చి ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచాడు. ఇక కీలకమైన 18వ ఓవర్‌లో 9 పరుగులు మాత్రమే ఇచ్చి గుజరాత్‌ను మరిన్ని కష్టాల్లోకి నెట్టాడు. ఓవరాల్‌గా బుమ్రా ఈ మ్యాచ్‌లో 4 ఓవర్లకు 6.8 ఎకనమీతో 27 పరుగులిచ్చి 1 వికెట్ పడగొట్టాడు.తాజా విజయంలో ముంబయి క్వాలిఫయర్-2కు దూసుకెళ్లింది. జూన్ 1న అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియం వేదికగా పంజాబ్‌తో ఈ మ్యాచ్ జరగనుంది. ఇందులో నెగ్గిన జట్టు ఫైనల్‌లో ఆర్సీబీతో టైటిల్ ఫైట్‌కు అర్హత సాధిస్తుంది.



# బుమ్రా జట్టుకు అత్యంత విలువైన బౌలర్

## ప్రతీసారి పక్కా ఏదో ఒక అద్భుతం చేస్తాడు

## ముంబయి కెప్టెన్ పాండ్య కీలక వ్యాఖ్యలు

2025 ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ క్వాలిఫయర్- 2కు దూసుకెళ్లింది. శుక్రవారం గుజరాత్ టైటాన్స్‌తో హోరాహోరీగా సాగిన ఈ హై స్కోరింగ్ మ్యాచ్‌లో ముంబయిదే పైచేయి అయ్యింది. ఈ మ్యాచ్‌లో ముంబయి 20 పరుగుల తేడాతో నెగ్గి, క్వాలిఫయర్ 2కు అర్హత సాధించింది. అయితే స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఈ విజయంలో కీలక పాత్ర పోషించాడు. చేజారిపోతున్న మ్యాచ్ ను ముంబయివైపు తిప్పాడు. దీనిపై మ్యాచ్ అనంతరం కెప్టెన్ పాండ్య మాట్లాడాడు. బుమ్రా తమ జట్టుకు అత్యంత విలువైన బౌలర్ అని ప్రశంసించాడు.228 పరుగులు చేసినప్పటికీ, మ్యాచ్‌లో బుమ్రాను ఎలా ఉపయోగించుకోవాలి? ఎప్పుడెప్పుడు బౌలింగ్ చేయించాలని ఎలా ప్లాన్ చేశావంటూ పాండ్యను మ్యాచ్ తర్వాత హర్ష భోగ్లే అడిగాడు. 'బుమ్రాతో ఏయే ఓవర్ బౌలింగ్ చేయించాలని ఎలా డిసైడ్ అయ్యావ్?'అని హార్దిక్‌ను భోగ్లే అడిగాడు. దానికి పాండ్య చిన్న చిరునవ్వుతో సింపుల్‌గా సమాధానం ఇచ్చాడు.అది చాలా సింపుల్! ఎప్పుడైతే మ్యాచ్ మా చేతుల్లోంచి చేజారిపోతుందని అనిపిస్తుందో, వెంటనే బుమ్రాను దింపుతా. అతడు మాకు అత్యంత విలువైన ఆటగాడు. ఆటలో పరిస్థితులు కఠినంగా మారుతున్నాయంటే చాలు, అతడికి బంతినిచ్చేస్తా. అలా ఇచ్చిన ప్రతీసారి బుమ్రా పక్కా ఏదో ఒక అద్భుతం చేస్తాడు' అని బుమ్రాను మెచ్చుకున్నాడు. అలాగే బుమ్రాను ముంబయిలో ఇళ్ల (ఖరీదైన ఆటగాడు అనే అర్థంలో) ధరలతో పోల్చాడు. అయితే భారీ లక్ష్య ఛేదనలో గుజరాత్ విజయం వైపునకు సాగిపోతున్న దశలో జస్ప్రీత్ బుమ్రా ముంబయికి బ్రేక్ ఇచ్చాడు. 13 ఓవర్లు పూర్తయ్యే సరికి గుజరాత్ 148-2 తో పటిష్ఠ స్థితిలో నిలిచింది. అప్పటికి గుజరాత్ విజయానికి 42 బంతుల్లో 81 పరుగులు కావాలి. సాయి సుదర్శన్ (77), వాషింగ్టన్ సుందర్ (47) క్రీజులో ఉండడంతో ఈజీగా గెలుస్తుందనిపించింది.కానీ, ఆ తర్వాత 14వ ఓవర్ వేయడానికి బుమ్రాకు పాండ్య బంతినిచ్చాడు. ఆ ఓవర్‌లోనే మ్యాచ్ మలుపు తిరిగింది. నాలుగో బంతికి సూపర్ యార్కర్‌తో వాషింగ్టన్ సుందర్‌ను క్లీన్ బౌల్డ్ చేసి, ముంబయి శిబిరంలో జోష్ నింపాడు. అంతేకాకుండా ఆ ఓవర్‌లో కేవలం నాలుగు పరుగులే ఇచ్చి ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచాడు. ఇక కీలకమైన 18వ ఓవర్‌లో 9 పరుగులు మాత్రమే ఇచ్చి గుజరాత్‌ను మరిన్ని కష్టాల్లోకి నెట్టాడు. ఓవరాల్‌గా బుమ్రా ఈ మ్యాచ్‌లో 4 ఓవర్లకు 6.8 ఎకనమీతో 27 పరుగులిచ్చి 1 వికెట్ పడగొట్టాడు.

# క్వాలిఫయర్-2 రద్దయితే ఏ జట్టు ఫైనల్‌కు చేరుతుంది?

ఐపీఎల్ 2025 క్వాలిఫయర్-2 మ్యాచ్ జూన్ 1న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య జరగనుంది. శుక్రవారం రాత్రి ముంబై ఇండియన్స్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టును 20 పరుగుల తేడాతో ఓడించింది. ఈ మ్యాచ్ ముల్లన్‌పూర్‌లో జరిగింది. ఇప్పుడు క్వాలిఫయర్-2లో గెలిచిన జట్టు ఫైనల్‌లో ఆర్సీబీని ఎదుర్కొంటుంది. అదే సమయంలో పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య జరిగే క్వాలిఫయర్-2 రద్దు చేయబడితే ఏ జట్టు ఫైనల్‌లో స్థానాన్ని దక్కించుకుంటుందనేది పెద్ద ప్రశ్న.ఐపీఎల్ 2025లో వర్షం కారణంగా చాలా మ్యాచ్‌లు రద్దు చేయబడ్డాయి. అటువంటి పరిస్థితిలో వర్షం లేదా ఏదైనా కారణం వల్ల క్వాలిఫయర్-2 రద్దు చేయబడితే ఏ జట్టుకు లాభం చేకూరుతుందనే ప్రశ్న ఇప్పుడు అభిమానుల మనస్సుల్లో తలెత్తుతోంది. క్వాలిఫయర్-2 మ్యాచ్ కోసం రిజర్వ్ డే ఉంది. అయితే రిజర్వ్ డే రోజున కూడా మ్యాచ్ రద్దు చేయబడితే.. పాయింట్ల పట్టికలో మంచి ర్యాంకింగ్‌లో ఉన్న జట్టు ఫైనల్‌లో చోటు దక్కించుకుంటుంది.అంటే మ్యాచ్ రద్దు చేయబడితే పంజాబ్ కింగ్స్ దాని నుంచి నేరుగా ప్రయోజనం పొందుతుంది. ఎందుకంటే లీగ్ మ్యాచ్‌లు ముగిసిన తర్వాత పంజాబ్ కింగ్స్ అత్యధికంగా 19 పాయింట్లతో టాప్-1లో నిలిచింది. అలా జరిగితే ఆ తర్వాత జూన్ 3న జరిగే ఐపీఎల్ 2025 ఫైనల్‌లో ఆర్సీబీతో తలపడుతుంది. అయితే క్వాలిఫయర్-1లో పంజాబ్ కింగ్స్ జట్టును ఓడించి ఆర్సీబీ ఫైనల్‌కు చేరుకుంది.అయితే క్వాలిఫయర్-2 మ్యాచ్ రద్దయ్యే అవకాశం లేదు. నివేదికల ప్రకారం క్వాలిఫయర్-2 మ్యాచ్‌కు వర్షం ముప్పేమీ లేదు. మ్యాచ్ మధ్యలో వర్షం కురిసినా మ్యాచ్ ఆపివేయబడి.. మళ్లీ అక్కడి నుంచే ప్రారంభించబడుతుంది. గుజరాత్ టైటాన్స్ జట్టుతో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో 228 పరుగులు చేసింది. రోహిత్ శర్మ 81 పరుగులు, జానీ బెయిర్‌స్టో 22 బంతుల్లో 47 పరుగులు, సూర్యకుమార్ యాదవ్ 20 బంతుల్లో 33 పరుగులు, తిలక్ వర్మ 11 బంతుల్లో 25 పరుగులు, హార్దిక్ పాండ్యా 9 బంతుల్లో 22 పరుగులు చేశారు. తర్వాత లక్ష్య ఛేదనలో గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 208 పరుగులు మాత్రమే చేసి 20 పరుగుల తేడాతో ఓడిపోయింది.

### విరాట్ కోహ్లీ స్లెడ్జింగ్‌పై తీవ్ర దుమారం

#### ఓవరాక్షన్ గా ఫీలౌతున్న అభిమానులు

ఎంతో కష్టపడి స్టార్ బ్యాటర్‌గా ఎదిగి భారత క్రికెట్ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న వ్యక్తి విరాట్ కోహ్లీ. ఆటపరంగా ఎలాంటి వంక పెట్టలేని క్రికెటర్ కోహ్లీ. కానీ ఆట కాకుండా మైదానంలో ఆడే సమయంలో సంబరాలు చేసుకోవడం ఒక్కోసారి శ్రుతిమించుతాయి. ఔటయిన ఆనందంలో.. గెలిచిన సంబరాల్లో కోహ్లీ ఒక్కోసారి చిత్ర విచిత్రంగా ప్రవర్తిస్తుంటాడు. అలాంటి ప్రవర్తనతోనే తాజాగా మరో వివాదంలో కోహ్లీ చిక్కుకున్నాడు. ఓ యువ ఆటగాడిని స్లెడ్జింగ్‌కు పాల్పడడం తీవ్ర దుమారం రేపుతోంది.ఐపీఎల్ 2025 తొలి క్వాలిఫయర్‌లో పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడ్డాయి. పంజాబ్ కింగ్స్‌ను పూర్తిగా చిత్తుచేసి మ్యాచ్‌పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. 8 వికెట్ల తేడాతో విజయాన్ని సాధించి



సగర్వంగా ఫైనల్‌లోకి దూసుకెళ్లింది. బౌలింగ్.. బ్యాటింగ్‌లో పూర్తిస్థాయిలో అదరగొట్టిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ ట్రోఫీ అందుకునేందుకు అడుగుదూరంలో నిలిచింది. ఈ మ్యాచ్ గెలిచిన ఆనందంలో అందరూ ఉండగా విరాట్ కోహ్లీ మాత్రం వివాదంలో చిక్కుకున్నాడు.మొదటి ఇన్నింగ్స్‌లో పంజాబ్ కింగ్స్ బ్యాటింగ్ చేసింది. బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలమవుతున్న సమయంలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా 8వ స్థానంలో ముషీర్ ఖాన్ వచ్చాడు. క్రీజులోకి బ్యాటింగ్ సిద్ధమవుతున్న సమయంలో వెనుకాల కోహ్లీ ఫీల్డింగ్ చేస్తున్నాడు. ఈ సమయంలో విరాట్ కోహ్లీ ముషీర్ ఖాన్‌ను ఉద్దేశించి హావభావాలతోపాటు అతడు కొన్ని కామెంట్లు చేశాడు. సర్ఫరాజ్ ఖన్ సోదరుడు ముషీర్ ఖాన్ బ్యాటింగ్‌కు దిగాడు.స్లిప్స్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో ముషీర్ ఖాన్‌ను ఉద్దేశిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. 'యేతో పానీ పిలతా హై' అంటూ స్లెడ్జింగ్ చేశాడు. ఇతగాడు నీళ్లు అందిస్తాడని కామెంట్ చేయడం తీవ్ర దుమారం రేపుతోంది. అలా అంటూనే నీళ్లు తాగిస్తాడు అని హావభావాలతో వివరించాడు. చేతితో నీళ్లు తాగుతాడని వ్యక్తపర్చాడు. యువ ఆటగాడిని చులకన చేయడం లైవ్‌లో రికార్డు అయ్యింది. ఆ క్లిప్‌లు వైరల్‌గా మారాయి.

ఒక సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లీ ఇలా యువ ఆటగాడిని చులకన చేయడం తీవ్ర వివాదంగా మారింది. కష్టపడి కింద స్థాయి నుంచి వచ్చిన విరాట్ కోహ్లీ ఎంతో గొప్ప క్రికెటర్‌గా ఎదిగాడు. గొప్ప ఆటగాడిగా.. కెప్టెన్‌గా రాణించిన విరాట్ కోహ్లీ ఇలా చేయడం సరికాదని నెటిజన్లు చెబుతున్నారు. విరాట్ కోహ్లీ ఓవర్ యాక్షన్ తగ్గించుకోవాలని కామెంట్ చేస్తున్నారు. ఈ ఓవర్ యాక్షన్ కారణంగానే బెంగళూరు జట్టుకు ఇంకా ఐపీఎల్ ట్రోఫీ రాలేదని విమర్శలు చేస్తున్నారు.

### రోహిత్ శర్మ దెబ్బకు రషీద్ ఖాతాలో చెత్త రికార్డ్

2025 ఐపీఎల్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్‌పై ముంబయి ఇండియన్స్ సూపర్ విక్టరీ కొట్టింది. ఈ విజయంతో ముంబయి క్వాలిఫయర్- 2కు దూసుకెళ్లింది. స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ (81 పరుగులు: 9%ఇ4, 4ఇ%6) ఈ మ్యాచ్‌లో సూపర్ ఇన్నింగ్స్‌తో రఫ్ఫాడించాడు. గుజరాత్ బౌలర్లను ఒక్కొక్కరిగా లక్ష్యంగా చేసుకొని బౌండరీలు బాదాడు. ఈ నేపథ్యంలో స్పిన్నర్ రషీద్ ఖాన్ ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చెత్త రికార్డ్ మూట గట్టుకున్నాడు. అదేంటంటే?ఈ మ్యాచ్‌లో రషీద్ ఖాన్ తన నాలుగు ఓవర్ల స్పెల్‌లో వికెట్ లేకుండా 7.80 ఎకనమీతో 31 పరుగులు ఇచ్చుకున్నాడు. ఇందులో 9, 15వ ఓవర్లలో రషీద్ బౌలింగ్‌లో రోహిత్ శర్మ రెండు చక్కటి సిక్స్‌లు బాదాడు. 9వ ఓవర్లో స్వీప్ షాట్‌తో బంతిని స్టాండ్స్‌లోకి పంపిన రోహిత్, 15వ ఓవర్లో డీప్ మిడ్ వికెట్ మీదుగా సిక్సర్ బాదాడు. దీంతో ఈ మ్యాచ్‌లో రషీద్ రెండు సిక్స్‌లు సమర్పించుకున్నాడు.ఈ క్రమంలోనే ఐపీఎల్‌లో సింగిల్ సీజన్‌లో అత్యధిత సిక్స్‌లు ఇచ్చిన బౌలర్‌గా రషీద్ చెత్త రికార్డ్ మూటగట్టుకున్నాడు. ఇదివరకు ఈ రికార్డ్ పేసర్ మహ్మద్ సిరాజ్‌పై ఉండేది. 2022 ఎడిషన్‌లో సిరాజ్ 31 సిక్స్‌లు ఇచ్చాడు.



# 'మీరు నమ్మగలరా? ఆర్సీబీ ఐపీఎల్ గెలిచింది..

## మాజీ స్టార్ క్రికెటర్ డేల్ స్టెయిన్ జోస్యం

దక్షిణాఫ్రికా మాజీ ఫాస్ట్ బౌలర్ డేల్ స్టెయిన్ ఐపీఎల్ 2025 గురించి షాకింగ్ అంచనా వేశాడు. డేల్ స్టెయిన్ తన ఎక్స్ ఖాతాలో ఇలా రాసుకొచ్చాడు. "మీరు నమ్మగలరా? ఆర్సీబీ ఐపీఎల్ గెలిచింది" అని రాసుకొచ్చాడు. డేల్ స్టెయిన్ అంచనా తర్వాత ఆర్సీబీ అభిమానులు చాలా సంతోషంగా ఉన్నారు. ఎందుకంటే ఆర్సీబీ ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఐపీఎల్ టైటిల్ గెలవలేదు. అయితే కొంత మంది డేల్ స్టెయిన్ అంచనా తప్పు అంటూ కామెంట్లు చేశారు.వాస్తవానికి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈ సీజన్‌లో గొప్ప పునరాగమనం చేసింది. లీగ్ దశను రెండో స్థానంలో ముగించింది. ఆర్సీబీ జట్టు 14 మ్యాచ్‌లలో 9 గెలిచి 9 ఏళ్ల తర్వాత టాప్-2లోకి ప్రవేశించింది. ఆర్సీబీ ఫైనల్‌కు చేరుకున్న తర్వాత దక్షిణాఫ్రికా మాజీ లెజెండ్ డేల్ స్టెయిన్ ఈ కీలక అంచనా వేశాడు. "మీరు నమ్మగలరా? ఆర్సీబీ ఐపీఎల్ గెలిచింది!" అని డేల్ స్టెయిన్ అంచనా వేయడంతో ఆర్సీబీ అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. క్వాలిఫయర్-1లో పంజాబ్ కింగ్స్ జట్టును ఓడించడం ద్వారా ఆర్సీబీ ఫైనల్‌కు చేరుకున్న సమయంలో డేల్ స్టెయిన్ నుంచి ఈ కీలక ప్రకటన వచ్చింది.ఆర్సీబీ అభిమానులు చాలా కాలంగా తమ జట్టు తొలి ఐపీఎల్ టైటిల్ కోసం ఎదురుచూస్తున్నారు. డేల్ స్టెయిన్ ఈ అంచనా వారి ఆశలను మరింత పెంచింది. డేల్ స్టెయిన్ ఈ అంచనా నిజమవుతుందా లేదా ఈ సారి కూడా ఆర్సీబీ తన తొలి ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకుంటుందా అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ విషయం ఫైనల్ మ్యాచ్ ద్వారా తెలియనుంది. ఇదిలా ఉండగా.. దీనికి ముందు డేల్ స్టెయిన్ చాలా అంచనాలు వేశాడనే సంగతి తెలిసిందే. చివరిసారి డేల్ స్టెయిన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ గురించి ఐపీఎల్‌లో 300 పరుగులు సాధిస్తుందని పేర్కొన్నాడు. కానీ అది తప్పు అని తేలింది. ఇప్పుడు ఆర్సీబీ అభిమానులు తమ జట్టు ఈ ఐపీఎల్ ట్రోఫీని ఎత్తే ఫైనల్ కోసం ఎదురుచూస్తున్నారు.

# కొన్ని తప్పిదాలే మా కొంప ముంచాయి

## ఓటమిపై గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్

ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా జరిగింది. ఈ



నాకౌట్ మ్యాచ్‌లో 5 సార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ మాజీ ఛాంపియన్ గుజరాత్‌ను 20 పరుగుల తేడాతో ఓడించింది. రెండో కప్ కొట్టాలన్న గుజరాత్ ఆశలకు ముంబై గండి కొట్టింది. దాదాపు 16 ఓవర్ల వరకు రేసులో ఉన్న గుజరాత్ టైటాన్స్ చివర్లో గాడి తప్పింది. జట్టు ఓటమిపై గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మ్యాచ్ అనంతరం పలు విషయాలు చెప్పాడు. జీటీ ఓటమికి కారణాలపై మాట్లాడుతూ, 3 క్యాచ్‌లు వదిలేయడం వల్ల బౌలర్లకు ఫీల్డింగ్ నుండి ఎలాంటి హెల్ప్ లభించలేదు. దాంతో బౌలర్ల మనోస్థైర్యం దెబ్బతింది. వారు కట్టుదిట్టంగా బంతులేసినా, లైఫ్ దొరికిన బ్యాటర్లు ఈజీగా పరుగులు రాబట్టడం మాకు మైనస్ అయిందని గిల్ తెలిపాడు.

గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓటమిపై స్పందించాడు. ఎలిమినేటర్ మ్యాచ్ అద్భుతంగా జరిగింది. మేం మంచి క్రికెట్ ఆడాము. నేటి మ్యాచ్‌లో చివరి 3-4 ఓవర్లు మాకు కలిసిరాలేదు. అయినప్పటికీ ఇది అద్భుతమైన మ్యాచ్. ఆరంభం నుంచి బాగానే ఆడి పరుగులు రాబట్టాం. కానీ ఫీల్డింగ్ లో 3 క్యాచ్‌లు వదిలేయడం బౌలర్లలయను దెబ్బతీసింది. దాంతో ముంబై బ్యాటర్లను జీటీ బౌలర్లు నియంత్రించలేకపోయారు. ఛేజింగ్ చేయడానికి క్రీజులోకి దిగినప్పుడు స్వేచ్ఛగా, ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆడాలనుకున్నాం. అదే మా ముందున్న ఏకైక విషయం. సాయిసుదర్శన్, వాషింగ్టన్ సుందర్‌కు ఇదే చెప్పాం. ఆ ఇద్దరు ఆటగాళ్లు కూడా మ్యాచ్ గెలవడమే మా లక్ష్యం అన్నట్లు ఆడారు. సుందర్ విలువైన పరుగులు చేశాడు. సాయి సుదర్శన్ ఔట్ కావడం మ్యాచ్ ను మలుపుతిప్పింది. ఆ తరువాత వేగంగా పరుగులు చేయకపోవడంతో లక్ష్యానికి దూరమయ్యాం. సాయి సుదర్శన్ ఈ సీజన్‌లో గుజరాత్‌కు అద్భుతంగా ఆడి విజయాలు అందించాడు. ఈ పిచ్‌లో 210 పరుగుల టార్గెట్ వరకు ఛేజ్ చేయవచ్చు. కానీ ఫీల్డింగ్ లో చేసిన పొరపాట్లే మ్యాచ్ ను దూరం చేశాయని' గిల్ అన్నాడు.గుజరాత్‌పై నెగ్గిన ముంబై ఇండియన్స్ క్వాలిఫైయర్-2కు ఎంటరైంది. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా నేతృత్వంలోని ముంబై ఇండియన్స్, క్వాలిఫయర్ 1లో ఓటమి చెందిన పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ముంబై, పంజాబ్ మధ్య జరిగే మ్యాచ్‌లో నెగ్గే జట్టు జూన్ 3న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. పంజాబ్ లోని ముల్లన్ పూర్ లో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 228 పరుగులు చేసింది. ఓపెనర్ రోహిత్ శర్మ సూపర్ ఫిఫ్టీ (50 బంతుల్లో 81, 9 ఫోర్లు, 4 సిక్సర్లు), టాప్ స్కోరర్ గా నిలిచాడు. గుజరాత్ బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ, సాయి కిశోర్ చెరో 2 వికెట్లు తీశారు. ఛేజింగ్ లో ఓవర్లన్నీ ఆడిన గుజరాత్ 6 వికెట్లకు 208 పరుగులకే పరిమితమై 20 పరుగుల తేడాతో ఓడిపోయింది. జీటీ ఓపెనర్ సాయి సుదర్శన్ భారీ అర్ధ సెంచరీ (49 బంతుల్లో 80, 10 ఫోర్లు, 1 సిక్సర్లు)తో మంచి ఇన్నింగ్స్ ఆడాడు. వాషింగ్టన్ సుందర్ సైతం (24 బంతుల్లో 48 పరుగులు) జట్టును గెలిపించేందుకు విఫల ప్రయత్నం చేశారు. ముంబై బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్ కు 2 వికెట్లు దక్కాయి. గుజరాత్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఆదివారం జరిగే క్వాలిఫయర్ 2లో పంజాబ్ తో ముంబై తలపడుతుంది.

# ఐపీఎల్ కప్‌పై చర్చోపచర్చలు

ఐపీఎల్ ఫైనల్ కు చాన్నాళ్ల తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చేరింది. ఎప్పుడూ లేని విధంగా ఈ జట్టు కప్పు గెలవాలా లేదా అన్నదానిపై విస్తృత చర్చలు జరుగుతున్నాయి. సోషల్ మీడియాలో భిన్నమైన మీమ్స్ వస్తున్నాయి. ఐపీఎల్ ప్రారంభమైన తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చాలా సార్లు బ్యాడ్ లక్ పరిస్థితిని ఎదుర్కొంది. బెంగళూరు మొదటి నుంచి ఫేవరేట్ టీమే కానీ లక్ కలసి రాలేదు. కోహ్లీ లాంటి వజ్రం ఆ టీములో ఉన్నా .. స్టార్ ఆటగాళ్లు ఉన్నా.. ఎప్పటికప్పుడు ఆశలు రేపడం.. తర్వాత ఓడిపోవడం కామన్ అయిపోయింది. చివరిగా 9 ఏళ్ల కిందట ఫైనల్ చేరారు. ఇప్పుడు మరోసారి అలాంటి అవకాశం ఉంది. క్వాలిఫయర్ లో ఏకపక్షంగా గెలిచి ఫైనల్ చేరుకున్నారు. ఇంకొక్క అడుగు వేస్తే టైటిల్ అందుకుంటారు. ఇప్పుడు ఐపీఎల్ ఫ్యాన్స్ మొత్తం రాయల్ చాలెంజర్స్



బెంగళూరే కప్ అందుకోవాలని అనుకుంటున్నారు. కనీసం కోహ్లీ కోసమైనా కప్ ఆ జట్టు గెలవాలని సగటు క్రికెట్ ప్రేమికుడు కోరుకుంటున్నాడు. అందుకే ఈ సారి ఫైనల్ రికార్డు స్థాయిలో వ్యూయర్ షిప్ సాధించడం ఖాయంగా కనిపిస్తోంది. అన్ని జట్లపై ఈ టోర్నీలో బెంగళూరు మంచి ఆటతీరు కనబరిచిందని అంటున్నారు. అయితే హ్యూమనిటీ పేరుతో బెంగళూరును ట్రోల్ చేయడం మాత్రం నెటిజన్లు కొనసాగిస్తున్నారు. కాని ఐపీఎల్ లో ఆర్సీబీకి ఇప్పటి వరకూ ఎదురవుతున్న దురదృష్టాన్ని చూసి.. చాలా మంది భయపడుతున్నారు. ఆర్సీబీపై వ్యతిరేక ప్రచారాన్నీ ఖండిస్తున్నారు. అయితే విరాట్ కోహ్లీ ఫ్యాన్స్ మాత్రం ఈ సాలా కప్ నమదే అనే కన్నడ నినాదాన్ని మాత్రం గట్టిగానే వినిపిస్తున్నారు.

# నరేష్ అగస్త్య, విపిన్, ఉమా దేవి కోట, సునేత్ర ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ' ప్లెజెంట్ టీజర్ లాంచ్

## మేఘాలు చెప్పిన ప్రేమ కథ చాలా నిజాయితీగా తీసిన ఫీల్ గుడ్ ఎంటర్ టైనర్. తప్పకుండా అందరికీ నచ్చుతుంది: టీజర్ లాంచ్ ఈవెంట్ లో డైరెక్టర్ విపిన్ & టీం

యంగ్ హీరో నరేష్ అగస్త్య అప్ కమింగ్ మూవీ మేఘాలు చెప్పిన ప్రేమ కథతో అందరినీ ఆకర్షించడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ చిత్రం సునేత్ర ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై ఉమా దేవి కోట నిర్మిస్తున్నారు. విపిన్ దర్శకత్వం వహించిన కంటెంట్ –రిచ్ మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా ఇది. ఫస్ట్–లుక్ పోస్టర్ తో పాజిటివ్ బజ్ క్రియేట్ చేసిన తర్వాత, మేకర్స్ ఇప్పుడు టీజర్ ను లాంచ్ చేశారు.

ఈ కథ ఒక ప్రతిభావంతమైన సంగీతకారుడి చుట్టూ తిరుగుతుంది. అతడు ఒక గొప్ప ఆల్బమ్‌కి స్ఫూర్తి పొందేందుకు ప్రశాంతమైన పర్వతప్రాంతానికి వెళ్తాడు. అక్కడ ఓ అమ్మాయిని కలుస్తాడు. ఈ ఇద్దరి జర్నీ హృదయానికి హత్తుకునే బంధాన్ని తెరపై ఆవిష్కరిస్తాయి. టీజర్ చివర్లో హీరో లేచిపోయిన జంటని చూశావా అని హీరోయిన్ ని సరదాగా అడిగే సన్నివేశం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.

నరేష్ అగస్త్య తన పాత్రలో చక్కగా ఒదిగిపోయారు. రబియా ఖతూన్ లైవ్లీగా కనిపించింది రాధికా శరత్‌కుమార్ కథకు బలాన్నీ, వాల్యూని జోడించుతుంది. దర్శకుడు విపిన్ ఒక అందమైన ప్రేమకథను ఎంచుకున్నారు, అద్భుతమైన పర్వతప్రాంతంలోని నేపథ్యంలో సాగుతుంది, అక్కడ సంగీతం ఒక కీలకమైన పాత్రను పోషిస్తుంది. సినిమాటోగ్రాఫర్ మోహన కృష్ణ సహజ సౌందర్యాన్ని అద్భుతంగా చిత్రీకరించారు. సంగీత దర్శకుడు జస్టిన్ ప్రభాకరణ్ మ్యూజిక్ మ్యాజికల్ గా వుంది. డైలాగ్స్ కట్టిపడేస్తున్నాయి. ఆర్ట్ డైరెక్టర్‌గా తొటా తరణి, ఎడిటర్‌గా మార్తాండ్ కె. వెంకటేష్ అద్భుతమైన వర్క్ అందించారు. టీజర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఈ చిత్రం గ్రాండ్ థియేట్రికల్ విడుదల కోసం ప్రేక్షకుల్లో క్యురియాసిటీని పెంచింది.

టీజర్ లాంచ్ ఈవెంట్ లో డైరెక్టర్ విపిన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఇది చాలా క్లీన్ ఎంటర్టైనర్. చూసినప్పుడు మంచి ఫీలింగ్ వస్తుంది. మా సినిమాలో ప్రిన్స్ రామ వర్మ గారినే పెద్ద సంగీత విద్వాంసులు, ట్రావెల్ కోర్ వారసులు ఒక ఇంపార్టెంట్ గెస్ట్ రోల్ చేశా.రు ఆయన రాచరికాన్ని అన్నిటిని త్యాగం చేసి మంగళంపల్లి వారి దగ్గర 18 సంవత్సరాలు సంగీత సాధన చేశారు. అలాంటి స్పెషల్ పర్సన్ మన సినిమాలో పాడారు. అలాగే నటించారు. ఇందులో ఒక పాట ఉంది. అందులో మ్యూజిక్ ఇన్స్ట్రుమెంట్స్ యూజ్ చేయలేదు. కేవలం నేచురల్ వాయిసెస్ మాత్రమే వాడడం జరిగింది. అది చాలా అరుదైన పాటగా నిలుస్తుందని భావిస్తున్నాను. వాల్పరై అనే బ్యూటిఫుల్ లొకేషన్లో జరిగే బ్యూటిఫుల్ కథ ఇది. మీ అందరికీ నచ్చుతుందని నమ్మకం ఉంది'అన్నారు

మ్యూజిక్ డైరెక్టర్ జస్టిన్ ప్రభాకర్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. మా నిర్మాత దర్శకులకు థాంక్యూ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. సినిమా నాకు చాలా నచ్చింది. మీ అందరికి కూడా నచ్చుతుంది. పాటలు చాలా చక్కగా వచ్చాయి. త్వరలోనే రిలీజ్ చేస్తాం. ఇందులో అన్ని నేచురల్ వినిపించే సౌండ్స్ తో ఒక పాటను చేశాం. తప్పకుండా ఆ పాట మీ అందరికీ నచ్చుతుంది'అన్నారు

డిఓపి మోహన్ కృష్ణ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. సినిమాని చాలా బాగా సూట్ చేసాం. మీరందరూ చూసి ఎంజాయ్ చేయండి'అన్నారు.

నిర్మాత ఉమాదేవి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. చిన్నప్పుడు నుంచి నాకు కథలు రాయడం ఇష్టం



పత్రికలకి కథలు రాసి బహుమతులు కూడా అందుకున్నాను. చదువు, ఆ తర్వాత పెళ్లితో జీవితంలో స్థిరపడిపోయాను. అయితే ఈ కథలు రాయడంపై పాషన్ అలానే కొనసాగింది. ఇంట్లో వాళ్ళ సపోర్ట్ తో ఈ బ్యానర్ ని స్థాపించాను. నా జీవితంలో కే విశ్వనాథ్ గారి, సిరివెన్నెల సీతారామశాస్త్రి గారిని కలవడం ఓ భాగ్యం. ఈ ప్రయాణంలో వారి దగ్గర చాలా నేర్చుకున్నాను. మంచి సినిమా తీయాలని ఈ ప్రొడక్షన్ హౌస్ స్థాపించాను. కనీసం ఒక ఐదు సినిమాలు, ప్రతి సినిమాలో కళ ని కనెక్ట్ చేయాలనేది నా ఆశ. అందుకే ఈ సినిమాని మొదట మ్యూజిక్ కి ఇంపార్టెన్స్ ఇచ్చేలాగా తీయడం జరిగింది. ఈ సినిమాని సిరివెన్నెల సీతారామ శాస్త్రి గారికి అంకితం చేస్తున్నాను. కోయంబత్తూర్ లో ఒక హిల్ స్టేషన్లో ఈ సినిమాని చిత్రీకరించడం జరిగింది. ఇప్పటి వరకూ అక్కడ ఎవరూ షూట్ చేయలేదు. ఈ సినిమాలో నా ఫస్ట్ హీరో మ్యూజిక్ డైరెక్టర్ జస్టిన్ ప్రభాకర్. ఆయన మ్యూజిక్ లేకపోతే ఈ కథ లేదు. ఈ సినిమాకి సెకండ్ హీరో మోహన్ కృష్ణ గారు. అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు.

ఈ సినిమాకి మరో మూడో హీరో నరేష్ అగస్త్య. ఆయన అద్భుతమైన పెర్ఫార్మర్ . రబియా ఖాతూన్ ఈ సినిమాకి నాలుగో హీరో . అద్భుతంగా పెర్ఫామ్ చేసింది. హీరోకి ఎలాంటి ప్రాధాన్యత ఉంటుందో ఆమె క్యారెక్టర్ కూడా అంతే ప్రాధాన్యత ఉంటుంది. రాధిక శరత్‌కుమార్, తనికెళ్ల భరణి, వెంకటేష్ కాకుమాను అందరూ అద్భుతంగా పెర్ఫాం చేశారు. పబ్లిక్ రొమాన్స్, బ్లడ్, ఫౌల్ లాంగ్వేజ్ ఈ మూడు లేకుండా సినిమా తీస్తేనే ఈ అవకాశం ఉంటుందని డైరెక్టర్ గారికి ముందే చెప్పాను. ఆయన అలానే సినిమాని చాలా ఆహ్లాద కరంగా తీశారు. సినిమా తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది'అన్నారు




# 25 ఇయర్స్ అఫ్ శేఖర్ కమ్ముల' సెలబ్రేటింగ్ ది సోల్ అఫ్ స్టొరీ టెల్లింగ్

– సక్సెస్ ఫుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ములని అభినందించిన మెగాస్టార్ చిరంజీవి

సక్సెస్ ఫుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల సినీ ఇండస్ట్రీలో 25 ఏళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో మెగాస్టార్ చిరంజీవిని కలిశారు శేఖర్ కమ్ముల. ఈ సందర్భంగా '25 ఇయర్స్ అఫ్ శేఖర్ కమ్ముల' సెలబ్రేటింగ్ ది సోల్ అఫ్ స్టొరీ టెల్లింగ్ పోస్టర్ ని మెగాస్టార్ చిరంజీవి లాంచ్ చేసి ఆయన్ని అభినందించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ శేఖర్ కమ్ముల సోషల్‌మీడియా వేదికగా పోస్ట్ చేశారు.

"టీనేజీలో ఒక్కసారి చిరంజీవి గారిని దగ్గరగా చూశాను. 'ఈయనతో సినిమా తీయాలి' అనే ఫీలింగ్. అంతే. నేను ఇండస్ట్రీకి వచ్చి 25 ఇయర్స్ . 'lets celebrate' అని మా team అంటే నాకు గుర్తొచ్చింది చిరంజీవిగారే. కొన్ని generationsని inspire చేసిన person-ality ఆయన. 'chase your dreams, success మనల్ని follow అయి తీరుతుంది' అన్న నమ్మకం ఇచ్చింది చిరంజీవి గారే. so, నా 25 years journey celebration అంటే ఆయన presenceలోనే చేసుకోవాలి అనిపించింది. Thank You Sir. ఈ momentsలోనే కాదు, నా టీనేజ్ నుండి మీరు నా ముందు ఇలాగే ఉన్నారు' అని శేఖర్ కమ్ముల రాసుకొచ్చారు. చిరంజీవితో కలిసి దిగిన ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

'ఆనంద్, 'గోదావరి', 'హ్యాపీ డేస్', 'లీడర్', 'ఫిదా' 'లవ్ స్టోరీ' లాంటి కల్ట్ క్లాసిక్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు శేఖర్ కమ్ముల. ప్రస్తుతం ధనుష్, నాగార్జున హీరోలుగా పాన్ ఇండియా మూవీ 'కుబేర' తో అలరించడానికి రెడీ అయ్యారు. జూన్ 20న తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న 'దండోరా' మూవీతో నటిగా ఎంట్రీ ఇస్తోన్న సింగర్ అదితి భావరాజు

లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌ను స్థాపించి తొలి చిత్రం 'కలర్‌ఫోటో'తో అందరి దృష్టిని ఆకర్షించిన



డైనమిక్ ప్రొడ్యూసర్ రవీంద్ర బెనర్జీ ముప్పనేని.. ఆ తర్వాత 'బెదురులంక 2012' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. మరోసారి ఆయన తన సక్సెస్‌ఫుల్ బ్యానర్‌పై నిర్మిస్తోన్న లేటెస్ట్ ఎగ్జయిటింగ్ మూవీ 'దండోరా'. ఈ చిత్రానికి మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు.

గ్రామీణ తెలంగాణ నేపథ్యంలో రూపొందుతోన్న'దండోరా'లో బలమైన ప్రేమ కథాంశంతో పాటు కఠినమైన నిజాలను, సమాజంలో కొనసాగుతోన్న సామాజిక దుష్ప్రవర్తలను ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య తదితరులు ప్రధాన పాత్రల్లో మెప్పించనున్నారు. ఇప్పుడు టాలెంటెడ్ సింగర్ అదితి భావరాజు నటిగా ఈ చిత్రంతో సిల్వర్ స్క్రీన్‌పై ఎంట్రీ ఇస్తున్నారు. ఎన్నో చార్ట్ బస్టర్ సాంగ్స్‌ను ఆలపించిన అదితి..'దండోరా' చిత్రంలో నటనా ప్రతిభను ప్రదర్శించనుంది. ఆమె ఈ చిత్రంలో కీలక పాత్రలో కనిపించనున్నారు.

'దండోరా' మూవీ ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో పలు కీలక షెడ్యూల్స్‌ను పూర్తి చేశారు. ఇటీవల విడుదలైన మూవీ ఫస్ట్ బీట్ టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. దీంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. రాబోయే రోజుల్లో సినిమా నుంచి మరిన్ని ఆసక్తికరమైన విశేషాలను తెలియజేస్తామని మేకర్స్ తెలియజేశారు. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్నఈ సినిమాకు మార్క్ కె.రాబిన్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రాఫర్‌గా, సృజన అడుసుమిల్లి ఎడిటర్‌గా, క్రాంతి ప్రియం ఆర్ట్ డైరెక్టర్‌గా, రేఖా బొగ్గారపు కాస్ట్యూమ్ డిజైనర్‌గా వర్క్ చేస్తున్నారు. ఎడ్వర్డ్ స్టీవెన్‌సన్ పెరెజి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కొండారు వెంకటేష్ లైన్ ప్రొడ్యూసర్‌గా బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. బియాండ్ మీడియా నుంచి నాయుడు సురేంద్ర కుమార్, ఫణి కందుకూరి మీడియా మేనేజ్‌మెంట్ పిఆర్ వర్క్‌ను.. టికెట్ ఫ్యాక్టరీ మార్కెటింగ్ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నారు.

# రెండు తెలుగు రాష్ట్రాలు దాసరి పేరిట అవార్డులివ్వాలి!!

## దాసరి ఫిల్మ్ అవార్డ్స్ వేడుకలో వక్తల అభిలాష!!

దాసరి సప్తమ వర్ధంతి సందర్భంగా ప్రముఖ నిర్మాత – భీమవరం టాకీస్ అధినేత తుమ్మలపల్లి రామసత్యనారాయణ... దాసరి ఫిల్మ్ అవార్డ్స్ వేడుకను ఘనంగా నిర్వహించారు. దాసరి ప్రియ శిష్యులు – ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు, దర్శకుల సంఘం అధ్యక్షులు వీర శంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ వేడుకలో వంశీ రామరాజు, జైహింద్ గౌడ్, దర్శకుడు బాబ్జి, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ ప్రభు. నాగబాల సురేష్, వైజాగ్ శేషమాంబ తదితరులు దాసరి స్మారక పురస్కారాలు అందుకున్నారు.

ఈ సందర్భంగా అతిథులు, సన్మాన గ్రహీతలు దాసరితో తమకు గల అనుబంధాన్ని గుర్తు చేసుకొని, ఆయన వ్యక్తిత్వాన్ని కొనియాడారు. సినిమా రంగానికి సంబంధించి అన్ని కీలక శాఖల్లోనే కాకుండా... రాజకీయాలు, పత్రికా రంగంలోనూ చెరగని ముద్ర వేసి, తెలుగు సినిమా పరిశ్రమకు పెద్ద దిక్కుగా భాసిల్లిన దాసరి పేరిట... తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు అవార్డులు నెలకొల్పాలని ఈసందర్భంగా వారు పిలుపునిచ్చారు. వారసులు హీరోలుగా లేకున్నా... భౌతికంగా దూరమైనా... జయంతులు, వర్ధంతులు ఘనంగా జరుపుకోవడం దాసరికి మాత్రమే చెల్లిందన్నారు. కార్యక్రమ నిర్వాహకులు తుమ్మలపల్లి రామ సత్యనారాయణను అభినందించారు. తాను జీవించి ఉన్నంతవరకు... తన గురువు దాసరి, తన మిత్రుడు కోడి రామకృష్ణల జయంతులు – వర్ధంతులు క్రమం తప్పకుండా నిర్వహిస్తానని తుమ్మలపల్లి పేర్కొన్నారు!!




# ఘనంగా "స్కై" సినిమా నుంచి 'జర్నీఆఫ్ ఎమోషనల్ స్కై టీజర్' లాంఛ్, త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతున్న మూవీ

మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "స్కై". ఈ చిత్రాన్ని వాలోర్ ఎంటర్ టైన్ మెంట్ స్టూడియోస్ బ్యానర్ లో నాగి రెడ్డి గుంటక, పృథ్వీ పెరిచెర్ల, శ్రీ లక్ష్మి గుంటక, మురళీ కృష్ణంరాజు నిర్మిస్తున్నారు. పృథ్వీ పెరిచెర్ల దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న "స్కై" సినిమా నుంచి 'జర్నీ ఆఫ్ ఎమోషనల్ స్కై టీజర్' లాంఛ్ చేశారు. హైదరాబాద్ లో జరిగిన ఈ కార్యక్రమంలో మూవీ టీమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ శృతి



శెట్టి మాట్లాడుతూ – "స్కై" సినిమాలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఈ అవకాశం కల్పించిన దర్శక నిర్మాతలకు థ్యాంక్స్. మా టీమ్ అంతా మనసు పెట్టి ఈ మూవీకి వర్క్ చేశాం. వీలైనంత త్వరగా "స్కై" సినిమాను మీ ముందుకు తీసుకురావాలని ఎగ్జైటింగ్ గా ఉన్నాం. మా సినిమా ప్రతి ఒక్క ఆడియెన్ కు నచ్చుతుంది. అన్నారు.

హీరో, నిర్మాత మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ – నన్ను నేను హీరోగా కంటే ఒక నటుడిగా భావిస్తా. ఈ సినిమాలో ప్రతిభ గల టీమ్ తో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. రీసెంట్ గా మా మూవీ స్క్రీనింగ్ చేసినప్పుడు నా క్యారెక్టర్ ను మర్చిపోయి సినిమాను ఎంజాయ్ చేశా. నేను ఎలా నటించాను అని మా టీమ్ మెంబర్స్ ను అడిగితే ఎంకరేజింగ్ గా చెప్పారు. మా టీమ్ లో రసూల్ గారి లాంటి చాలా ఎక్స్‌పీరియన్స్ టెక్నీషియన్ ఉండటం ఎంతో కాన్ఫిడెన్స్ ఇచ్చింది. త్వరలోనే "స్కై" మూవీతో మీ ముందుకు వచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాం. అన్నారు.


సినిమాటోగ్రాఫర్ రసూల్ ఎల్లోర్ మాట్లాడుతూ – ఒక కాంపాక్ట్ బడ్జెట్ లో పర్ఫెక్ట్ గా ఒక మూవీ చేస్తే ఎలా ఉంటుంది అనేందుకు మా "స్కై" సినిమా ఎగ్జాంపుల్. ఛాలెంజింగ్ గా తీసుకుని ఈ సినిమాకు ప్రతి ఒక్కరం పనిచేశాం. ఆ ప్రయత్నంలో సక్సెస్ అయ్యామని నమ్ముతున్నాం. మా "స్కై" సినిమాకు మీడియా మిత్రులు సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నా. మీరు సపోర్ట్ చేస్తే మరిన్ని ఇలాంటి మంచి చిన్న బడ్జెట్ మూవీస్ వస్తాయి. డైరెక్టర్ పృథ్వీ పొయెటిక్ కథతో చాలా ప్యాషనేట్ గా ఈ మూవీని రూపొందించారు. మీ అందరికీ ఈ సినిమా నచ్చుతుందని కోరుకుంటున్నా. అన్నారు.

డైరెక్టర్ పృథ్వీ పెరిచెర్ల మాట్లాడుతూ – సినిమా మేకింగ్ అంటే ఏంటో, ఏ క్రాఫ్టులు కలిసి పనిచేస్తాయో అవగాహన తెచ్చుకుంటూ ఈ చిత్రానికి సన్నాహాలు చేసుకున్నాం. డైరెక్టర్ గా నాకు ఇది డెబ్యూ మూవీ. నేను ముందు ప్రొడ్యూసర్ నాగిరెడ్డి గారిని కలిశాను. ఆ తర్వాత రసూల్ గారిని కలిశాను. సినిమా మీద ప్యాషన్ తో మేమంతా వర్క్ చేశాం. ఇటీవల "స్కై" మూవీ షో చూసి మూవీ చాలా బాగుందని అంతా చెప్పారు. చాలా హ్యాపీగా ఫీలయ్యాం. మనకున్న బడ్జెట్ లో మంచి సినిమా చేయగలం, ఆడియెన్స్ కు ఒక సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వగలం అనే నమ్మకం కలిగింది. ఇలాంటి మంచి కథలు తెరపైకి తెచ్చే ప్రయత్నం చేస్తూనే ఉంటాం. అన్నారు.

# ఘనంగా యంగ్ హీరో నార్నే నితిన్ "శ్రీ శ్రీ శ్రీ రాజావారు" ట్రైలర్ లాంఛ్, జూన్ 6న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కు వస్తున్న మూవీ

నార్నే నితిన్ ,చిత్ర పరిశ్రమలోకి ఎన్టీఆర్ బావమరిదిగా ఎంట్రీ ఇచ్చి వరుస విజయాలు అందుకుంటున్న యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరో.తనకంటూ ఓ పంథాన్ని ఏర్పరచుకుని ప్రేక్షకుల మదిలో నటన పరంగా మంచి మార్కులు సంపాదించుకుంటున్నారు నార్నే నితిన్ .అలాగే జాతీయ అవార్డు విన్నర్ , "శతమానం భవతి" దర్శకులు సతీష్ వేగేశ్న దర్శకత్వంలో నార్నె నితిన్'శ్రీ శ్రీ శ్రీ రాజావారు' జూన్ 6న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన సరసన సంపద హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ వేధాక్షర మూవీస్ పతాకంపై చింతపల్లి రామారావు నిర్మించారు. అన్నికమర్షియల్ ఎలిమెంట్స్ తో యూత్ ఫుల్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ చిత్రంఅత్యధిక థియేటర్లలో జూన్ 6న ప్రేక్షకులకు ముందుకు రానుంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ ను హైదరాబాద్ లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడు సతీష్ వేగేశ్న నిర్మాత చింతపల్లి రామారావు, కో ప్రొడ్యూసర్ సుబ్బారెడ్డి,, దర్శక నిర్మాత రాజేష్ పుత్ర, రఘు కుంచే, రచ్చ రవి, సంగీత దర్శకుడు కైలాషా మీనన్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగాదర్శకుడు సతీష్ వేగేశ్న మాట్లాడుతూ – మా "శ్రీ శ్రీ శ్రీ రాజావారు" సినిమా సాంగ్స్, ట్రైలర్ ను సక్సెస్ చేసిన మీ అందరికీ థ్యాంక్స్. ఈ సినిమాలో నరేష్ గారు ఒక డైలాగ్ చెబుతారు. మనల్ని మనం జయించుకోవడమే సక్సెస్ అంటే. ఈ కాన్సెప్ట్ తో సినిమాను రూపొందించాం. మా హీరో నార్నే నితిన్ పక్కింటి కుర్రాడిలా మొదలుపెట్టి, యాక్షన్ పరంగా ఆకట్టుకుంటూ అద్భుతంగా పర్ ఫార్మ్ చేశాడు. హీరోయిన్ సంపద మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. నా సినిమాల్లో ఎక్కువమంది ఆర్టిస్టులు ఉంటారు. కారణం మన కుటుంబాల్లో ఎలా ఎక్కువమంది మనవాళ్లు ఉండేవారే. నా కథల్లోనూ అలాంటి పాత్రలే పలకరిస్తాయి. మరుగున పడిన కొన్నింటిని చూపించాలనే నా మూవీస్ ద్వారా తాపత్రయపడుతుంటాను. అలాంటి ప్రయత్నమే "శ్రీ శ్రీ శ్రీ రాజావారు" . ఈ సినిమా మిమ్మల్ని నిరాశపర్చదు. అన్ని విషయాల్లో ఆకట్టుకుంటుంది. నా టెక్నికల్ టీమ్ అందరూ చాలా కష్టపడి పనిచేశారు. అయితే మేము ఎంత కష్టపడినా మీ ఆదరణ ఉంటేనే సక్సెస్



అవుతుంది. జూన్ 6న థియేటర్స్ లోకి వస్తున్న "శ్రీ శ్రీ శ్రీ రాజావారు" సినిమాను సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

నిర్మాత చింతపల్లి రామారావు మాట్లాడుతూ – ఒక మంచి కమర్షియల్ ఎలిమెంట్స్ తో బిగ్ హిట్ మూవీని నిర్మించాలని నార్నె నితిన్, వేగేశ్న సతీష్ కాంబినేషన్లో ఈ చిత్రాన్ని రూపొందించాం. మా చిత్ర హీరో నార్నె నితిన్ ఇటీవల మంచి యూత్ ఫుల్ ఎంటర్టైనర్ మూవీస్ తో వరుస విజయాలు అందుకుంటున్నారు. ఇక శ్రీ శ్రీ రాజావారు విషయానికొస్తే మంచి గ్రామీణ నేపథ్యంలో సాగే వెరైటీ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఇది.పూర్తి కమర్షియల్ ఫార్మాట్ లో భారీ తారాగ ణంతోతెరకెక్కించారు దర్శకుడు సతీష్ వేగేశ్న. అలాగే ఎన్టీఆర్ ఎంతో మెచ్చి, ఈ కథను ఎంపిక చేశారు. ఆయన అంచనాల మేరకు దర్శకుడు ఈ చిత్రాన్ని ఎక్కడా రాజీపడకుండా తెరకెక్కించారు. కచ్చితంగా ఈ జూన్ 6న నార్నె నితిన్ ఖాతాలో ఆయ్ , మ్యాడ్ తరహాలో మరో సూపర్ హిట్ హిట్ పడుతుందని గట్టిగా నమ్ముతున్నాం. అని అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756